ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
9-1-2023 సోమవారం సంపుటి : 28 సంచిక : 340, పేజీలు : 12 వెల : 6.50

చైనాలో జనంపైకి దూసుకెళ్లిన ట్రక్కు, 19 మంది మృతి

జోషిమఠ్ వైపరీత్యంపై ఉన్నతస్థాయి సమీక్ష 9లో

## శిశుమరణాల నియంత్రణకు
# ఇక ప్రత్యేక చర్యలు



- పిహెచ్‌సిలకు అందుబాటులోకి రానున్న ఇన్‌క్యుబేటర్లు
- గర్భిణులకు నిర్దేశిత పౌష్టికాహారం
- అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర నుంచి వ్యాక్సినేషన్
- పిల్లలకు 9+1 వ్యాక్సిన్‌లు అందజేత: సిఎం జగన్

**విజయవాడ, జనవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి :** ఎపి ప్రభుత్వం రాష్ట్రంలో శిశు మరణాలను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. పిల్లల్లోను, తల్లుల్లోను రక్తహీనత సమస్యను తగ్గించే దిశలో కార్యాచరణ చేపట్టింది. గ్రామీణ, పట్టణ, నగరాల ప్రాంతాల్లో ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు పోషకాహారాన్ని అందిస్తోంది. అంతే కాకుండా కాన్పులు కచ్చితంగా ప్రభుత్వాస్పత్రుల్లో జరగడానికి వీలుగా చర్యలు చేపట్టింది. ఆస్పత్రుల్లో కాన్పులు చేయించుకున్న గర్భిణీలకు రూ.నాలుగువేలకు పైగా ఖర్చుల నిమిత్తం ఇస్తోంది. బిడ్డ సంరక్షణకు అవసరమైన అన్ని అనుబంధ వస్తువులను అందజేస్తోంది. రాష్ట్రంలో శిశు మరణాలను నియంత్రించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపట్టింది. అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ప్రసూతి వైద్యసేవలను పూర్తిస్థాయిలోకి అందుబాటులోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. శిశు మరణాలను గణనీయంగా తగ్గించడానికి వీలుగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఇన్‌క్యూబెటర్లు వంటి సదుపాయాలు విస్తృతంచేయాలని సూచించారు. అంతేకాకుండా కాన్పు సమయానికి గర్భిణీలను సమీపఆస్పత్రులకు చేర్చేందుకు వీలుగా రవాణా సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రసూతి వైద్యసేవలను పూర్తి స్థాయిలో అందుబాటులో గర్భిణీలకు ఆస్పత్రుల్లో ప్రసవాలు జరగడానికి వీలుగా అనువైన రీతిలో ప్రాథ ≫2



ఆదివారం హైదరాబాద్‌లో చంద్రబాబుతో భేటీ అయిన పవన్ కళ్యాణ్

## జిఒ-1పై టిడిపి, జనసేన
# ఉమ్మడి పోరాటం

ఆ చీకటి జిఒను ఉపసంహరించేదాకా ఉద్యమం

జగన్ ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలపై కేంద్రం జోక్యం కోరుతాం

హైదరాబాద్‌లో చంద్రబాబుతో పవన్ భేటీ

కుప్పం అంశంపై బాబుకు పవన్ సంఘీభావం

నేడో, రేపో భవిష్యత్కార్యాచరణ ప్రకటించే అవకాశం

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల తీసుకొచ్చిన జిఒ నెంబర్ 1ను విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇది చీకటి జీవో అని, దీనిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న విపక్షాలు పోరాటానికి సన్నద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారంనాడు టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుతో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో టిడిపి అధినేత నివాసంలో ఈ సమావేశం జరిగింది. సుమారు రెండున్నర గంటల పాటు వీరిద్దరి భేటీ కొనసాగింది. ఇటీవల కుప్పంలో జరిగిన ఘటనల దృష్ట్యా చంద్రబాబుకు ఆయన కలుసుకున్న పవన్ సంఘీభావం తెలిపారు. ఏపీలోని తాజా రాజకీయ పరిణామాలపై వీరిద్దరూ చర్చించుకున్నారు అనంతరం చంద్రబాబు, పవన్ సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. సిఎం జగన్ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని మండిపడ్డారు. జగన్‌ను ≫2

# ఆలయ నిధులు స్వాహా?

## నందలూరు ఆలయంలో నిధుల దుర్వినియోగం ఆరోపణలు

## టిటిడిలో విలీనమవుతుందని తెలిసే చేశారా!



**రాజంపేట అర్బన్, జనవరి 8 ప్రభాతవార్త :** భక్తులు తమ ఇష్టదైవానికి హుండీలో సమర్పించిన సొమ్ముకు లెక్కలు లేవు. ఇష్టారాజ్యంగా నిధులు ఖర్చు చేశారు. ఆలయాన్ని టిటిడిలో విలీనం చేస్తారని ముందే వార్తలు వెలువడడంతో బరితెగించారు. ఖర్చుల పేరుతో స్వామి సొమ్ము దిగమింగారు. పాలకవర్గం ఉన్నా లెక్కలు చెప్పలేదు. పాలకవర్గం ఫిర్యాదు చేసినా దిక్కులేదు. కీలక స్థానంలో ఉన్న ఇద్దరు అధికారులు అక్రమాల విషయం తెలిసినా ప్రేక్షకపాత్ర పోషించారు. ఫలితంగా భక్తుల సొమ్ము కర్పూరంలా కరిగిపోయింది. విలీనం తంతు ముగియడంతో అక్రమాల భాగోతం బయట పడుతోంది. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా దేవుని సొమ్మే దిగమింగిన వివరాల్లోకి వెళితే రాష్ట్రంలోనే వైష్ణవ ఆలయాల్లో ప్రాచీనమైన పురాతనమైన ఆలయంగా అన్నమయ్య జిల్లాలోని నందలూరు సౌమ్యనాథస్వామి ఆలయం ఒకటి. కోరిన కోర్కెలు తీర్చే దేవునిగా సౌమ్యనాథుని భక్తులు నమ్ముతారు. ఆలయం చుట్టూ 108 సార్లు ప్రదక్షిణలు చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. అందుకే ఇష్టదైవానికి కానుకలు సమర్పిస్తారు.

ఇలా సమర్పించిన కానుకలనే కొందరు అక్రమమార్కులు దుర్వినియోగం చేసినట్లు సమాచారం. గత రెండేళ్లుగా సౌమ్యనాథస్వామి ఆలయాన్ని తిరుపతి తిరుమల దేవస్థానంలో విలీనంచేసేందుకు రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ముమ్మరంగా కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే తండ్రి మేడా రామక్రిష్ణారెడ్డి టిటిడి పాలకమండలి సభ్యునిగా ఉన్నప్పటి నుంచి ఈ ప్రయత్నం జరుగుతోంది. తర్వాత ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి కూడ పాలకమండలి సభ్యునిగా నియమించినప్పుడు విశ్వప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నమే గత యేడాది నాటికి ఫలించింది. తిరుమల తిరుపతి దేవస్థానం గత యేడాది నవంబరు 20న సౌమ్యనాథ ఆలయాన్ని టిటిడిలో విలీనం చేసే ప్రక్రియ ముగిసింది. ఆలయంలో కీలక అధికారి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్. పాలకవర్గం ఉన్నా చెక్ పవర్ ఇఒకే ఉంటుంది. అందువల్ల ఆలయానికి వచ్చిన నిధులు ఏమి ఖర్చు చేయాలన్నా ఇఒకే అధికారం ఉంటుంది. అయితే పాలకవర్గం ఆదేశాలు కూడ ఇఒ పరిస్థితులను బట్టి నడుచుకోవాల్సి ఉంటుంది.

అయితే ఆలయాన్ని టిటిడిలో విలీనం చేస్తారన్న సమాచారం 2021లోనే పెద్దఎత్తున ప్రచారం జరగడంతో ఆలయానికి చెందిన నిధులు క్రమంగా దారి మళ్లడం ప్రారంభించినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయం ఎక్కడా బయటకు పొక్కకుండా జాగ్రత్తలు పడినట్లు తెలుస్తోంది. ఒకదశలో పాలకవర్గం ఆలయాన్ని టిటిడిలోకి విలీనం కాకుండా న్యాయస్థానాన్ని ఆశ్రయించే ప్రయత్నం కూడ చేసింది. ఈ క్రమంలోనే ఏ మేరకు బ్యాంకులో నిధులు ఉన్నాయనే విషయం చర్చకు దారితీసింది. ఫలితంగానే నిధుల దుర్వినియోగం జరిగిందన్న విషాయాలు బయటపడ్డాయి. ఆలయ నిధులు నందలూరు కెనరాబ్యాంకుశాఖలో ఖాతా నంబరు 579610100112‌6లో జమ చేస్తారు. ఈ ఖాతాను పరిశీలిస్తే విలీనమైన 4 రోజుల తర్వాత అంటే గత యేడాది నవంబరు 24 నాటికి కేవలం 39305 మాత్రమే సొమ్ము నిల్వ ఉన్నట్లు స్పష్టమవుతోంది. అసలు 2021 నుంచి ఏ మేరకు నిధులు బ్యాంకులో నిల్వ ఉన్న విషయాన్ని విచారణ చేస్తే అసలు విషయం ≫2



## విశాఖ పౌరుడినవుతా..

### అది నా చిరకాల వాంఛ: చిరంజీవి

**విశాఖపట్నం, జనవరి 8:** తాను విశాఖపట్నంలోనే స్థిరపడి, విశాఖ పౌరుడినవుతానని మెగాస్టార్ చిరంజీవి తన మనసులో మాటను బహిర్గతం చేశారు.


ఇటీవలే తాను ఇంటిస్థలం కూడా కొనుగోలు చేశానని చిరంజీవి వెల్లడించారు. భీమిలీ రోడ్డులో ఇల్లు కట్టుకుంటానని కూడా మెగాస్టార్ స్పష్టం చేశారు. విశాఖ పౌరుడు కావాలన్నది తన చిరకాల వాంఛ అని ఆయనఅన్నారు. విశాఖవాసులు విశాల మనస్కులని ఆయన అన్నారు. త్వరలోనే మరో సారి విశాఖ వస్తానని, ఇల్లు కట్టుకునేందుకే వస్తానేమో అంటూ 'వాల్తేరు వీరయ్యచి' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తన ప్రసంగాన్ని చిరంజీవి ముగించారు. యువకుడిగా ఉన్నపుడు సినిమాల్లో అవకాశాల కోసం చెన్నై వెళ్లిన చిరంజీవి..అక్కడ ఉన్నపుడే మెగాస్టార్‌గా ఎదిగారు. ఆ ≫2

## హైదరాబాద్ పరిశ్రమలో
# భారీ అగ్నిప్రమాదం

### ముగ్గురు కార్మికులు మృతి

**పటాన్‌చెరు, జనవరి 8, ప్రభాతవార్త:** మైలాన్ పరిశ్రమలోని గిడ్డంగిలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే మృతి చందిన ఘటన సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని గడ్డపోతారం గ్రామ పరిధిలోని మైలాన్ పరిశ్రమలో చోటుచేసుకుంది. పరిశ్రమలోని గిడ్డంగిలో రామెటీరియర్ డ్రమ్ములో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో ముగ్గురు కార్మికులు మృతి చెందారు. మృతుల వివరాలు పశ్చిమ బెంగాల్‌కి చెందిన పరితోష్ మెహాతా (40), బీహార్‌కి చెందిన రంజిత్ కుమార్ (27), అసిస్టెంట్ మేనేజర్ లోకేశ్వరారవు (38) లు చెందినట్లు పోలీసులు తెలిపారు.

స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకొని, అగ్నిమాపక సిబ్బంది మండలను అదుపులోకి తీసుకొచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక సీఐ సురేందర్‌రెడ్డి నేతృత్వంలోని పోలీసుల బృందం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కాగా ఇలాంటి సంఘటనలు ఈ మధ్య కాలములో సర్వ సాధారణంగా మారాయని వెలుగులోకి వచ్చిన సంఘటనలే తెలుస్తున్నాయని, లోలోపల జరిగిన ఘటనల విషయాలను పరిశ్రమల యాజమాన్యాలు గాని సంబంధిత అధికారులు గాని బయటకు పోకుండా చుస్తున్నా రని స్థానికులు ఆరోపిస్తున్నారు.



## ఉత్తర భారతంలో పెరిగిన
# చలి తీవ్రత

### ఢిల్లీ సహా పలు రాష్ట్రాల్లో స్కూళ్లకు సెలవులు

**న్యూఢిల్లీ, జనవరి 8:** ఉత్తర భారత రాష్ట్రాల్లో చలి తీవ్రం కావడంతో ఆయా రాష్ట్రాలు పాఠశాలల సెలవుల్ని పొడిగించాయి. ఢిల్లీలో ఆదివారం కనిష్ఠ ఉష్ణోగ్రత 1.9 డిగ్రీలు నమోదైంది. దాంతో, అనేక విమానాలను రద్దు చేశారు. మరికొన్ని విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. తాజాగా ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల సెలవుల్ని ఈ నెల 15 వరకూ పొడిగించాలని ఆదేశించింది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలకు ఈనెల 15 వరకూ చలి కాలపు సెలవుల్ని ప్రకటించారు. తాజా ఉత్తర్వులు జారీకాని పక్షంలో ప్రైవేట్ పాఠశాలల్ని ఈ నెల 9న తెరవాలని గత షెడ్యూల్ ప్రకారం నిర్ణయించారు. చలికితోడు పొగమంచు అధికం కావడంతో ఢిల్లీతోపాటు పంజాబ్, హర్యానాలకు రెడ్ అలర్ట్, రాజస్థాన్, బీహార్‌లకు ఆరెంజ్ అలర్ట్‌ను భారత వాతావరణశాఖ (ఐఎండి) ప్రకటించింది. దాంతో, హర్యానాలోనూ పాఠశాలల సెలవుల్ని ఈ నెల 15 వరకూ పొడిగించారు. కాగా, పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, బీహార్ రాష్ట్రాల్లోనూ పాఠశాలల సెలవుల్ని ఈ నెల 14 వరకూ పొడిగించారు.

# 'వైకుంఠా'నికి సామాన్య భక్తులు దూరం!

## దర్శనాలు ఇక మూడు రోజులే..

### టోకెన్లు ఉన్నా, సగటున 20 వేల మంది తిరుమలకు రాలేని భక్తులు!



**తిరుమల, జనవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్ర మైన ధనుర్మాసంలో కలి యుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ఆల యంలో మోక్షమార్గం వైకంఠద్వార దర్శనాలకు రోజువారీగా ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు పొందిన భక్తులే రావడం లేదని టిటిడి వర్గాలు ఒక అంచనాకు వచ్చాయి. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి జనవరి 1వతేదీ నుంచి నిరంతరాయంగా రోజుకు 50వేల టోకెన్లు లెక్కన పదిరోజులకు 5లక్షల టోకెన్లు టిటిడి అధికారులు జారీ చేశారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రోజుకు 25వేల టిక్కెట్లు లెక్కన పదిరోజుకు 2.50లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి ట్రస్ట్ క్రింద రోజుకు 2వేల టిక్కెట్లు లెక్కన పదిరోజులకు 20వేలు, వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజలకు రోజుకు వెయ్యిమందికి ఉచిత దర్శనాలు ఇలా కేటాయించారు. ఇందులో ఎంతో విశేషమున్న జనవరి 2వతేదీ వైకుంఠ ఏకాదశి, 3వ తేదీ వైకుంఠ ద్వాదశి పర్వదినాల రోజుల్లో కూడా భక్తుల నుంచి ఆశించిన స్పందన కనిపించ లేదు. ఆ రెండురోజులు ప్రత్యేకించి రాజ్యాంగహోదాలో ఉన్న ప్రముఖులు, మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయనేతలు స్వయంగా వచ్చిన వారికి తగిన ప్రాధాన్యతను బట్టి వైకుంఠ దర్శనాలు కల్పించారు. జనవరి 4వతేదీ నుంచి పూర్తిస్థాయిలో సిఫార్సు లేఖలు రద్దుచేసి, విఐపి దర్శనాలను నిలుపుదలచేశారు. ఇందుకు తగ్గట్లు తిరుమలలో భక్తుల రద్దీ లేకున్నా ఏకంగా వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో దాదాపు నాలుగైదు గంటలు నిరీక్షింపజేసి ఆ తరువాత భక్తులను దర్శనాలకు అనుమతించారు. ఇదీ సామాన్యభక్తులు కొండకు రావడానికి వెనుకడుగు వేశారనే చర్చ ఉంది.

ఇక రెండవ కారణంగా ఏకంగా 1వతేదీ నుంచి వరుసగా 6వతేదీ వరకు జారీచేసేసిన వైకుంఠద్వార దర్శన టోకెన్లను అందుకున్న తెలుగురాష్ట్రాలకు చెందిన భక్తులేగాక తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు తిరుపతిలో నాలుగు రోజులు ఉండటానికి వీలులేక వెనుదిరిగిన వారు ఉన్నారనేది తెలుస్తోంది. ఇంకా పలు కారణాలతో సామాన్యభక్తులు తిరుమలకు చేరుకోలేకపోయారని భావిస్తున్నారు. గత వారంరోజులుగా వైకుంఠద్వార దర్శనాలు చేసుకున్న భక్తుల సంఖ్యను గమనిస్తే ఆదివారం సాయంత్రం 7గంటల వరకు 44వేలమంది భక్తులు వైకుంఠ దర్శనం చేసుకున్నారు. శనివారం 7వతేదీ రాత్రి 62,856 మంది భక్తులు వైకుంఠ దర్శనం చేసుకోగలిగారు. 6వతేదీ శుక్రవారం 45,887మంది, 5వతేదీ గురువారం 47,781మంది, 4వతేదీ బుధవారం 61,116మంది, 3వతేదీ మంగళవారం 71,924మంది, ≫2

## జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం 2లో



ఆదివారం హర్యానాలోని కురుక్షేత్రలో రాహుల్ జోడోయాత్ర సాగిన దృశ్యం

## హిందీ రాష్ట్రాల్లో
# కాంగ్రెస్ ఖాయం

### జోడో యాత్రలో రాహుల్

**కర్నాల్, జనవరి 8:** భారత్‌జోడోయాత్రకు ఉత్తరాదిరాష్ట్రాల్లో మంచి స్పందన కనిపించిందని, దక్షిణాదికంటే ఉత్తరాదిలో వెల్లువలా యాత్రకు తరలివచ్చారని పార్టీ ఈ ప్రాంతాల్లో రానున్న రోజుల్లో ప్రభుత్వాలు ఏర్పాటుచేయగలదని ధీమా వ్యక్తం చేసారు. ప్రతిచోటా కూడా అంచనాలకు మించి ఆదరణ లభించిందని ఆయన పేర్కొన్నారు. హర్యానాలోని కురుక్షేత్రలో మాట్లాడుతూ ప్రజలు భయం, విద్వేషం, ద్రవ్యోల్బణం, నిరుద్యోగంపై ఆందోళన చెందుతున్నారన్నారు. హిందీ బెల్ట్ లోని బిజెపి పాలిత రాష్ట్రాల్లో ≫2



ఆదివారం హర్యానాలోని కురుక్షేత్రలో రాహుల్ పాదయాత్ర దృశ్యం

# ఉమ్మడి పోరాటం

≫ గద్దెదించే రోజులు దగ్గర పడ్డాయని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ స్పష్టం చేసారు. ఇటీవల తీసుకొచ్చిన జీఓ నెంబర్ 1ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తొలుత పవన్ కల్యాణ్ మాట్లాడుతూ కుప్పంలో జరిగిన ఘటనల నేపథ్యంలో చంద్రబాబుకు సంఘీభావం తెలిపేందుకు కలిశానని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, పింఛన్లు, శాంతిభద్రతల తదితర అంశాలపై చర్చించామని తెలిపారు. ప్రజల పడవలను వెళ్లకుండా ప్రతిపక్ష నేతలను నియంత్రించేందుకే జీవో నెంబర్ 1 పేరుతో చీకటి జీవో తెచ్చారని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్ట్ విషయంలో జాప్యం ఎలేని మంత్రి వ్యవహారం. ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న విధానాలపై వారి దగ్గరకు వెళ్తుంటే సీఎం జగన్ పోలీసు రాజ్యం నడుస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ నేతలు చేసే విమర్శలన్నింటికీ ఈనెల 12న జరిగే సభలో సమాధానమిస్తామన్నారు. ప్రభుత్వ విధానాలను టిడిపితో కలిసి ఉమ్మడిగా అడ్డుకుంటామన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ విధానాలపై ఎలా పోరాడాలనేదానిపైనే ప్రధానంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో చర్చించినట్లు టిడిపి అధినేత చంద్రబాబు తెలిపారు. ప్రజాస్వామ్యంలో జరగకూడనివి జరుగుతున్నాయని, విశాఖలో జరిగిన ఘటనలు పేరుతో పవన్ కల్యాణ్‌ను హింసించారని,ఇప్పటంలో అక్కడి ప్రజలకు సంఘీభావం తెలిపేందుకు వెళ్లినా అలాగే వ్యవహరించారని చంద్రబాబు తెలిపారు. ప్రజాస్వామ్యం సజావుగా ఉంటే ఎన్నికల్లో పొత్తుల గురించి ఆలోచించవచ్చునని, ఇప్పుడు ప్రజా వ్యతిరేక ప్రభుత్వం ఆటకట్టించాలన్నారు.ఇందుకు జనసేనతో కలిసి సమిష్టిగా కృషిచేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలపై కేంద్ర జోక్యం కోరతామని,ఇక్కడ జరుగుతున్న ఆటవిక విధానాలను కేంద్ర పెద్దలకు వివరిస్తామన్నారు. ముఖ్యమంత్రి పోలీసు రాజ్యం నడిపిస్తున్నారన్నారు. అత్యంత నిరంకుశంగా ఎదుర్కోవాలనే దృక్పథంతో పవన్‌తో చర్చించినట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలని ఇప్పటికే ఈ ఇద్దరు నేతలు కొద్ది నెల కితం విజయవాడ నోవాటెల్ హోటల్‌లో చర్చించుకున్నారు. మీడియా వేసిన ప్రశ్నలకు స్పందిస్తూ రాజకీయంగా పొత్తు మాటలు ఎలా ఉన్నా,ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై కలిసి పోరాటం చేస్తామని ప్రకటించారు. ఇలా ఉండగా, టిడిపి నిర్వహించిన కందుకూరు, గుంటూరు పార్టీ కార్యక్రమాల్లో విషాదం చోటు చేసు కుంది. 11 మంది మరణించారు. ఈ ఘటన అనంతరం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై జాతీయ, రాష్ట్ర, మున్సిపల్ పంచాయతీరాజ్ రహదారులపైన సభలు,ర్యాలీలకు అనుమతించేది లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అత్యంత అరుదైన సందర్భాల్లో జిల్లా ఎస్పీలు, పోలీసు కమిషనర్లు కచ్చితమైన షరతులతో అనుమతి ఇవ్వొచ్చునని పేర్కొంది. ఈ మేరకు హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో జాతీయ, రాష్ట్ర, మున్సిపల్, పంచాయతీరాజ్, రహదారులు పూర్తిగా ప్రజల రాకపోకలు,సరుకు రవాణా కోసమే ఉపయోగించాలని స్పష్టంచేసింది. గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో సభల నిర్వహణకు ప్రత్యామ్నాయ ప్రదేశాలను ఎంపిక చేయాలని, రహదారులకు దూరంగా, సాధారణ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా సరైన ప్రదేశాలను ఎంపిక చేయాలని పేర్కొంది. కాగా, జీవో నెంబర్-1పై న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి.

# ఇక ప్రత్యేక చర్యలు

≫ మిక ఆరోగ్యకేంద్రాలను విస్తృతం చేస్తున్నారు. ప్రసవానికి ముందు, అనంతరం చూలింతలు, బాలింతలకు వైద్య సేవలు మెరుగైన దిశలో తీసుకోవాలనిరాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రులకు వైద్య సేవలకు వెళ్లే గర్భిణులు ఇకపై ఆటో కోసమో, బస్సు కోసమో ఎదురు చూడాల్సిన పనిలేదు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఇంటివద్దకే వాహనాన్ని పంపించే ఏర్పాట్లు చేస్తోంది. ఆపదలో ఉన్న వారికోసం ఇప్పటికే 108 వాహనాలు పని చేస్తున్నాయి. పల్లెల్లో మందులివ్వడానికి 104 వాహనాలున్నాయి. ప్రసవానంతరం తల్లిబిడ్డలను ఇంటికి తీసుకెళ్లేందుకు తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు నడుస్తున్నాయి. గర్భిణులు ప్రసవానికి ముందు ఆస్పత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించు కోవాలంటే రవాణా సౌకర్యం లేదు. దీనికోసం ఇప్పుడు కొత్తగా వాహనాలను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. గర్భిణులు 9 నెలల కాలంలో విధిగా నాలుగు దఫాలు వైద్య పరీక్షలకు వెళ్లాలి. దీన్నే యాంటీనేటల్ చెకప్స్ అంటారు. ఈ సమయంలో ప్రతిగ్రామంలో ఉన్న గర్భిణులకు ఇంటివద్దకే వాహనాలను పంపిస్తారు. గర్భిణి ఎప్పుడు వైద్యసేవలకు వెళ్లాలో స్థానికంగా ఆశా వర్కర్‌కు, ఎఎన్‌ఎంకు అవగాహన ఉంటుంది. వీళ్ల ఆ సమయానికి మెడికల్ ఆఫీసర్‌కు ఫోన్‌చేసి, వాహనాన్ని ఇంటివద్దకే రప్పించి దాన్లో ఆస్పత్రికి పంపిస్తారు.

వైద్య పరీక్షలు పూర్తయ్యే వరకు వాహనం అక్కడే ఉండి తిరిగి ఇంటివద్దకు చేరుస్తుంది. ఇందు కోసం రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో వాహనాలను ఏర్పాటు చేసారు. గర్భిణులకు ఉచితంగా రవాణా సదుపాయం కల్పించే వాహనాలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి ఆధ్వర్యంలో ఉంటాయి. ఎఎన్‌ఎం లేదా ఆశా కార్యకర్త ఎవరైనా డాక్టరుకు ఫోన్ చేయగానే ఆ గర్భిణీ ఇంటివద్దకే వాహనాన్ని పంపిస్తారు. గర్భిణీ ప్రయాణానికి వీలుగా ఉండేలా తుఫాన్ వాహనాన్ని ఎంపిక చేసినట్లు తేలింది. రాష్ట్రంలో ఏటా 7 లక్షలకు పైగా ప్రసవాలు జరుగుతుండగా, అందులో 3 లక్షల మంది ప్రభుత్వాసుపత్రులకు వస్తున్నారు. వీళ్లలో ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలవారే. రవాణా సౌకర్యం లేక వైద్య పరీక్షలకు వెనుకాడుతున్నారు. ఉచిత రవాణా కల్పిస్తే ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలకు వచ్చే అవకాశం ఉంది.ప్రభుత్వం తీసుకుని వచ్చిన వాహన సదుపాయం వలన ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలు పెరిగాయని కుటుంబ ఆరోగ్యశాఖాధికారులు తెలిపారు. క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం, సమస్యలున్నపుడు మందులు తీసుకోవడం వల్ల సుఖప్రసవాలు జరగడమే కాకుండా మాతా శిశు మరణాలుకూడా తగ్గే అవకాశం ఉంటుంది. రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారాం అందించేందుకు సంపూర్ణపోషణ్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చింది. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేస్తున్నారు.. ఒక్కో లబ్దిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. ఈ విషయాన్నే సీఎం జగన్మోహనరెడ్డి వైద్యఆరోగ్యసేవాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశాల్లో పలు పర్యాయాలు సూచించారు. తాజాగా వైద్యశాఖాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రసవాలు సురక్షితంగా జరపడానికి వీలుగా తాజాగా అందుబాటులోకి వచ్చిన వైద్యవిధానాలను అందుబాటులోకి తీసుకుని రావాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్న విషయం తెలిసిందే! ప్రతి ప్రాథమిక కేంద్రం యాంటినేటల్ వైద్యసేవలు అందుబాటులోకి రావాలన్నారు.సీహెచ్‌సీలో సిజెరియన్ శస్త్రచికిత్సలు చేసే దిశలో వైద్య నియమకాలుండాలన్నారు. బాలింతలను, చూలింతలను గుర్తించి వారికి అవసరమై సేవలు అందించే దిశలో ఆశా వర్కర్లు, ఎఎన్‌ఎంలు అందుబాటులో ఉండాలన్నారు. పిల్లలు నెలలు నిండని పరిస్థితుల్లో పుట్టిన ఇతర సమస్యలు తలెత్తిన తట్టుకునే దిశలో ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి అందుబాటులో ఉండే విధంగా ఇన్‌క్యూబేటర్లు అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు.పిల్లలకు అప్పుడే పుట్టిన దగ్గర నుంచి వ్యాక్సినేషన్ చేస్తున్నారు.నిమోనియా తదితర సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నారు, పిల్లలకు నిర్దిష్ట వ్యవధిలో 9+1 మొత్తం 10 ప్రాణాంతక వ్యాధులను నియంత్రించే దిశలో వ్యాక్సినేషన్ అందుబాటులోకి తీసుకుని వచ్చారు.



ప్రమాదంలో తుక్కుతుక్కైన వాహనం

# జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

## ముగ్గురు మృతి, పలువురికి గాయాలు

**కట్టంగూర్, జనవరి 8 ప్రభాతవార్త:** హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి (65)పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ముగ్గురు వ్యక్తులు అక్కడి కక్కడే మృతిచెందగా. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకివెళితే జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారు జామున ఖమ్మంనకు చెందిన ఓ కుటుంబానికి చెందిన బంధువులు హైదరాబాద్‌లో జరిగే వలీమాడిన్నర్‌కు వెళ్లి తిరుగు ప్రయాణంలో హైద్రాబాద్ నుంచి ఖమ్మం వెళ్తుం దగా నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని ఎరసానిగూడెం సమీపంలో వారు ప్రయాణిస్తున్న ఇన్నోవా వాహనం డివైడర్‌ను ఢీకొని అదుపు తప్పి పక్కనేవున్న చెట్టును ఢీకొట్టి బోల్తాపడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న ఎం.డి.ఇద్దాత్(21), ఎస్.కె.సమీపర్ (21), ఎస్.కె.యాసిన్(18)లు అక్కడికక్కడే మృతిచెందారు. కాగా ప్రమాదంలో మరో నలుగురు గాయపడగా వారిని నార్కట్‌పల్లి సమీపంలోని కామినేనిఆసుపత్రికి తరలించారు. ఇందుకు సంబంధించి పోలీసులు అందించించిన వివరాల ప్రకారం ఖమ్మం పట్టణానికి చెందిన మహ్మద్ సోహైల్ సొంత సోదరిని హైద్రాబాద్‌కు ఇచ్చి వివాహం జరిపించగా హైద్రాబాద్‌లోని మోయినాబాద్‌లో జరిగిన వలీమా డిన్నర్‌కు ఖమ్మం నుంచి హైద్రాబాద్‌కు ఇన్నోవా కారులో తరలివెళ్లారు. శనివారం రాత్రి ఫంక్షన్‌ను చూసుకొని అదేరాత్రి తిరిగి ఖమ్మంనకు బయలు దేరారు. తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో కట్టంగూర్ మండలంలోని ఎరసానిగూడెం స్టేజిసమీపంలోనికి చేరుకునే సరికి వారు ప్రయాణిస్తున్న వాహనం డివైడర్‌నుఢీకొట్టి చెట్టును తాకి బోల్తాపడింది. దీంతో కారులోవున్న ఎండి ఇద్దాత్, ఎస్.కె.సమీర్, ఎస్.కె.యాసిన్‌లు తీవ్రంగా గాయపడి అక్కడేకక్కడే మృతిచెందగా డ్రైవర్ అర్షద్‌అలీ, ఎస్.కె.కలీమ్, ఎస్.కె.సలీమ్‌లు గాయపడగా వారిని నార్కట్‌పల్లి సమీపంలోని కామినేని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

# విశాఖ పౌరుడినవుతా..

≫ తర్వాత తెలుగు సినీ రంగం హైదరాబాద్‌కు షిఫ్ట్ కావడంతో.. కుటుంబంతోసహా తానూ ఇక్కడికి చేరుకున్నారు.

తన ముగ్గురు వారసులు పెళ్లిళ్ల చేసుకొని ఎవరిదారిలో వారు స్థిరపడ్డారు. ఇక తన జీవితపు చరమాంకానికి విశాఖను చిరు ఎంచుకున్నట్లుగా సినిమా ప్రీరిలీజ్ ఫంక్షన్‌లో వెల్లడించారు. దీనిపై ఆయన అభిమానులు ఎలా స్పందిస్తారో చూడాలి..

## వారం - వర్జ్యం

**9-1-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తె పూర్వాషాఢ
విదియ ఉ.07-20; ఆశ్లేష పూర్తి
వర్జ్యం మ.03-31 ల 04-53
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

# నిధులు స్వాహా

≫ బయట పడుతుంది. సుమారు 60 లక్షల పైబడి నిధులు ఉన్నట్లు సమాచారం. ప్రతినెలా ఆలయ పూజారులు, స్వీపర్లకు దేవాదాయశాఖ నిర్మించిన అధికారికి, పూలకు కలిపి సుమారు 1.09 లక్షల నిధులు ఖర్చు చేస్తారు. అయితే 16 నెలల ముందు ఆలయంలో ఏ మేరకు నిధులు బ్యాలెన్స్ ఉన్నాయి, 16 నెలల తర్వాత ఈ నిధులు ఏమయ్యాయి అన్న విషయం విచారణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాగా సౌమ్యనాథస్వామి ఆలయంలో 40 లక్షల నిధులు దుర్వినియోగమైనట్లు పాలకమండలి ఛైర్మన్ సౌమిత్రి దేవాదాయశాఖ కర్నూలు డిప్యూటీ కమిషనర్ రాణాప్రతాప్‌కు ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. డిప్యూటీ కమిషనర్ నిధుల దుర్వినియోగంపై ఇప్పటివరకు ఎలాంటి విచారణ చేసినట్లు తెలియరాలేదు. దీంతో వైకాపా నేతలు సౌమ్యనాథస్వామి ఆలయంలో నిధులు దుర్వినియోగమైనట్లు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. విలీనం నేపథ్యంలో దేవాదాయశాఖ అధికారులు భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా సౌమ్యనాథస్వామి ఆలయంలో అక్రమాలపై విచారణ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:08/01/23

DAY - SINGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 487427
2nd Prize Rs.7000/- 04404
3rd Prize Rs.3500/-
33724 33831 34920 40896 61169
61837 62600 63479 76114 82224
4th Prize Rs.200/-
2253 2666 3803 4250 4286 4742 4906
6900 7795 8964
5th Prize Rs.100/-
0205 0742 3021 5802 8151 8161 8446
8502 8599 8726
6th Prize Rs.50/-
0020 1237 2729 4380 6181 8430 9365
0156 1485 2776 4533 6452 8436 9588
0279 1496 2825 4606 6462 8598 9597
0454 1498 2972 4633 6694 8606 9637
0458 1706 2985 4721 6808 8718 9663
0478 1824 3256 4879 6820 8747 9669
0590 1878 3287 5593 7085 8759 9715
0723 1963 3501 5658 7117 8771 9734
0779 2056 3752 5702 7175 8865 9852
0923 2090 3927 5714 7247 8924 9925
1080 2243 3948 5715 7292 9008
1130 2318 4075 5746 7670 9076
1147 2392 4085 5783 7816 9102
1204 2433 4357 5927 8136 9233
1206 2452 4362 6060 8246 9301

DAY - KUIL SERIES Dr No:168
1st Prize Rs.100000/- 732884
2nd Prize Rs.7000/- 91134
3rd Prize Rs.3500/-
04164 05409 08056 24537 35416
36666 47638 62683 71313 90765
4th Prize Rs.200/-
0574 1804 3260 4319 5364 5369 6232
7052 7785 9232
5th Prize Rs.100/-
0393 1861 2574 4071 5693 5778 5846
7940 8330 9079
6th Prize Rs.50/-
0024 1307 2692 3773 5663 6538 8909
0048 1623 2734 4250 5686 6698 8916
0138 1767 2817 4275 5772 6833 8965
0263 1878 2932 4488 5802 7056 9085
0401 1953 2938 4567 5830 7214 9103
0439 2158 3002 4694 6034 7998 9127
0624 2204 3091 4943 6052 8124 9135
0637 2292 3095 4952 6086 8475 9149
0717 2374 3282 5094 6096 8508 9269
0801 2392 3510 5135 6119 8516 9880
0839 2485 3679 5175 6127 8540
0840 2491 3684 5264 6184 8567
0889 2496 3693 5276 6230 8620
0905 2598 3700 5362 6341 8623
1285 2690 3717 5363 6469 8778

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:08/01/23

DAY - ROSA SERIES Dr No:168
1st Prize Rs.100000/- 529660
2nd Prize Rs.7000/- 55872
3rd Prize Rs.3500/-
24693 30283 31638 36827 48984
52432 58304 70017 81773 91857
4th Prize Rs.200/-
0425 1055 2029 2520 3359 4232 4751
5189 5723 7505
5th Prize Rs.100/-
0137 0622 1414 2499 3661 4120 5413
5687 6894 8547
6th Prize Rs.50/-
0038 1558 3367 4581 5886 7236 8831
0039 2077 3411 4623 6040 7349 8842
0135 2079 3486 4651 6128 7394 9222
0267 2115 3622 4933 6151 7404 9244
0300 2210 3628 4944 6152 7464 9252
0389 2288 3638 5026 6405 7592 9575
0491 2311 3663 5111 6471 7672 9696
0547 2431 3952 5129 6495 7894 9804
0558 2494 4053 5193 6531 8101 9901
0600 2685 4219 5198 6602 8162 9970
0701 2851 4272 5362 6620 8264
0864 2852 4315 5381 6829 8408
1168 2879 4394 5490 7010 8599
1280 2963 4468 5671 7097 8670
1459 3187 4550 5752 7196 8820

DAY - DEER SERIES Dr No:168
1st Prize Rs.100000/- 168543
2nd Prize Rs.7000/- 11342
3rd Prize Rs.3500/-
16824 25345 32592 47746 66606
69219 70165 81836 95229 97248
4th Prize Rs.200/-
1528 1677 1889 3698 4179 4274 6632
6751 7780 9516
5th Prize Rs.100/-
0015 1452 2355 3290 4126 4628 5768
7893 8500 9729
6th Prize Rs.50/-
0083 0900 2528 3945 5248 7274 9380
0175 0943 2703 3987 5260 7484 9455
0332 0947 2767 4049 5267 7488 9465
0362 1186 2826 4082 5270 7500 9537
0384 1315 2905 4100 5336 8345 9551
0395 1474 3145 4236 5368 8351 9655
0436 1597 3208 4270 5546 8358 9662
0561 1712 3233 4409 5660 8453 9748
0578 1795 3235 4422 5731 8739 9782
0604 1841 3320 4455 6050 8825 9920
0647 1937 3389 4456 6099 9061
0655 1973 3585 4831 6351 9221
0658 2030 3713 4901 6713 9267
0781 2414 3906 4916 6800 9274
0798 2477 3907 5121 6978 9302

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:08/01/23

DAY - THANGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 646875
2nd Prize Rs.7000/- 65765
3rd Prize Rs.3500/-
08477 22120 22621 32052 41326
59014 84305 85354 87689 90758
4th Prize Rs.200/-
0134 1615 2836 4364 4735 4887 8224
9057 9502 9691
5th Prize Rs.100/-
0196 0495 1896 3511 3836 4000 8599
8643 8989 9688
6th Prize Rs.50/-
0208 1841 3307 4471 6337 7718 9133
0234 1860 3352 4491 6401 7847 9165
0310 1927 3658 4507 6419 7915 9289
0439 2021 3692 4581 6421 8115 9417
0441 2095 3763 4583 6596 8204 9426
0779 2259 3798 4727 6707 8390 9617
0848 2357 3839 4962 6765 8620 9660
0940 2553 3897 5287 7059 8627 9851
0995 2572 3913 5592 7097 8808 9922
1093 2625 3938 5630 7170 8871 9977
1133 2681 3954 5738 7338 8876
1310 2929 3966 5865 7393 8916
1319 3053 4052 5877 7432 9015
1396 3056 4148 6197 7510 9056
1544 3219 4163 6324 7622 9109

DAY - VAIRAM SERIES Dr No:27
1st Prize Rs.50000/- 819832
2nd Prize Rs.7000/- 21577
3rd Prize Rs.3500/-
06994 14540 30768 32290 38323
72008 79066 83247 97461 97956
4th Prize Rs.200/-
1134 1957 3123 5485 6139 6557 6762
8507 9044 9055
5th Prize Rs.100/-
0042 0496 1901 2154 3628 3879 5259
6683 7234 8171
6th Prize Rs.50/-
0038 1681 3136 4431 5770 7788 8864
0092 2047 3434 4479 6419 7970 8981
0096 2106 3507 4652 6460 8029 9093
0155 2142 3533 4817 6497 8085 9321
0391 2155 3590 5033 6575 8120 9352
0404 2179 3606 5064 6766 8310 9474
0518 2233 3641 5097 6901 8312 9775
0677 2329 3646 5251 6949 8351 9794
0751 2419 3743 5263 7163 8364 9916
0818 2477 3904 5270 7215 8472 9981
1104 2565 3931 5295 7442 8515
1400 2577 4202 5532 7557 8550
1472 2621 4409 5735 7568 8706
1586 2712 4414 5742 7695 8777
1596 3039 4428 5763 7748 8863

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:08/01/23

DAY - NALLANERAM SERIES Dr No:168
1st Prize Rs.50000/- 945157
2nd Prize Rs.7000/- 43480
3rd Prize Rs.3500/-
02861 12550 26570 47341 53104
72141 74094 74853 82057 84329
4th Prize Rs.200/-
1459 1823 3458 3631 4334 4707 5775
7525 7570 8884
5th Prize Rs.100/-
0373 0453 2859 3675 7391 7725 7897
8282 9073 9984
6th Prize Rs.50/-
0189 1799 3592 4725 6516 8002 9037
0264 1927 3609 4736 6560 8026 9053
0326 2203 3626 4887 6579 8030 9068
0678 2219 3691 5064 6960 8261 9263
0692 2240 3772 5104 6983 8284 9303
0730 2256 3780 5292 7065 8359 9309
0826 2418 4018 5310 7183 8425 9405
0831 2500 4052 5559 7320 8584 9659
1083 2661 4098 5598 7430 8627 9882
1162 2751 4131 5757 7523 8678 9977
1224 2754 4202 5768 7544 8776
1477 2765 4210 5898 7638 8782
1519 3064 4335 6071 7755 8853
1733 3154 4457 6134 7756 8881
1765 3462 4482 6410 7790 8973

DAY - MANI SERIES Dr No:27
1st Prize Rs.50000/- 354458
2nd Prize Rs.7000/- 74419
3rd Prize Rs.3500/-
21406 28326 34480 39218 55298
57302 75587 77986 86221 93076
4th Prize Rs.200/-
0525 1473 3362 4415 5427 5935 6149
6192 8373 9794
5th Prize Rs.100/-
0107 2114 3757 4276 4376 6231 6623
7521 9408 9563
6th Prize Rs.50/-
0058 1548 3093 4492 5737 7964 9425
0111 1822 3144 4898 5863 8167 9429
0166 2177 3157 4979 5944 8223 9450
0179 2203 3317 5021 6033 8328 9520
0245 2273 3395 5139 6052 8393 9541
0303 2304 3797 5158 6147 8394 9545
0354 2329 4019 5187 6316 8703 9629
0583 2349 4066 5254 6496 8705 9677
0639 2352 4072 5293 6819 8826 9761
0755 2359 4087 5493 7289 8844 9896
1175 2450 4102 5500 7475 8876
1302 2613 4327 5594 7511 8967
1490 2757 4335 5624 7607 8990
1518 2798 4382 5625 7844 9046
1529 2948 4389 5732 7925 9281

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:08/01/23

DAY - KUMARAN SERIES Dr No:168
1st Prize Rs.50000/- 528225
2nd Prize Rs.7000/- 63910
3rd Prize Rs.3500/-
00056 07260 20373 41445 48295
57171 59829 68768 84730 89231
4th Prize Rs.200/-
0526 2580 3743 3784 4077 4725 5984
5996 7389 8620
5th Prize Rs.100/-
0222 2442 2677 3149 4118 5213 6540
7727 8290 9941
6th Prize Rs.50/-
0026 1797 3189 4762 6066 7546 8668
0131 1935 3205 4905 6127 7705 8697
0165 1972 3386 4963 6130 7723 8746
0263 2035 3537 5018 6358 7864 8757
0351 2048 3541 5121 6435 8001 8841
0451 2124 3606 5313 6484 8092 9020
0520 2138 3653 5405 6541 8206 9071
0792 2258 3696 5553 6569 8258 9166
0870 2368 3711 5625 6720 8285 9687
1013 2561 3717 5754 6762 8296 9784
1168 2623 3724 5794 6978 8323
1187 2630 4000 5808 7131 8341
1294 2891 4267 5826 7276 8394
1450 3043 4625 5916 7327 8427
1556 3156 4729 5982 7474 8560

DAY - VISHNU SERIES Dr No:168
1st Prize Rs.50000/- 134614
2nd Prize Rs.7000/- 73232
3rd Prize Rs.3500/-
01229 09935 11482 30810 39800
43558 70064 80437 85821 89965
4th Prize Rs.200/-
0507 1830 1835 2176 2797 3085 3890
4883 9225 9714
5th Prize Rs.100/-
0026 0400 2297 2578 3342 5303 7205
8122 8408 8802
6th Prize Rs.50/-
0102 1487 2732 4189 5810 7134 8786
0133 1616 2884 4335 5843 7180 8846
0273 1658 2917 4362 5971 7613 9126
0473 1661 3016 4372 6024 7679 9213
0499 1689 3297 4444 6028 7710 9321
0611 1724 3382 4609 6175 7819 9350
0624 1865 3680 4624 6190 7825 9606
0627 1876 3686 4728 6368 7846 9636
0846 1951 3734 4858 6513 8052 9702
1016 2004 3750 4871 6541 8094 9776
1034 2131 3770 4981 6548 8177
1083 2265 3810 4982 6710 8200
1160 2328 4039 5102 6725 8369
1186 2386 4121 5444 6756 8490
1427 2712 4166 5469 6931 8737

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:08/01/23

SWARNALAXMI SERIES Dr No:168
1st Prize Rs.50000/- 685423
2nd Prize Rs.7000/- 17727
3rd Prize Rs.3500/-
17341 28441 39731 41803 52715
63241 74646 85835 96147 96523
4th Prize Rs.200/-
1120 1453 1706 4309 4890 4983 5473
5769 7933 8387
5th Prize Rs.100/-
4192 4391 4783 5991 6065 6331 7212
8461 8597 9685
6th Prize Rs.50/-
0116 1031 2796 4306 5578 7506 8776
0117 1051 2819 4378 5688 7563 8963
0353 1203 3158 4385 5909 7754 8990
0426 1205 3227 4419 6066 7801 9365
0434 1218 3245 4438 6182 7924 9415
0438 1474 3387 4534 6194 7990 9610
0501 1639 3395 4641 6498 8023 9631
0502 1659 3443 4788 6681 8024 9872
0599 1724 3512 4809 6697 8088 9885
0659 1825 3524 4841 6740 8147 9929
0687 1997 3558 5000 6851 8160
0731 2171 3827 5056 6873 8587
0742 2241 3978 5070 6993 8592
0893 2386 4209 5111 7194 8619
0930 2483 4263 5351 7429 8683

DAY - LION SERIES Dr No:27
1st Prize Rs.50000/- 816207
2nd Prize Rs.7000/- 49544
3rd Prize Rs.3500/-
16778 27374 38332 49201 49889
51974 62305 73142 84758 95323
4th Prize Rs.200/-
0249 0255 2849 3069 3688 3993 5089
6911 7761 9518
5th Prize Rs.100/-
0061 0490 1875 4693 5651 8002 8582
8603 8686 9508
6th Prize Rs.50/-
0105 1925 3034 5300 6618 7494 9014
0290 1931 3197 5317 6622 7606 9027
0303 1975 3559 5549 6627 7673 9048
0492 1983 3731 5822 6658 7687 9427
0537 1993 3737 6039 6659 7750 9618
0730 2024 3824 6112 6709 7942 9669
1029 2188 4173 6128 6788 7977 9736
1246 2254 4188 6231 6960 8054 9748
1296 2361 4283 6273 7073 8205 9749
1333 2566 4402 6356 7087 8284 9804
1490 2598 4555 6472 7097 8305
1554 2623 4679 6477 7206 8415
1631 2739 4926 6511 7306 8598
1829 2745 4951 6555 7445 8606
1909 2867 5284 6556 7463 8735

# పొత్తులకింకా సమయం ఉందన్న చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి8:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిణామాలు, జోవీ నెం.1ను వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లో ఆసక్తికర రాజకీయ పరిణామం చోటు చేసుకుంది. తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నివాసానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ రావడం రాజకీయాల్లో చర్చనీయాంశం అయింది. సమావేశం అనంతరం చంద్రబాబు, పవన్ మీడియా ముందుకు రాగా, పొత్తులపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. ఎన్నికలప్పుడు పొత్తులు ఉంటాయని, అందుకు ఇంకా సమయం ఉందని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. తాము గతంలో అనేక పార్టీలతో పొత్తు పెట్టుకున్నామని,2009లో టిడిపి,టిఆర్ఎస్ పొత్తు పెట్టుకున్నాయని వెల్లడించారు. ఆ తర్వాత తాము టిఆర్ఎస్‌తో విభేదించామని తెలిపారు. రాజకీయాల్లో పొత్తులు సహజం, రాజకీయాల్లో సమీకరణాలు మారుతుంటాయని పేర్కన్నారు. ఏది ఎప్పుడు చేయాలనేది రాజకీయ పార్టీలకు వ్యూహాలు ఉంటాయని, పొత్తుల అంశం కూడా అలాంటిదేనని అన్నారు.

# కాంగ్రెస్ ఖాయం

≫ యాత్రకు స్పందన లేదని కొందరు చెపుతున్నారని ఈరాష్ట్రాల్లోనే జోడోయాత్రకు విశేష ఆదరణలభించిందన్నారు. కేరళలో వచ్చినస్పందన కర్ణాటకలో కనిపించదని, ఎందుకంటే బిజెపి పాలితరాష్ట్రం కనుక ఆంక్షలు పెట్టారని అన్నారు. అయితే కర్ణాటకలో తమ అంచనాలకు మించి స్పందన లభించిందని, దక్షిణాదిలో భారీ ఎత్తున స్పందన రావడానికి కారణం ప్రజల్లో వస్తున్న చైతన్యమేనన్నారు. అదే మహారాష్ట్రకు చేరుకున్నామని దక్షిణాదికి మించిన స్పందన అక్కడ వచ్చిందని ఆయన అన్నారు. హిందీ బెల్ట్‌లో యాత్రకు స్పందన అంతగా రాకపోవచ్చని మా పార్టీ నాయకులే ముందు అంచనావేసారని, అయితే అంచనాలకు మించి మధ్యప్రదేశ్‌లో విశేషస్పందన లభించిందన్నారు. అదే మేం హర్యానాకు చేరుకోగా అక్కడ బిజెపి ప్రభుత్వమే ఉందని, అయినా కూడా మాపార్టీ జోడోయాత్రకు మంచి స్పందన లభించింది. ఎక్కడికివెళుతున్నా ప్రజల నుంచి విశేష ఆదరణ లభించడం పార్టీకిమరింత ఉత్తేజాన్నిస్తోందని, ఈరాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్; హర్యానాల్లో దక్షిణాదికంటే మించిన స్పందన లభించిందని, ఈ రాష్ట్రాల్లో మేం కచ్చితంగా ప్రభుత్వాలు ఏర్పాటుచేస్తామన్నారు. రైతులు, నిరుపేదలు విశేషంగా జోడోయాత్రలో పాల్గొన్నారన్నారు. నాకు ఇమేజ్‌ముఖ్యం కాదని, ప్రజలసంక్షేమం ముఖ్యమన్నారు. మీపని మీరుచేయండి, ఫలితంకోసం ఎదురుచూడకండి అన్న భగవద్గీత సూక్తి తనకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. హర్యానాలోసాగుతున్న జోడోయాత్రలో అంతర్జాతీయ క్రీడాకారులు, పార్టీ నాయకులు పలువురుపాల్గొన్నారు. కర్నాల్,పానిపట్‌జిల్లాల్లో అనేకమంది స్థానికులను కూడా రాహుల్‌కలిసారు. ఈనెల 10వ తేదీ భారత్‌జోడోయాత్ర షంభూ సరిహద్దుగుండా పంజాబ్‌లోకి ప్రవేశిస్తుంది. అక్కడినుంచి ఫతేఘర్ సాహిబ్‌కు వెళుతుంది. పార్టీ రాష్ట్రయూనిట్ అధ్యక్షుడు అమరీందర్‌సింగ్ రాజా మాట్లాడుతూ రాహుల్ 11వ తేదీ బహిరంగసభలో పాల్గొంటారని, గురుద్వారాలో ప్రార్థనలు కూడా నిర్వహిస్తారన్నారు.

# సామాన్య భక్తులు దూరం!

≫ 2వతేదీ సోమవారం తొలిరోజు 69,414మంది భక్తులకు వైకుంఠ దర్శనాలు కల్పించారు. సరాసరి గమనిస్తే 20వేలమందివరకు భక్తులు కొండకు రాలేదనే టిటిడి అంచనాకు వచ్చింది. టోకెన్లు అందుకున్న సామాన్యభక్తులతోబాటు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులు కూడా తిరుమలకు చేరుకోలేదని సమాచారం.

**ఇక 72గంటలే వైకుంఠ దర్శనం!:**

శేషాచలంకొండల్లో ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి మరో 72గంటలు మాత్రమే గడువు ఉంది. ఈ ఏడాది కూడా పదిరోజుల వైకుంఠ దర్శనాలు అనుమతించిన విషయం విదితమే. ఆదివారం ఉదయం 10గంటల వరకు ఆఫ్‌లైన్‌లో 11వతేదీ దర్శనాలకు సంబంధించి టోకెన్లు సుమారు 19వేల వరకు ఉండటంతో జారీచేశారు. తిరుపతిలోని నాలుగుచోట్ల ఈప్రత్యేక టోకెన్ కౌంటర్లను టిటిడి అధికారులు మూసివేశారు. సాధారణ సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీనీ కూడా ఈనెల 12వతేదీ గురువారం ఉదయం నుంచి పునరుద్ధరిస్తారు. ఆదివారం ఉదయం వరకు పూర్తిగా 5లక్షల టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేసేయడంతో ఇక 72గంటల్లో ఎంతమంది భక్తులు పవిత్రమైన వైకుంఠ దర్శనాలు చేసుకోనున్నారనేది తెలియాల్సి ఉంది. కాగా ఆదివారం సాయంత్రం వరకు గత వారంరోజుల వైకుంఠ దర్శనాలుచేసుకున్న భక్తుల సంఖ్య దాదాపు 4లక్షలు పైచిలుకుగా టిటిడి వర్గాల అంచనా. సుమారుగా 1.50లక్షలమంది భక్తులు వరకు వారంరోజులు కొండకు రాలేదని కూడా సమాచారం.

## వార్తాఫలం

**మేషం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. చర్చలు ఫలిస్తాయి.

**వృషభం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**మిథునం:** స్త్రీలకు స్థిరాస్తి లభిస్తుంది. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**కర్కాటకం:** శత్రువులు మిత్రులవుతారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**కన్య:** క్రయ-విక్రయాలు సామాన్యం. విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి వస్తుంది.

**తుల:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**వృశ్చికం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.


**ధనుస్సు:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. క్రీడాకారులకు ప్రోత్సాహం.

**మకరం:** వృత్తి కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. అనుకోని ప్రయాణ సూచన.

**కుంభం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. కుటుంబ సౌఖ్యం. ఖర్చులధికం.

**మీనం:** సాహస నిర్ణయాలు అమలు. ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
66.85 కోట్లు
మరణాలు-67.13 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 161
మరణాలు - 0

**తెలంగాణలో**

తాజా కేసులు- 7
మృతులు -0

# భోళాశంకరుని సన్నిధి భక్తులకు పెన్నిధి



శివయ్య దర్శనం కోసం క్యూలైన్లలో నిరీక్షిస్తున్న దృశ్యం

## తగ్గని రద్దీ: 20 వేల మంది దర్శనం

**శ్రీకాళహస్తి,జనవరి 8 ప్రభాతవార్త:** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనం కోసం దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. ఆదివారం అధికారులు అందించిన సమాచారం మేరకు 20 వేలమంది దర్శనం చేసుకున్నట్లు అలాగే నాలుగు వేల మంది రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోగా రికార్డు స్థాయిలో 67 అభిషేకాలు, 29 మహాన్యాసపూర్వక ఏకాదశ పూజలు జరిపించుకున్నట్లు ప్రకటించారు. శివయ్యకు ఎనలేని కానుకల్ని అందిస్తున్నారు. అయితే ఇక్కడ దేవాలయం మీద ఆధారపడి జీవిస్తున్న వారు వచ్చిన భక్తుల్ని నిలువదోపిడికి గురి చేస్తూ భక్తిభావంతో వచ్చిన వారు ఎందుకొచ్చామా? అని నొచ్చుకుంటున్నారు. ఇక ఇక్కడ పూజల్లో వచ్చిన సంభావనలను పంచుకోవటానికి పని చేస్తున్న వారు పడుతున్న గొడవలు పరిశీలకులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఎప్పుడైనా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇలా జరిగిందా? అని ముక్కున వేలేసుకుంటున్నారు. ఏదో ఒక రాజకీయ పార్టీ ముసుగుతో ఇక్కడ చేరుతున్నవారు విచ్చల విడిగా వ్యవహారిస్తున్నారు. వారిని ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో అధికారులు కొట్టుమిట్టాడుతున్నారు. ఎవరిని బయటకు పోమ్మంటే ఏమౌతుందో అనే భావం అధికారుల్లో చోటుచేసుకుంది. గతంలో ఎన్నడూ లేనంత మంది దళారులు ఆలయంలో దర్శనమిస్తున్నారు. అధికారులు అందించిన సమాచారం మేరకు దర్శనం టిక్కెట్లు 2403 అమ్ముడుపోయాయి. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 4వేలు జరిగాయి ప్రసాదాల అమ్మకాలు కూడా సుమారు 20 వేలు దాటాయి.

**ప్యాకేజీలతో భక్తుల నెత్తిన టోపి:**

భక్తులు భక్తి భావంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తే ఇక్కడ నిలువుదోపిడికి గురౌతునన్నట్లు వాపోతున్నారు. బస్సు దిగినా, కారులో వచ్చినా లాడ్జీలతో పాటు ప్యాకేజీల సంప్రదాయం చోటు చేసుకుంది. గదితో పాటు సుదర్శనం అంటూ మభ్యపెడుతున్నారు. పట్టణంలోని లాడ్జిల్లో హెచ్చు శాతం ఒక వ్యక్తి పర్యవేక్షణలోనే సాగుతుంది. ఆయన ఆటోల వారితో ఒప్పందాలు. తమ లాడ్జిలకే వచ్చిన వారిని తీసుకొస్తే 'మీకు సగం మాకు సగం' అంటూ ఒప్పందం చేసుకొని గదులు చూపకుండానే ఆటోల వారు భక్తుల్ని మభ్యపెడుతున్నారు. వారికి చెప్పే మాట ఒక్కటే ఇక్కడ గదుల కొరత తొందరగా తీసుకోండి లేకుంటే గదులు దొరకవు. అంటూ భయపెట్టి ఒప్పిస్తున్నారు. లాడ్జిల యజమాని వద్ద తమ వాటా తీసుకుంటున్నారు. ఇక వారితిప్పలు వారివే. ఇక ఈ లాడ్జిల నిర్వాహకులు పోలీసు బాసులకు గుట్టు చప్పుడు లేకుండా వారికి కావాల్సిన నజరానాలు అందిస్తున్నారు కాబట్టి వారు ఏం జరిగినా పట్టించుకోరు. చెన్నై నుంచి వచ్చే బస్సులు, రైల్వేస్టేషన్లో రైళ్లు వచ్చినపుడు ఆటోల వారి హంగామా చూడతరమా? అన్నట్లు మారింది. ఇవన్ని పోలీసులకు తెలుసు కానీ మాకేం సంబంధం అన్నట్లు వ్యవహారిస్తున్నారు. కారణం ఆటోల వారి నుంచి మామూళ్లు. ఇలా శివయ్య సేవలకు వచ్చే భక్తులు నోచ్చుకునే విధంగా వ్యవస్థ మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సరిదిద్దే ప్రయత్నం చేయాలని పలువురు పరిశీలకులు కోరుతున్నారు.

**మంత్రి కుమారుని పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ కుమారుడు కొట్టు విశాల్‌కుమార్ దంపతులు శివయ్య సేవలో పాల్గొన్నారు. వారికి ఎఇఓ సతీష్ దక్షిణ గోపురం వద్ద ఘనస్వాగతం ఏర్పాటు చేసారు. వేదపండితులతో స్వాగతం పలికారు. దర్శనం తరువాత వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

## 12నుంచి రోజువారీ సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు

**తిరుమల, జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశం నలుమూలల నుంచి విచ్చేస్తున్న భక్తుల సౌలభ్యం కోసం తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో ఏరోజుకారోజు జారీచేసే సర్వదర్శన ఉచిత టైమ్‌స్లాట్ టోకెన్లను ఈనెల12తేదీ ఉదయం నుంచి జారీచేయబడుతుంది. గతనెల వరకు ఏరోజుకారోజు 25వేలు, 15వేలు టోకెన్లు భక్తుల రద్దీని బట్టి జారీచేస్తూవచ్చారు. జనవరి 1వతేదీ నుంచి 11వరకు పది రోజుల వైకుంఠద్వార దర్శనం కోసంసామాన్య భక్తులకు మరింతమందికి దర్శనం భాగ్యం కల్పించేందుకు 50వేల టోకెన్లు జారీ జరిగింది. ఈ నేపధ్యంలో ఆదివారంతో ముగియడంతో 12వతేదీ నుంచి తిరిగి సాధారణ రోజుల సర్వదర్శనాలకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేయబడుతుంది. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్‌లలో ఈ కౌంటర్లులో టోకెన్లు ఇస్తారు.



## సుఖవంతమైన ప్రయాణం

### విద్యుత్ బస్సులో తిరుపతికి వెళ్లిన కలెక్టర్

**తిరుమల, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యావరణ పరంగా కాలుష్యంతగ్గడంతోబాటు సుఖవంతమైన ప్రయాణానికి తిరుమల-తిరుపతి మధ్య నడుస్తున్న విద్యుత్ బస్సులు సౌకర్యవంతంగా ఉన్నాయని తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అభిప్రాయం వెలిబుచ్చారు. విద్యుత్ బస్సులో ప్రయాణం కారులో కన్నా సుఖవంతమైన, సురక్షితమైన ప్రయాణంగా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి శనివారం రాత్రి కుటుంబ సభ్యులతో కలసి కాలినడకన తిరుమలకు చేరుకున్నారు. ఆదివారం ఉదయం వైకుంఠద్వార దర్శనం ముగించుకుని తిరుమలలోని రాంభగీచా బస్టాండు నుంచి విద్యుత్ బస్సులో ప్రయాణించారు. ఈ బస్సులో సీట్లను పరిశీలించారు. బస్సుల్లోని ప్రయాణీకులు కూడా తమవంతు అభిప్రాయాలను సానుకూలంగా వెల్లడించారు. త్వరలోనే తిరుమల నుంచి రేణిగుంట విమానాశ్రయం కూడా తిరుమల యాత్రికులకోసం ఏర్పాటు చేయనున్నారు.

# విధివక్రించి.. అలుముకున్న విషాదం

# ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి

## అనాధలుగా మిగిలిన నలుగురు చిన్నారులు

**చింతూరు, జనవరి 1. ప్రభాతవార్త:** విధి వంచించడంతో ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి చెందిన విషాద ఘటన ఇది. ఇర్కంపేట అనే ఆదివాసి గ్రామంలో శనివారం జరిగింది. మారుమూల గ్రామంలో జరిగిన ఈ విషాద ఘటన చూపరులను సైతం కంటతడి పెట్టిస్తుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పేగ పంచాయితీ పరిధిలోని ఇర్కంపేట గ్రామంలో కొవ్వాసి ఐతయ్య (34) అతని భార్య కమల (30) జీవనం సాగిస్తున్నారు. ఉన్న కొద్దిపాటి వ్యవసాయ భూమిలో రెక్కలు ముక్కలు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. భార్య పిల్లలు అంటే ఐతయ్యకు పంచప్రాణాలు. ఏడవ బిడ్డ కాన్పు కోసం ఆసుపత్రికి వెళ్లి పురిటిలోనే పసి బిడ్డను కోల్పోవడమే కాక ఐతయ్య ఆయన భార్య కమల సైతం ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం ఉధయం గర్బవతి అయిన కమలకు పురిటి నొప్పులు రావడంతో దగ్గర్లో ఉన్న ఏడుగురాళ్లపల్లి ఆస్పత్రికి తరలించాడు ఐతయ్య. కాన్పు కష్టమని అత్యవసరంగా ఆపరేషన్ చేయవలసి ఉంటుందని అంబులెన్స్ ఏర్పాటు చేసి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో కమలకు ఆపరేషన్ నిర్వహించిన వైద్యులు కడుపులోనే బిడ్డ మృతి చెందినట్లు గుర్తించి, బయటకు తీసి జనరల్ వార్డుకు షిఫ్ట్ చేశారు. కమల పరిస్థితి విషమంగా మారడంతో ఆమెను ఐసీయూలోకి తరలించి వైద్యం అందిస్తున్నారు. పురిటిలోనే పసిబిడ్డను కోల్పోవడం భార్య కమల ఆరోగ్యపరిస్థితికూడా విషమంగా ఉండటంతో ఐతయ్య తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. తీవ్రంగా మానసిక ఆందోళనకు గురి కావడంతో ఆస్పత్రిలోనే కుప్పకూలిపోయాడు. అది గమనించిన ఆసుపత్రి సిబ్బంది అతనికి కూడా చికిత్స అందిస్తుండగా శనివారం మధ్యాహ్నం ప్రాణాలు కోల్పోయాడు. గంటల వ్యవధిలోనే భార్య కమల కూడా ప్రాణాలు కోల్పోవడంతో ఆస్పత్రి సిబ్బంది సైతం కంగు తిన్నారు. వేరే వాళ్లు ఎవరూ లేకపోవడంతో ఫోన్ నెంబర్లు ఆధారంగా ఆసుపత్రి సిబ్బంది గ్రామస్తులకు సమాచారం అందించారు. శనివారం సాయంత్రం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను బంధువులకు అప్పగించారు. బంధువులు శనివారం రాత్రి మృతదేహాలను గ్రామానికి తరలించడంతో విషయం బయటి ప్రపంచానికి తెలిసింది. గర్బవతి అయిన తమ తల్లి పసిబిడ్డకు జన్మనిచ్చి ఇంటికి వస్తే తాము ఆడుకోవచ్చుఅని ఆశించిన ఆ చిన్నారులకు కన్నీళ్లే మిగిలాయి.

తల్లిదండ్రులు, పుట్టిన పసికందు విగతజీవులుగా ఇంటికి చేరడంతో ముక్కు పచ్చలారని ఆ చిన్నారుల ఆక్రందనలు చూపరులను సైతం కంటతడి పెట్టిస్తున్నాయి. గతంలో ఐతయ్య భార్యకు పురిటిలోనే ఇద్దరు చిన్నారులు చనిపోయారు. ఏడవ కాన్పులో తల్లి బిడ్డతో పాటు తండ్రి కూడా చనిపోవడం విషాదకరం. భార్య భర్తలు ఇద్దరు చనిపోవడం, మిగిలింది నలుగురు ఆడపిల్లలే వారి వయసు కుడా పది నుంచి మూడు సంవత్సరాలలోపు మాత్రమె. కళ్యాణి, లక్ష్మి, భద్రమ్మ, భూమిక స్థానికంగా ఉన్న అంగన్వాడి సెంటర్లో విధ్యనభ్యసిస్తున్నారు. ముక్కు పచ్చలారని పసిపిల్లలు తల్లిదండ్రులను కోల్పోవడంతో వారి భవిష్యత్తు అంధకారంగా మారింది. గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

## అన్నప్రసాదానికి రూ.33లక్షలు విరాళమిస్తే ..

# దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డన



**తిరుమల,జనవరి 8ప్రభాత వార్త ప్రతినిధి:** నిత్యం లక్షలాది మందిభక్తులు విచ్చేసే తిరుమల కొండపై దాతల సహకారంతో అక్షయపాత్రలా నిరంతరాయంగా నిర్వ హిస్తున్న అన్నప్రసాదాల కోసం 33లక్షలు రూపాయలు విరాళమిచ్చిన భక్తులు స్వయంగా భక్తులకు వడ్డించే అవకాశం ఉంది. ఆ రోజంతా దాతల పేరును అన్న ప్రసాదం కాంప్లెక్స్‌తోబాటు తిరుమలలోని స్క్రీన్‌లలో ప్రదర్శిస్తారు. అన్న ప్రసాదం భవనంలో ఒకరోజుకు భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం కలిపి 33లక్షల రూపాయలు వ్యయమవుతుంది. ఈ వ్యయాన్ని దాతలైన భక్తులు విరాళంగాఇస్తే ఆరోజు భక్తులు స్వయంగా తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో వడ్డించే భాగ్యం కూడా కల్పిస్తున్నారు. ఏడుకొండల వెంకన్న దర్శనార్థం దేశవిదేశాల నుంచి రోజుకు సరాసరి లక్షమంది వరకుభక్తులు వస్తున్నారు. వీరందరికీ రుచిగా, శుచిగా నాణ్యతతో కూడిన అన్న ప్రసాదాలు వడ్డిస్తున్నారు. ఉదయం అల్పాహారంకోసం 7.70లక్షలు రూపాయలు, మధ్యాహ్న భోజనం కోసం 12.65లక్షలు, రాత్రి భోజనం 12.65లక్షలు అందించాలి. దాతలుకోరినరోజు ఇక్కడస్వయంగా అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.

**తిరుమలలో అన్నప్రసాదం అందుతున్న ప్రాంతాలు:**

తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య విపరీతంగా పెరిగిన నేపధ్యంలో తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంతోబాటు వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1,2 కంపార్టుమెంట్లు, పిఏసి 2, పిఏసి 4, వెలుపల క్యూలైన్లు , అలిపిరి కాలినడక మార్గంలోని గాలిగోపురం,తిరుపతి శ్రీనివాసం, విష్ణునివాసం, రుయా ఆస్పత్రి, స్విమ్స్, మెటర్నటీ ఆస్పత్రి, బర్డ్, ఆయుర్వేద ఆస్పత్రి, 2, 3వ సత్రాలు, తిరుచానూరులోని అన్నప్రసాద భవనంలో భక్తులకు ఉచితంగా అన్నప్రసాదం వడ్డన జరుగుతోంది. తిరుమలలోని అన్నప్రసాద భవనంలో ఉదయం 9గంటల నుంచి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ,తిరిగి సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 10.30గంటల వరకు చక్కెర పొంగలి, చట్నీ, అన్నం, సాంబారు, రసం,మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. తిరుమలలో అన్నప్రసాదాల తయారీకి రోజుకు 14నుంచి 16.5 టన్నుల బియ్యం, 6.5నుంచి 7.5టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.

# బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తి ముస్తాబు



శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం వద్ద చదును చేస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జనవరి 8 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబౌతుంది. వచ్చేనెల 13నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను గతంలోకన్నా భిన్నంగా నిర్వహించుటకు శాసన సభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలిని, అధికారులను పరుగులు తీయిస్తున్నారు. ఇప్పటికే సుమారు 200 పనులను యుద్ధ ప్రాతిపదికపై అప్పగించారు. చకచకా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులను చేపట్టారు. ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత పనులను చేపట్టారు. గతంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, సన్నిధివీధిలో లాడ్జిలను తొలగించిన ప్రాంతాల్లో రబ్బిష్ గుట్ట గుట్టలుగా పడి ఉండేది. ఈ కొండలుగా ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసే పనులను కాంట్రాక్టర్లకు అప్పగించారు. అలాగే చదును చేసిన చోట మట్టి తొలేపనులు చక చకా జరిగిపోయాయి.

ఇక ఈ ఏడాది మహాశివరాత్రిలో స్వామి అమ్మవార్ల ఆలయాల ముస్తాబుల్లో ప్రత్యేకతలకు నిర్వాహకులు కృషి చేస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. చక్కటి భక్తులను ఆకట్టుకునే కార్యక్రమాలను రూపొందించాలని నిర్ణయించారు. స్థానిక కళాకారులతో పాటు తెలుగురాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారుల సంప్రదాయ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని భావించి స్క్రీనింగ్‌చేస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఐదురోజుల పాటు ఉత్సవాలతో పాటు సంప్రదాయ కళాకారులకు అనుమతించేవారు. ఈ ఏడాది మొదటి రోజు నుంచి సంప్రదాయ కళాకారులకు ఉత్సవాలతో పాటు అవకాశం కల్పించుటకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు.

**కొత్త మరుగుదొడ్లు ఏర్పాటు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సదుపాయాలుగా ధర్మకర్తల మండలి చైర్మెన్ చొరవ చూపి శాశ్వత మరుగుదొడ్లను నిర్మించాలని ప్రతిపాదించారు. ఎన్నో సంవత్సరాలుగా ఆచరణకు నోచుకొని మరుగుదొడ్ల నిర్మాణానికి ఈ శివరాత్రికి కొత్త రూపువస్తుంది. సన్నిధివీధిలోని రాఘవేంద్రస్వామి మఠం పక్కన ఉన్న రోడ్డు పక్కన నదీ ఒడ్డున 40 బాత్‌రూంలు, అలాగే టూరిస్టు బస్టాండు ఆవరణలో మరో 30మరుగుదొడ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికపై సాగుతుంది. యాత్రికులకు ఈ బాధ తప్పింది. ఇక సన్నిధివీధి, నాలుగుమాడావీధులే కాకుండా రైల్వేస్టేషన్‌నుంచి ఆర్‌టిసి బస్టాండు వరకు విద్యుత్ దీపాల శోభతో ముస్తాబు చేయాలని అధికారులకు పాలకులు సూచిస్తున్నారు. అయితే అధికారులు తమకు కేటాయించిన బడ్జెట్‌లోపలే పనులు చేయాలని సమాధానం చెబుతున్నారు. బడ్జెట్ మంజూరు తాము చేసుకుంటాము పనుల నిర్వహణలో రాజీ పడవద్దని పాలకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఏడాది పూల అలంకారాలు ప్రత్యేకంగా ఉండాలని భావిస్తున్నారు.

**ఫిబ్రవరి 13నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలు:**

శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలు వచ్చేనెల 13 భక్త కన్నప్ప ధ్వజారోహణంతో ప్రారంభం అవుతాయని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 13 సోమవారం భక్తకన్నప్ప ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు. 14న స్వామి ధ్వజారోహణం, 15న భూత రాత్రి, 16న గాంధర్వ రాత్రి, 17న నాగరాత్రి, 18న మహాశివరాత్రి జన జాగరణ, 19 వేకువ జామున లింగోద్భవ అభిషేకం, ఉదయం రథోత్సవం, రాత్రి తెప్పోత్సవం 20న స్వామి అమ్మవార్ల కళ్యాణం ప్రారంభం, 21 వేకువజాము 4గంటలకు స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం రాత్రి సభాపతి కళ్యాణం 22న ఋషి రాత్రి కైలాసగిరి ప్రదక్షిణం, 23 తీర్థావారి ధ్వజావరోహణం 24న పల్లకి సేవ 25న ఏకాంత సేవ, 26న శాంతి అభిషేకాలు నిర్వహించుటకు సుమూహూర్తంగాఅర్చకులు, వేదపండితులు నిర్ణయించారు.





రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు మాట్లాడుతున్న దృశ్యం

## జిఓ 1 రద్దు కోసం పోరాట ఐక్యవేదిక

### ఆ జిఓ రద్దయ్యేవరకు పోరాటం ఆపేది లేదన్న 'సుంకర'

**విజయవాడ,జనవరి 8,ప్రభాతవార్త:** సభలు, సమావేశాలపై ఆంక్షలను విధిస్తూ జారీ చేసిన జిఓ-1నురద్దుచేయాలని డిమాండుతో విజయవాడ, బాలోత్సవ భవన్‌లో రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సంఘ అధ్యక్షులు ముప్పాళ్ళ సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం అన్ని సంఘాల ప్రతినిధులతో ముప్పాళ్ళ సుబ్బారావు,రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు,సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్‌లను కన్వీనర్లుగా అప్రజాస్వామిక జిఓ.నెం.1 రద్దు పోరాట ఐక్యవేదికను ఏర్పాటు చేసారు. ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం అధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి న్యాయవాద సంఘాలు,పౌరహక్కుల సంఘాలు, కార్మిక, కర్షక, యువజన విద్యార్థి మహిళా, ఉపాధ్యాయ, జర్నలిస్ట్, ఉద్యోగ సంఘాలు, రాజకీయ పార్టీల నుండి ప్రతినిధులు హాజరై ముక్త కంఠంతో జిఓ-1ను వ్యతిరేకించారు. ఈ సందర్భంగా జిఓ-1ను వ్యతిరేకిస్తూ కార్యాచరణ చేపట్టాలని తీర్మానించారు. ఈ ఐక్యవేదిక కమిటీ ప్రతి జిల్లాలోను రౌండ్ టేబుల్ సమావేశాలు జరిపి ప్రముఖులతో కమిటీలు ఏర్పాటు చేయాలని, భోగి పండుగ రోజు జిఓ-1 కాపీలను తగులబెట్టాలని, 26 జనవరి,రిపబ్లిక్ డే రోజున జాతీయ జెండాను ఎగురవేసి,జిఓకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయాలని, జనవరి 30న గాంధీ వర్ధంతి రోజు ప్రతిజ్ఞాదినంగా పాటించాలని, ఫిబ్రవరి మొదటి లేదా రెండవ వారంలో విస్తృత ప్రాతిపదికగా ప్రముఖ మేధావులు, రచయితలు, కళాకారులు, న్యాయవాద సంఘాలు,మానవ హక్కులుఅన్నిప్రజా సంఘాలు, పౌరహక్కుల సంఘాలతో రాష్ట్ర సదస్సును నిర్వహించి,విస్తృత కార్యాచరణను రూపొందించాలని నిర్ణయించింది. బార్ కౌన్సిల్ సభ్యులు,సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జిఓ-1 రద్దు అయ్యేవరకు పోరాటం ఆపేది లేదన్నారు.

ఈ సమావేశంలో పౌరహక్కుల సంఘ రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి సురేష్ కుమార్,బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం కార్యదర్శి వి.శ్రీనివాసరావు, టిడిపి నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, జనసేన నాయకులు పోతినమహేష్,జైభీం భారత్ పార్టీనాయకులు జడ శ్రవణ కుమార్, మాజీ మంత్రి రైతు నాయకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కె.పొలారి, ఎంసిపి(ఎం) నాయకులు సయ్యద్ సలీం, ఏఐటియుసి రాష్ట్ర నాయకులు ఓబులేసు,సిఐటియు నాయకులు నాగేశ్వరరావు,యువజన విద్యార్థి దళిత సంఘాల నాయకులు కెపిఎస్ మాల్యాద్రి,జమైతీ ఇస్లాం నాయకులు,తదితరులు పాల్గొని ప్రసంగించారు. జిఓ-1 రద్దయ్యే వరకు పోరాటం చేస్తామని ప్రకటించారు.

## మైదుకూరు మున్సిపాలిటీకి 42.66 కోట్ల నిధులు

**రాజంపేట అర్బన్, జనవరి 8 ప్రభాతవార్త :** మైదుకూరు నియోజకవర్గానికి నిధులు పోటెత్తుతున్నాయి. ప్రధానంగా మున్సిపాలిటికి భారీగా నిధులు మంజూరవుతున్నాయి. మరోవైపు ఇతర పథకాల ద్వారా కూడ నిధులు మంజూరు అవుతున్నాయి. మైదుకూరు మున్సిపాలిటిలో తారురోడ్లు నిర్మించేందుకు 19.10 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. ఈ మేరకు మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అనంతపురం ఎస్‌ఇ టెండర్లను కూడ ఆహ్వానించారు. ఈనెల 24నాటికి టెండర్ల ప్రక్రియ కూడ పూర్తి కానుంది. దీంతో మున్సిపాలిటిలో రోడ్ల సమస్య దాదాపు తీరనుంది.

అలాగే మున్సిపాలిటి పరిధిలో ప్రధాన వరదనీటి కాలువలు నిర్మించేందుకు కూడ మున్సిపల్ పట్టణాభివృద్ధిశాఖ నిర్ణయించింది. 15.70 కోట్ల వ్యయంతో మున్సిపాలిటి పరిధిలో వరదనీటి కాలువలను నిర్మిస్తారు. ఎంత వర్షం వచ్చినా సమస్య లేకుండా పట్టణంలోకి వరదనీరు రాకుండా పోతుంది. ఫలితంగా ప్రజలకు అటు డ్రైనేజి ఇటు భారీవర్షాలు పడినప్పుడు సమస్య లేకుండా పోతుంది. ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ దాదాపు పూర్తయ్యింది. మరోవైపు మైదుకూరు మండలం ముదిరెడ్డిపల్లె, తిప్పిరెడ్డిపల్లె చెరువులకు తెలుగుగంగ ప్రధాన కాలువ నుంచి నీఇని మళ్లించేందుకు ఎత్తిపోతల పథకాలు మంజూరయ్యాయి. ముదిరెడ్డిపల్లె చెరువుకు 12.50 ఎంసిఎఫ్‌టి నిధులను తెలుగు గంగ ప్రధాన కాలువ నుంచి నీటిని ఎత్తిపోస్తారు. అలాగే తిప్పిరెడ్డిపల్లె(గోడేరు చెరువు)కు 23.210 ఎంసిఎఫ్‌టి నీటిని నింపేందుకు తెలుగుగంగ ప్రధాన కాలువ నుంచి నీటిని ఎత్తిపోస్తారు. ఈ రెండు చెరువులకు ఎత్తిపోతల పథకాల కోసం 5.86 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు జల వనరులశాఖ టెండర్లను కూడ ఆహ్వానించింది. 2, 3 రోజుల్లో టెండర్ల ప్రక్రియ కూడ జలవనరుల శాఖ పూర్తి చేయనుంది.

## జిల్లా స్థాయిలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ వ్యవస్థ


**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** క్రిమినల్ కేసుల్లో అవసరమైన వారికి ఉచిత న్యాయ సాయం అందించేందుకు జిల్లా స్థాయిలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. న్యాయసేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ వివిధ రూపాల్లో ఇప్పటికే సేవలు అందిస్తోంది.

అనేక కేసులు సునాయాసంగా పరిష్కారమయ్యే దిశలో వ్యవహరిస్తున్నా లోక్‌అదాలత్( ప్రజాన్యాయ పీఠాలు) న్యాయసేవాధికార సంస్థ మార్గదర్శనంలో పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే జిల్లా స్థాయిలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ వ్యవస్థ అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ప్రస్తుతానికి ఈ వ్యవస్థ చిత్తూరు. కర్నూలు, కడప, గుంటూరు, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి, విశాఖల్లో ప్రారంభమయ్యాయి. హైకోర్టు న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వాహక చైర్మన్ సి.ప్రవీణ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ వ్యవస్థను ప్రారంభించారు.

న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఎం.బబిత, జిల్లాల న్యాయసేవాధికార సంస్థల చైర్‌పర్సనులు (పీడీజె), కార్యదర్శులు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. త్వరలోలీగల్ ఎయిడ్ డిఫెన్స్ వ్యవస్థ కృష్ణా, నెల్లూరు, అనంతపురం జిల్లాల్లోను అందుబాటులోకి రానున్నది, న్యాయసేవలను పొందాలనుకుంటున్న వారు జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయసేవాధికార సంస్థలను సంప్రదించాలని సభ్య కార్యదర్శి బబిత సూచించారు.

## చంద్రబాబు కోసమే జనసేన పార్టీ పుట్టింది

### మంత్రి అంబటి రాంబాబు



**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు,పవన్ వ్యవహారంలో ముసుగులో గుద్దులాటలు అనవసరమని మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. చంద్రబాబు కోసమే జనసేన పార్టీ పుట్టిందని,దీంతో మరో ఆలోచనకు తావులేదన్నారు. ఇప్పటికే ఒక సారి రెండు పార్టీల పుట్టి మునిగిందన్నారు. బాబు,పవన్ బేటీ కావడం పెద్ద ఆశ్చర్యకర పరిణామం కానేదన్నారు. హైదారాబాద్‌లో చంద్రబాబు ఇంటికి పవన్ వెళ్లడంపై అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ ప్యాకేజీ తీసుకుని చంద్రబాబును పవన్ కల్యాణ్ భుజాన మెస్తారని ముఖ్యమంత్రి మూడేళ్ల కితమే చెప్పారన్నారు. వాళ్ళిద్దరు ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి కాదు, టిడిపి పరిరక్షణ కోసం చర్చించుకున్నారని అంబటి తీవ్రంగా మండిపడ్డారు. పవన్ కల్యాణ్ కృషికి చంద్రబాబు ఎంత ఇవ్వాలి అనేది చర్చించుకున్నారని విమర్శించారు. ఈ ఏపిసోడ్‌లో ఆశ్చర్య పోవాల్సింది భారతీయ జనతాపార్టీ మాత్రమేనన్నారు. పవన్ సిఎం అవుతాడని నమ్మే అమాయకులు కుడా ఆశ్చర్యపోవాలన్నారు. కందుకూరు, గుంటూరు ఘటనలు ప్రభుత్వం కుట్ర అంటూ చంద్రబాబు డ్రామాలో జీవిస్తున్నాడన్నారు. అతను మీటింగ్ పెట్టి అమాయకుల ఊసురు తీసింది లోకమంతా చూసిందన్నారు. ఆయన కట్టు కథలు అల్లుతున్నాడన్నారు. ఇంత చేసిన పెద్ద మనిషి భద్రతా చర్యలు రీత్యా కుప్పంలో పోలీసులు వస్తే చంద్రబాబు ఎందుకు ఊగిపోయాడని ప్రశ్నించారు. చంద్రబాబు అక్కడ ఎంతమందిని పొట్టన పెట్టుకోవాలని ప్లాన్ చేసాడోనని అనుమానం వ్యక్తం చేసారు. ఒక వైపు బిజెపితో పొత్తులో ఉండి చంద్రబాబును ప్రేమించడానికి సిగ్గు ఉందా? అని ప్రశ్నించారు. దేశంలోనే అనైతిక రాజకీయ నాయకుడ పవన్ కల్యాణ్ అన్నారు. కలసిరండి. కలిసికట్టుగా రండి టిడిపి, జనసేన పార్టీలను బంగాళా ఖాతంలో పడేసేందుకు జగన్ సిద్ధంగా ఉన్నాడన్నారు. గతంలో చిరంజీవి పార్టీ పట్టి కాంగ్రెస్‌లో కలిపేసాడన్నారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ టిడిపీలో జనసేనను కలపడానికి సిద్ధంగా ఉన్నాడన్నారు. పవన్ మాదిరిగా అతని అన్న చిరంజీవి నాటకాలాడలేదన్నారు. చంద్రబాబు తన గోయ్యితానే తవ్వుకుంటున్నాడన్నారు.

వార్త

గొడ్డలిచే నరికిన చెట్టు చిగురిస్తుంది.
కానీ మాటలచేత చెడిన పని మాత్రం
చక్కబడదు.

-విదురనీతి

# సంక్షోభంతో పాకిస్థాన్ సతమతం

పాగు దేశంపై ఎప్పుడూ విమర్శలతో విరుచుకుపడుతూ తరచూ చొరబాట్లు, ఉగ్రవాదం పెంచిపోషిస్తున్న దాయాదికి ఇపుడు అంతర్గత సంక్షోభం పెరిగిపోయింది. కనీ వినీ ఎరుగని రీతిలో ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్నది. నిన్నమొన్నటివరకూ గల్ఫ్ దేశాల కూటమిలోని సంపన్న దేశం ఆపన్నహస్తం ఇచ్చినా అదికూడా సరిపోవడంలేదు. సరికదా ఆ సాయం కూడా నిలిచిపోయింది. చివరకు ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజి వస్తుందన్న ఏకైక ఆశతో కొట్టుమిట్టాడుతోంది. ద్వీపకల్పదేశం శ్రీలంక తరహాలోనే ఇపుడు భారత్‌కు పొరుగుననే ఉన్న పాకిస్థాన్ కనీవినీ ఎరుగని రీతిలో ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్నది. అందిన చోటల్లా అప్పులకోసం ఎగబడుతోంది. విదేశీ కరెన్సీ రిజర్వులు అడుగంటిపోయాయి. ద్రవ్యోల్బణం చుక్కలనంటుతున్నట్లు పెరుగుతోంది. రాజకీయంగా అనిశ్చితి. జిడిపి వృద్ధిలో మందగమనం ఇలా అన్నీ ఒకదానివెంట ఒకటిగా ఇపుడు షాబాజ్‌షరీఫ్ కూటమి ప్రభుత్వానికి గడ్డుపరిస్థితులు తెచ్చిపెట్టాయి. విద్యుత్ ఉత్పత్తి లేకపోవడంవల్ల ఇంధన ఆదాకోసం షాపింగ్ మాల్స్, మార్కెట్లను రాత్రి ఎనిమిదిన్నరగంటలకల్లా మూసివేయాలని ప్రభుత్వం ఆదేశాలలిచ్చింది. రెస్టారెంట్లను రాత్రిపూట పది గంటలకల్లా మూసివేయకపోతే ఇంధన కొరత మరింత తీవ్రతరం అవుతుందని హెచ్చరికలు జారీచేసింది. పాకిస్థాన్‌లో ఇపుడు నిత్యావసర వస్తువులు నూనె, చక్కెర, నెయ్యికి కొరత పెరిగింది. మరోపక్క గోధుమ, అట్టా వంటి వాటి ధరలు పెరిగిపోయాయి. 15 కిలోల పిండిబస్తా ఒక్కొక్కటి రూ. 2050కి పెరిగింది. రెండువారాల్లోనే మూడువందల రూపాయలు పెరిగింది. అలాగే ప్రభుత్వం కూడా చక్కెర, నెయ్యి ధరలను 25శాతం నుంచి 62 శాతానికి పెంచింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని యుటిలిటీస్టోర్స్ కార్పొరేషన్ ద్వారానే వీటిని విక్రయిస్తోంది. ఎక్కువగా ఇంధన వనరుల దిగుమతులపైనే పాకిస్థాన్ ఆధారపడుతోంది. కేవలం ప్రస్తుత ప్రభుత్వమే కాకుండా పాకిస్థాన్‌లో ఏ ప్రభుత్వం అయినా ఎక్కువ దిగుమతులపైనే ఆధారపడుతూ వస్తున్నాయి. దీనితో ఇంధన దిగుమతులకు ఖర్చు పెరుగుతుండటంతో ఇపుడు ఆదా చేయాలని నిర్ణయించాయి. ఇంధన వినియోగం 30శాతం తగ్గించాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల పాకిస్థాన్ ఖజానాకు 274 మిలియన్ డాలర్లు ఆదా అవుతాయని కూడా లెక్కలు చెపుతోంది. దిగుమతుల చెల్లింపులన్నీ డాలర్లలోనే చేయాల్సిరావడంతో విదేశీ కరెన్సీ ఖజానా రానురాను చిన్నబోతోంది. కరెన్సీ నిల్వలు 11.7 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థతో ఉన్న విభేదాలు కారణంగా రావాల్సిన నిధులు కూడా అందుబాటులోకి రాలేదు. 1.1 బిలియన్ డాలర్ల బెయిలౌట్ ప్యాకేజి కూడా ఆగిపోయింది. 2019లో పాకిస్థాన్ ఐఎంఎఫ్ నుంచి ఆరుబిలియన్ డాలర్ల బెయిల్ ఔట్ ప్యాకేజిని సాధించుకుంది. ఇప్పటివరకూ 3.9 బిలియన్ డాలర్లు అందించింది. మిగిలిన మొత్తం విడతల వారీగా రావాల్సి ఉంది. ఐఎంఎఫ్ సమీక్ష జాప్యం కారణంగా గత ఏడాది సెప్టెంబరు నుంచి ఆ నిధులు కూడా అందడంలేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే గత ఏడాది ప్రకృతి వైపరీత్యాలు కన్నెర్ర చేసాయి. వరదలు ఆ దేశాన్ని చుట్టుముట్టాయి. సుమారు 3.3కోట్ల జనాభా ప్రకృతి విలయ తాండవానికి అతలాకుతలం అయింది. 30 బిలియన్ డాలర్లమేర నష్టం వాటిల్లింది. ఎగుమతులు క్షీణించడంతో దేశ వాణిజ్యలోటు 2.8 బిలియన్ డాలర్లుగా ఉంది. 16 శాతం క్షీణించి 2.3 బిలియన్ డాలర్లకే ఎగుమతులు పరిమితం అయ్యాయి. ద్రవ్యోల్బణం పెరగడం, వాణిజ్య లోటు పెరుగుతుండటంతో పాకిస్థానీ రూపాయి కూడా గత ఏడాది 30శాతం క్షీణించింది. ఈ జూన్ నాటికి పాక్‌కు 30 బిలియన్ డాలర్ల నిధులు అందని పక్షంలో మరింత సంక్షోభం ఎదురవుతుందని అంచనా. రుణాలపై చెల్లింపుల గడువు కూడా సమీపిస్తోంది. పాకిస్థాన్‌కు మొత్తం రుణాలు 130.433 బిలియన్ డాలర్లవరకూ ఉన్నాయి. ఇప్పటికిప్పుడు 13 బిలియన్ డాలర్లు నిధుల సాయం అందకపోతే పాకిస్థాన్ మరింతగా ఆర్థికసంక్షోభంలోకి నెట్టివేయబడుతుందని చెప్పకతప్పదు. ఆపన్న హస్తం ఇస్తామని బిలియన్లకొద్దీ డాలర్లు ఆర్థికసాయం, రుణాల రూపంలో అందించిన చైనా చివరకు ముక్కుపిండి వసూలు చేస్తోంది. అంతేకాకుండా గ్వదర్ ఓడరేవు అభి వృద్ధిపేరిట ఒకసారి, చైనా పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ పేరిట మరోసారి ఇలా పాకిస్థాన్‌ను తనకు ఇష్టమొచ్చిన రీతిలో వాడుకుని వదిలేస్తోంది. వాటన్నింటినీ సుదీర్ఘ కాలం లీజుకు తీసుకోవడం ఆపై తమకు ధారాదత్తం చేసుకునే దిశగా డ్రాగన్ సాగుతోంది. గత ప్రభుత్వ అనాలోచిత కార్యాచరణ కూడా ఇందుకు కొంత కారణం అయిందని ప్రస్తుత పాలకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడమే కానీ పరిస్థితులు గట్టెక్కే కార్యాచరణను అన్వేషించడం లేదు. పెట్రోలు డీజిల్ ధరలు కూడా పెరిగిపోయాయి. వంటగ్యాస్ నిత్యం సమస్యగానే మారుతోంది. సామాన్యులు వాడుకునే నిత్యావసరాల నిల్వలు కూడా లేకపోవడంతో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ పరిస్థితుల్లో గల్ఫ్‌సహకార మండలితోపాటు, ఒపిసి సంపన్న దేశాలు ఇతోధికంగా సాయం చేయకపోతే పాకిస్థాన్ దివాలా అంచున మరికొంతకాలం కొనసాగక తప్పదు. ప్రస్తుత పాలకులు రాజకీయ అనిశ్చితిని ఎదుర్కొంటూనే ఇపుడు ఆర్థికసంక్షోభం నుంచి దేశాన్నిబయటపడేయాల్సిన కీలక బాధ్యతలతో సతమతం అవుతున్నారు. వనరుల సమీకరణ, పెట్టుబడుల సమీకరణలతో కొంతవరకైనా బయటపడేందుకు తాపత్రయపడుతున్న దాయాదికి ఇపుడు ముందున్న అతి పెద్ద సమస్య ఆర్థిక సంక్షోభమేనని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు.

మానవునికి తెలిసిన ప్రతి ప్రాచీనమైన దివ్యౌషధం ఊరట కలిగించే మాటలు నేర్పుగా చెప్పడమే.



లూయిస్ నైజర్

ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులోనుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### ఉక్కు పరిరక్షణ కోసం ఐక్యపోరాటం

**విశాఖస్టీల్** ప్లాంట్ అమ్మకానికిదాదాపుగా రంగం సిద్ధమైందన్న మీడియా వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎందరో త్యాగధనుల పోరాటఫలమైన విశాఖ ఉక్కుపరిశ్రమ ఆంధ్రులందరికీ గర్వకారణమన్నది నిర్వివాదాంశం. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పించిన ఈ పరిశ్రమ దేశ ఆర్థిక ప్రగతిలో మంచి పాత్ర పోషించింది. గత మూడేళ్లుగా సొంత గనులు లేకపోయినా, అద్భుతమైన లాభాలతోపాటు ఆల్‌టైం రికార్డుస్థాయిలో ఉత్పాదకత సాధించిన విశాఖఉక్కును ప్రైవేట్ పరం చేయబూనడం ఆందోళనకరం. ఈపరిశ్రమలను కాపాడుకునేందుకు మన ప్రభుత్వం గాని, విపక్షాలు గాని ఎటువంటి చిత్తశుద్ధితో ప్రయత్నంచేయడంలేదు. తూతుమంత్రం చందాన్న పత్రికాప్రకటనలు చేయడమేకాని పార్టీలన్నీ ఏక తాటిపై నిలిచి సమైక్యంగా కేంద్రప్రభుత్వంపై ఇప్పటివరకు ఒత్తిడి తీసుకురాలేదు. రాజకీయపార్టీల అనైక్యతే స్టీల్‌ప్లాంటుకు శాపంగా మారింది. పైగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని విశాఖస్టీల్ ప్లాంట్ భూముల్లో నాలుగువేల ఎకరాలు ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేసినట్లు వార్తలు వస్తున్నాయి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### సమాచార గోప్యత పాటించాలి

**ఆధార్‌కార్డు** వినియోగంపై, డేటా గోప్యతపై తొలి నాటి నుండి ఎన్నో సందేహాలు, భయాందోళనలు వ్యక్తమవుతున్నా వాటిని కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొట్టివేస్తూ వచ్చింది. కిందటి సంవత్సరం డేటా వివిధ సంస్థలకు చేరడంపై సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌లో ఆధార్ సర్వర్‌లో సమాచారం, అత్యంత గోప్యంగా ఉంటుందని, దుర్వినియోగం కావడానికి ఎటువంటి అవకాశమే లేదని అఫిడవిట్‌లో కూడా పేర్కొంది. ఒకపక్క ఆధార్ ఏమాత్రం తప్పనిసరి కాదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా పేర్కొన్నా, ఆచరణలో మాత్రం ఆధార్ నెంబరు లేనిదే రోజుగడవని పరిస్థితిని ప్రభుత్వాలు తీసుకువచ్చాయి.

-ఎన్.మురళీకృష్ణ, విజయవాడ

### ఆహార భద్రతపై నిర్లక్ష్యం

**ఇటీవలే** భారత్ ప్రపంచంలో అయిదవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఐక్యరాజ్యసమితి సెప్టెంబరులో విడుదల చేసిన ప్రపంచ ఆహారభద్రతా సూచీలో 113 దేశాల పట్టికలో 71వస్థానంలో, ప్రపంచఆకలి సూచీలో101వ స్థానంలో నిలిచి బోలెడంత అప్రతిష్ట మూటకట్టుకుంది. ఆహార భద్రతపై మన ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్య, నిర్లిప్తపూరిత వైఖరికి ఈ ర్యాంకులే నిదర్శనంగా భావించవచ్చు.

-కె.సతీష్ రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సంక్రాంతికి రెండు రోజులే సెలవులా!

**పాఠశాలలకు** తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్రాంతి సెలవులు ఆశ్చర్యం కలిగించాయి. ఈ నెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు సెలవులు అంటే 14,15,16 భోగి, సంక్రాంతి, కనుమ పండుగలే ఉన్నాయి. పైగా ఈ మూడు రోజుల్లో రెండవ శనివారం, ఆదివారం వచ్చాయి. 13,17 తేదీలు మినహాయిస్తే 18వ తేదీ బదులు పునఃప్రారంభం అంటే ఈ సంవత్సరం సంక్రాంతికి రెండు రోజులే సెలవులిచ్చినట్లయింది. హిందూ పండగలపై కెసిఆర్ సర్కార్ కావాలనే వివక్ష చూపుతున్నట్టుగా అనిపిస్తుంది. గతంలో ఏ ప్రభుత్వం కూడా సంక్రాంతికి ఇంత తక్కువ సెలవులు ఇచ్చినా దాఖలా లేదు. కావున సెలవులపై ప్రభుత్వం పునరాలోచన చేసి 21వ తేదీ వరకు సెలవుల్ని పొడగించాలి.

-పసునూరి శ్రీనివాస్, జగిత్యాలజిల్లా

### సైరన్ మార్చాలి

**ఆంధ్రప్రదేశ్** ప్రభుత్వం ప్రతినెలా ఇంటివద్దకే రేషన్ సరుకులు సరఫరా చేసే వాహనాల సైరన్‌ను మార్చాలి. ఈ వాహనాలు ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు వినిపించే సైరన్ ప్రజలను బెంబేలు చేసే విధంగా ఉంటుంది. ఎందుకంటే వాహనాల సైరన్ శబ్దం పెద్దగా ఉంటూ పోలీసు, అంబులెన్స్ వాహనాల సైరన్ శబ్దం ఒకేలా ఉండడం గమనార్హం. కావున ప్రభుత్వం రేషన్‌సరుకులు సరఫరా చేసే వాహనాల సైరన్‌ను మార్చాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

### ప్రభుత్వ బడులకు సౌరవిద్యుత్

**తెలంగాణలో** మన ఊరు-మనబడి అభివృద్ధి పనులు చేపట్టిన పాఠశాలల్లోసౌరవిద్యుత్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. పాఠశాల గదులపై సౌర ఫలకలు ఏర్పాటు చేసి రెండు కిలో వాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్‌ను ఉత్పత్తి చేయనున్నారు. పాఠశాలల్లో విద్యుత్ నిర్వహణ భారాన్ని తగ్గించేందుకు ఈ చర్య ఎంతగానో ఉపయోగపడుతుంది. పాఠశాలల నిర్వహణకు విడుదలవుతున్న నిధుల్లో అధికభాగం విద్యుత్ బిల్లుల చెల్లింపుకే సరిపోతున్నాయి. ఈవిధానంలో పాఠశాలలకు నిరంతరం విద్యుత్ సరఫరా అందనుంది. విద్యుత్ కోతల భయం ఉండదు. నెట్ మీటరింగ్ విధానం ద్వారా మిగులు విద్యుత్‌ను గ్రిడ్ ద్వారా విక్రయించుకునే అవకాశం కూడా ఉంది. విద్యాశాఖ, ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఈ ఏర్పాట్లు చేస్తున్నాయి. ఏపిలోని పాఠశాలల్లో కూడా సౌర విద్యుత్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నీటి కాలుష్యంతో మృత్యుఘంటికలు

*ప్రతీ కుటుంబం సరాసరి ప్రతి సంవత్సరం సుమారు 3,615రూపాయలు ఈనీటి సంబంధించిన అనారోగ్యాలకు ఖర్చు చేస్తున్నారు. 3 నుంచి 5 పనిదినాలు కోల్పోవడం జరుగుతుంది. ముఖ్యంగా మనదేశంలో పారిశ్రామిక రంగాలు ఎక్కువగా ఉన్న 16 రాష్ట్రాల్లో ఈ నీటికాలుష్యం దీనివల్ల వచ్చే సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయి. కావున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జలవనరుల శాఖ, పరిపాలన, పట్టణా భివృద్ధిశాఖ నీటికాలుష్యంపై ప్రత్యేక శ్రద్ధవహించాలి. అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దేశ ప్రజలకు స్వచ్ఛమైన పరిశుభ్రమైన నీరు అందివ్వాలి. అదే సమయంలో నీటిని వృధా చేయరాదు అనిప్రజలందరూ గ్రహించాలి. సమస్త ప్రాణకోటికి నీరే ఆధారం అని గ్రహించాలి. భవిష్యత్తు తరాలకు ఆహారం భద్రతతోపాటు మంచినీరు అందించాలి అని అందరూ భావించాలి.*



ఐ.ప్రసాదరావు

ప్రపంచాన్ని వెంటాడుతున్న అతి ముఖ్యమైన సమస్యలు వాయు, నీటి కాలుష్యాలు. వీటివల్ల సమస్త ప్రజానీకం, జంతుజాలం ప్రమాదం అంచున నిలబడి ఉన్నాయి. ముఖ్యంగా నీటి కాలుష్యం సమస్త నీటి వనరులైన నదులు, కాల్వలు, చెరువులు బావులు వంటి వాటిని మురికి కుపాలుగా మారుస్తూ కనీసం కడుపునిండా మంచినీరు తాగడానికి కూడా దిక్కులేని పరిస్థితిలోకి ప్రజలను నెట్టివేస్తుంది. మానవుని ఆరోగ్యాన్ని ధ్వంసం చేయడమేకాకుండా, ఆర్థికంగా తీవ్రమైన నష్టం కలుగచేస్తుంది. కాప్ 27, ప్యారిస్ ఒప్పందాలు ఎన్ని తీర్మానాలు చేసినా, ఆచరణలో విఫలం అవుతున్నారు. ఆరోగ్య భద్రత మంచి నీరు లభ్యతపై ఆధారపడి ఉందని మరువరాదు. భారతదేశంలో 1974లో చేసిన నీటి భద్రత, కాలుష్య నియంత్రణ చట్టం, వాటర్‌సెస్ చట్టం 1977, పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ఉన్నా నేటికీ అనుకున్నంత ప్రయోజనాలు చేకూరలేదు. ఈ చట్టాల ద్వారా నీటిని కలుషితం చేసే వారిపై కఠిన నిర్ణయాలు, జరిమానాలు విధించే అవకాశం ఉన్నా అనుకున్నంతగా పగడ్బందీగా అమలు జరగడంలేదు అనేది నిర్వివాదాంశం. గంగానది పరిశుభ్రత కోసం ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారో, ఎంత ప్రయోజనం ఒనగూరుతుందో ప్రత్యక్షంగా మనం చూస్తూనే ఉన్నాం. నీటి కాలుష్యానికి ప్రధానకారణాలు మున్సిపల్ సేవేజ్, గృహ, గనుల, పారిశ్రామిక వ్యర్థాలు. మున్సిపల్, గృహ వ్యర్థాలు సక్రమంగా మేనేజ్‌మెంట్ చేయడంలో నేటికీ మన వ్యవస్థలు చాలా వెనుకబడి ఉన్నాయి. నేడు అందుబాటులో ఉన్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఈ వ్యర్థాల ద్వారా విద్యుత్, రీసైక్లింగ్ వస్తువులు తయారు చేసి ప్రయోజనం పొందవచ్చు. ఆ విధంగా ఆలోచన చేయాలి. ఇటీవల కాలంలో పొడి చెత్త, తడి చెత్త వేర్వేరుగా సేకరిస్తున్నారు. ఆహ్వానించదగ్గ పరిణామం. కొన్ని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతన టెక్నాలజీ ద్వారా ఈ వ్యర్థాలను సక్రమంగా వినియోగించుకోవాలని నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా ప్రజల్లో అవగాహన కల్పించాలి. దేశవ్యాప్తంగా ప్రతీరోజూ 1,47,613 మిలియన్ల టన్నుల వ్యర్థాలు వస్తూంటే, వీటిలో కేవలం30శాతం మాత్రమే ఒక క్రమపద్ధతిలో డిస్పోజ్ చేస్తున్నాం అని సాక్షాత్తు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ అధికారులు తెలుపుట గమనార్హం. ప్రతీరోజూ 72,368 మిలియన్ల లీటర్లు వ్యర్థ నీరు బయటకు వస్తుంటే, వీటిలో కేవలం 20,235 మిలియన్ల నీరునే సద్వినియోగం చేసుకొనుట జరుగుతుంది. 40వేల మిలియన్ల లీటర్ల మురికి నీటిలో కేవలం 20 శాతం శుభ్రత చేయగలుగుతూ మిగిలిన 80శాతం నీటిని వృధాగా విడిచిపెట్టడం జరుగుతుంది. సుమారు 39శాతం భారత జనాభా పట్టణ ప్రాంతాల్లో నివసిస్తూ ప్రతీరోజూ 1,43,449 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు విడుస్తున్నారు. వీటి సద్వినియోగంపై ప్రత్యేక శ్రద్ధవహించాలి. మైనింగ్ వలన కూడా జలవనరులు కలుషితం అవుతున్నాయి. ముగ్గురాయి, పెట్రోల్, బొగ్గు వంటి తవ్వకాల ద్వారా ఉప్పునీరు వ్యాప్తి చెందుతుంది. జలవనరులు కలుషితం వలన దీనిలోని మత్స్యసంపద కోల్పోవడం జరుగుతుంది. హైడ్రాలిక్ మైనింగ్, డ్రెడ్జింగ్ వలన నదులు, నీటి వనరులు కలుషితం అవుతున్నాయి. ఇక పారిశ్రామికవ్యర్థాల వలన పంటలు, ఆహారం,



పండ్లు, కూరగాయలు అన్నీ కలుషితం అవుతున్నాయి. తోలు పరిశ్రమ వ్యర్థాలు, పెట్రోలియం రిఫైనింగ్ చేసేటప్పుడు వచ్చే వ్యర్థాలు,ఐరన్ అండ్ స్టీల్‌ప్లాంట్, నాన్ ఫెర్రస్ మెటల్స్, రబ్బరు, పేపర్, మాంసం వ్యర్థాలు ద్వారా నీరు కలుషితం అవుతున్నాయి. స్వచ్ఛమైన నీటికి ఉండే రంగు, రుచి కోల్పోవడం జరుగుతుంది. ముఖ్యంగా పారిశ్రామికవ్యర్థాలు కెమికల్స్,మెటల్స్,సీసం, మెర్క్యూరీ, కాడ్మియం జింక్‌వంటి వాటి ద్వారా మానవుని ఆరోగ్యం క్షీణించడంతోపాటు పర్యావరణకాలుష్యం పెరుగుతుంది.వ్యవసాయ భూముల్లో కూడా ఈ కలుషితమైన నీరు ప్రవహిస్తోంది. దీంతో పంట దిగుబడి, క్వాలిటీ పాడు అవుతున్నది. ప్రతీ సంవత్సరం 1200 మిలియన్ల విలువ చేసే మత్స్య సంపద కోల్పోవడం జరుగుతుంది.అంతేకాకుండా ఒక్క 2020లోనే 500మిలియన్ల విలువ చేసే బ్రిడ్జిలు, పైప్‌లైన్లు, బ్యారేజ్లు వివిధ నిర్మాణాలు ఈ నీటి కాలుష్యం వలన ధ్వంసం అయ్యాయి అని నివేదికలు చెబుతున్నాయి. ఈ నీటి కాలుష్యం వలన నీటి సంబంధించిన వ్యాధులు, టైఫాయిడ్ వంటిరోగాలు బారిన ప్రజలుపడుతున్నారు. ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా,లాటిన్ అమెరికా దేశాల్లో ఈ నీటికాలుష్యం వలన అనేకమంది అనారోగ్యాలకు గురవుతున్నారు అని తెలుస్తోంది. ఈ జబ్బులు నివారణకై సుమారు 530 బిలియన్ల అమెరికన్ డాలర్లు ఖర్చు చేస్తున్నారు. మనభారతదేశంలో సుమారు ప్రతీ సంవత్సరం 20లక్షల మంది కలుషితమైన నీరు తాగుతూ, కలరా, డయేరియా వంటి వ్యాధులకు బలవుతున్నారు. సరాసరి 38 లక్షల మంది ఈ నీటికి సంబంధించిన అనారోగ్యాలకు గురవుతుండగా వీరిలో 1.5మిలియన్ల చిన్నారులు మృత్యువాతపడుతున్నారు.చాలా బాధాకరం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తి చేసుకొని ఆజాదికా అమృతోత్సవం అని ఘనంగా సంవత్సరం పొడవునా పెద్దఎత్తున పండుగలు జరుపుకున్నా, కనీసం అందరికి మూడుపూటలా తిండి ఎలా ఉన్నా, కనీసం తాగేందుకు నీళ్లు ఇవ్వ లేకపోవుట దేనికిసంకేతం? అభివృద్ధి అంటే కొన్నిసంఖ్యలకు, కాగితాలకే పరిమితం కాకుండా, వాస్తవంగా ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం,నీరు వంటివి అందరికీ అందించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేయాలి. 2010లోనే రాజీవ్ గాంధీ జాతీయ డ్రింకింగ్ వాటర్ మిషన్' సర్వేప్రకారం దేశంలో సుమారు కొన్ని మిలియన్ల ఆవాసాలు పరిశుభ్రమైన నీరులేని ప్రాంతాలుగా గుర్తించారు. ప్రస్తుతం ఆధునీకరణ, అభివృద్ధి పేరుతో అడవులు నరికివేత, అక్రమ మైనింగ్, పారిశ్రామిక వ్యర్థాలు వలన ఇంకా ఎన్నో నూతన ఆవాసాలు పరిశుభ్రమైన నీరులేకుండా తయారవుతున్నాయో అంతు చిక్కని పరిస్థితి. ప్రతీసంవత్సరం భారత్‌లో సుమారు 40 మిలియన్ల జనాభా నీటిసంబంధిత అనారోగ్యాలైన డయేరియా,కలరా, హైపటైటిస్, చర్మవ్యాధులు, కేన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులకు గురవుతున్నారు. మూడు నుంచి ఐదు మిలియన్ల జనాభా కేవలం డయేరియాతో మృత్యువాతపడుతున్నారు. అంతేకాకుండా, దేశ జిడిపిలో సుమారుఐదుశాతం సమాన నిధులు తమ సొంత జేబులో నుంచి ఈ నీటి సంబంధించిన అనారోగ్యాలకు దేశ ప్రజలు ఖర్చు చేస్తున్నారు అని బ్రాన్డన్ అండ్ హోమన్ సర్వే తెలిపింది. ప్రతీ కుటుంబం సరాసరి ప్రతి సంవత్సరం సుమారు 3,615రూపాయలు ఈనీటి సంబంధించిన అనారోగ్యాలకు ఖర్చు చేస్తున్నారు. 3 నుంచి 5పనిదినాలు కోల్పోవడం జరుగుతుంది. ముఖ్యంగా మనదేశంలో పారిశ్రామిక రంగాలు ఎక్కువగా ఉన్న 16 రాష్ట్రాల్లో ఈ నీటికాలుష్యం దీనివల్ల వచ్చే సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయి. కావున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జలవనరుల శాఖ, పరిపాలన, పట్టణా భివృద్ధిశాఖ నీటికాలుష్యంపై ప్రత్యేక శ్రద్ధవహించాలి. అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దేశ ప్రజలకు స్వచ్ఛమైన పరిశుభ్రమైన నీరు అందివ్వాలి. అదే సమయంలో నీటిని వృధా చేయరాదు అని ప్రజలందరూ గ్రహించాలి. సమస్త ప్రాణకోటికి నీరే ఆధారం అని గ్రహించాలి. భవిష్యత్తు తరాలకు ఆహారం భద్రతతోపాటు మంచినీరు అందించాలి అని అందరూ భావించాలి, ఆచరించాలి. ●

# కనుమరుగవుతున్న కుల వృత్తులు



కోట దామోదర్

మానవ నాగరికత పరిణామ క్రమంలో ఎన్నో అద్భుతాలను సృష్టించిన వృత్తి కుమ్మరి వృత్తి. మట్టితో మహత్తర ప్రయోగాలు చేసి మట్టి పాత్రలకు జీవం పోసింది కుమ్మరి. మనిషి పుట్టుక, చావు, దైవ కార్యాలకు కుండ ఎంత ఉపయోగమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.మానవ జాతికి తొలి పనిముట్టును అందించడమే కాక జీవనానికి అత్యవసర నిత్యావసర వస్తువుగా తీర్చిదిద్దిన ఘనత కుమ్మరిది. పూర్వం మానవుడు మట్టిపాత్రలు మాత్రమే వాడి ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించాడు. మనిషి పుట్టుక, చావు కుండ లేనిదే పూర్తికాదనడంలోఎలాంటి అతిశయోక్తిలేదు. ఇలా మనిషి మనుగడకు మట్టిపాత్రలు ప్రధాన పాత్ర పోషించాయని అనడంలో ఎటువంటి సందేహం లేదు. మట్టిని కుండగా మలచడంలో నేర్పరితనం ఉంటుంది. సాధారణంగా అది అందరికి సాధ్యం కాదు.నాడు పెళ్లిళ్లు, దశ దినకర్మలు, గ్రామాలలో జరుపుకునే బోనాలు, ఉగాది, జాతరలకు కుమ్మరులు తయారు చేసిన కుండలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. అన్నం వండుకోవడానికి, నీళ్లు నిల్వ చేయడానికి, నీళ్లమరగపెట్టడానికి, వస్తువులను భద్రపరచడానికి, కూజాడు, ముంత, దీపపు ప్రమిదలు, కల్లు కుండలు,మట్టి బొమ్మలు, పూల కుండీలు, నీళ్ల బుంగలు, ఇంటి నిర్మాణం కోసం పెంకులను, డబ్బులను దాచుకునేందుకు గళ్ల గురిగిలను, వేసవికాలంలో చల్లని నీటిని అందించే కూజాలను తయారు చేసేవారు. కొంత మంది అనారోగ్యానికి గురైనప్పుడు సైతం కుమ్మరి కుండలనే వినియోగించేవారు. ఎందుకంటే అంటు వ్యాధులవ్యాప్తిని అరికట్టడంలో ఇవి ఎంతో దోహదపడుతుంటాయి. ఇలా మట్టిపాత్రలను అనేక విధాలుగా ఉపయోగించుకునేవారు. అతి సాధారణంగా కనిపించే ఒక కుండ తయారీ వెనుక ఎంతో కష్టం దాగి ఉంటుంది. ముందుగా చెరువుల్లో రేగడి మట్టిని తీసుకొచ్చి అందులో రాళ్లు లేకుండా జల్లెడ పట్టి ఇసుక మాదిరిగా తయారు చేస్తారు. ఎన్ని కుండలు చేయా లనుకున్నారో దానికి ఎంత మట్టికావాలో అంత మట్టి ఒక దగ్గర పోసి అందులో కొన్ని నీళ్లు కలిపి ముద్దలను కుమ్మరి చక్రంపై (సారె)పై చేర్చి పొడుగాటి కర్రతో గిరగిరా రెండు చేతులతో తిప్పుతూ మట్టిని చేతివేళ్లతో నేర్పరితనం రంగరించి కావాల్సిన ఆకృతి వచ్చేవరకు మలిచి దానిని కొలిమిలో ఉంచి కాల్చుతారు. ఎండాకాలంలో వేడి తీవ్రత నుండి ఉపశమనం పొందడానికి కుండలను ఎక్కువగా వాడేవారు. పర్యావరణానికి ముప్పు కలిగించడంతోపాటు సమస్త జీవరాసులపై దుష్ప్రభావం చూపే ప్లాస్టిక్ వస్తువులు విరివిగా మార్కెట్లను ముంచెత్తుతుండడంతో కుమ్మరులు తయారు చేసే మట్టి పాత్రలకు ఆదరణ కరువైంది. కుమ్మరులు ఒకప్పుడు ఊరి చెరువులో నుండి తామే స్వయంగా మట్టితెచ్చుకుని తక్కువ ఖర్చుతో కుండను తయారు చేసినప్ప టికీ అప్పట్లో బాగా గిరాకీ ఉండడంతో లాభసాటిగా ఉండేది. కానీ ఈ రోజుల్లో రోజంతా కష్టపడి కుండలు చేస్తే కనీసం రోజుకు 200 రూపాయలు కూడా గిట్టుబాటు కావడం లేదు. అయినాసరే వృత్తిపై మమకారంతో అమ్ముకుందామంటే గిరాకీ ఉండడం లేదు. బతుకుదెరువు కోసం ఇతర వృత్తులపై ఆధార పడి జీవనం సాగించాల్సిన పరిస్థితులు నెలకొనడంతో వృత్తినే నమ్ముకున్న కుమ్మరి జీవితం నేడు అగమ్యగోచరంగా తయా రైంది. ఎంతో కళానైపుణ్యంతో కూడుకున్న కుమ్మరి వృత్తి ఆదరణ కరవై ఇలా అంతరించిపోవడం అత్యంత బాధాకరమైన విషయం. నేడు ప్లాస్టిక్, స్టీలు, సిల్వర్ వినియోగం విపరీతంగా పెరిగిపోవడంతో కాలచక్రంతో పోటీపడలేక మట్టికుండ కనుమరుగైపోతోంది. ●

# రైతుల ఆదాయం రెట్టింపు అయ్యేదెప్పుడు?



పులిరాజు

రెండువేల ఇరవైరెండు నాటికి భారతదేశ రైతాంగ ఆదాయం రెట్టింపు చేస్తానని స్వయాన భారత ప్రధాని నరేంద్రమోడీ2016 ఫిబ్రవరి 28న ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో జరిగిన రైతు యాత్రలో ప్రకటించారు. 2022 నాటికి స్వతంత్ర వజ్రోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని అనడం చాలా ఆహ్వానించదగిన విషయమే. అయినప్పటికీ ఇప్పటికీ ఇంకా ఆదాయం మాట అటు ఉంచితే రోజు,రోజుకు వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోతుంది. 2014 సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో భాగంగా మహారాష్ట్రలోని యావత్మాల్ జిల్లాలో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో మాట్లాడుతూ ఇప్పటి ప్రధాని మోడీ నాకు కనుక మీరు ప్రధానమంత్రిగా అవకాశం ఇస్తే రైతాంగ సమస్యలపైన వేసిన డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ఆదాయం రెట్టింపు మాట ఏమోగాని 2013 సంవత్సరానికి 2018 సంవత్సరానికి రైతుల అప్పులు రెట్టింపు అయ్యాయి. 2022 సంవత్సరం ముగిసిన 2023వ సంవత్సరంలోకి అడుగుపెట్టాం. దశాబ్దాలు మారుతున్నా రైతుల కన్నీరు మాత్రం ఆగడం లేదు. భారత రైతాంగానికి స్థిరమైన ఆదాయం లేకపోవడం, అప్పుల కోసం వడ్డీ వ్యాపారులపైన ఆధారపడడం, పండిన పంటలకు సరైన మద్దతుధర లేకపోవడం, అప్పులు తీర్చే మార్గం లేక వ్యవసాయమే ఒక శాపంగా మారి దేశవ్యాప్తంగా చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న సంవత్సరం నుండి రైతు ఆత్మహత్యలు 2016 సంవత్సరంలో 11,379 కాగా 2017 సంవత్సరంలో 10,655 మంది,2018 సంవత్సరంలో 10,349 మంది రైతులు, 2019 సంవత్సరంలో 10,281 మంది, 2020 సంవత్సరంలో 10,677మంది, 2021 సంవత్సరంలో 10,881 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎన్‌సిఆర్‌బి వెల్లడించింది. ప్రధాన మంత్రి ప్రకటించిన ఆరు సంవత్సరాలలో 53,873 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.2022 సంవత్సరంలో కూడా దాదాపుగా పదివేల మందికిపైగా ఆత్మహత్య చేసుకుని ఉంటారు. రోజురోజుకు రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉంది.ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంత మంది నాయకులు మారిన ఎక్కడ వేసినగొంగళి అక్కడే అన్న చందంగా రైతాంగ పరిస్థితి ఉంది.నూటికి 62శాతం మంది వ్యవసాయంపై ఆధారపడుతూ ప్రపంచానికి ఆహారాన్ని అందిస్తున్న రైతాంగంపైన అందరికీ చిన్నచూపే. ఎన్నికల సమయంలో మాత్రమే రైతాంగ సమస్యలపైన హామీలు ఇచ్చి ఎన్నికల తర్వాత మరిచిపోయే ప్రభుత్వాలు,పార్టీలు,నాయకులు ఉన్నంతకాలం రైతుల పరిస్థితి ఇలాగే ఉంటుంది. ఆల్ ఇండియా డెబిట్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ సర్వే ఆఫ్ ఇండియా తాజాగా 77వ రౌండ్‌లో భాగంగా 2019 జనవరి



డిసెంబర్ మధ్యకాలంలో తాజా సర్వే నిర్వహించి ఆ వివరాలు దీనికి ముందు పనులు 1972, 1982,1992,2002,2013 తాజాగా 2019లో భారతదేశంలో 30జూన్ 2018 కటఫ్ తేదీగా తీసుకొని 5,940 గ్రామాలలో 69,455 కుటుంబాలను, పట్టణాలలో 47,006 కుటుంబంలో సర్వేచేసి వివరాలను వెల్లడించింది. ఈ సర్వేలో భాగంగా భారతదేశంలో 51.9శాతం రైతు కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్నాయని వెల్లడించింది. 2018నాటికి దేశంలో ఒక్కొక్క రైతు కుటుంబంపైన సగటు అప్పు 74,121 రూపాయలు. 2013లో సగటు రైతు కుటుంబం అప్పు 47వేల రూపాయలు మాత్రమే. రైతుల ఆదాయం నానాటికి దిగజారిపోతుంది.దేశంలో 2.5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులు 72.6శాతం ఉన్నారు. హెక్టారు భూమి ఉన్న రైతు కుటుంబానికి సగటున రోజుకు 224రూపాయల ఆదాయం మాత్రమే వస్తుంది. అంటే నెలకు ఆ కుటుంబానికి సగటు ఆదాయం 6,944 రూపాయలు మాత్రమే. నిజానికి రైతు కుటుంబ ఆదాయం దినసరి కూలీ కంటే తక్కువ గ్రామీణ ప్రాంతాలలో దినసరి 300 నుండి 500 రూపాయల వరకు ఉంటుంది. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సహాయంలో భారీ కోత విధించింది. ప్రధానమంత్రి కిసాన్ సామాన్ నిధి పథకం నుంచి కేవలం కొన్ని నెలల వ్యవధిలోని దాదాపు రెండు కోట్ల మంది రైతులు తొలగించారు. 2022-23వ విడత (ఏప్రిల్, జులై)లో 10,45,59,905 మంది రైతులకు పిఎం కిసాన్ పథకం వర్తిస్తే 12వ విడత (ఆగస్టు, నవంబర్) 8,42,14,408 మంది రైతులకు మాత్రమే పిఎం కిసాన్ వర్తించింది. 2,03,45,497 మంది రైతులు పిఎం కిసాన్ పథకం నుంచి తొలగించబడ్డారు. తొలగింపు ద్వారా కేంద్ర ప్రభుత్వం 5,108 కోట్ల రూపాయలను మిగిలించుకుంటుంది. ప్రధానమంత్రి ప్రకటన తర్వాత కేంద్ర ప్రభుత్వం 2016 ఏప్రిల్ 13వ తేదీన రైతుల ఆదాయం రెట్టింపు కమిటీ డిఎఫ్ఐ(డబులింగ్ ఫార్మర్ ఇన్‌కమ్) పైన అధ్యాయం చేయడానికి అశోక్ దాళ్వాయి నేతృత్వంలో 16మంది నిపుణుల కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీ 14 వ్యాల్యూములలో నివేదికను సమర్పించింది. 2017 ఆగస్టులో మొదటి సంపుట నివేదిక 2018 సెప్టెంబర్‌లో మరో నివేదిక ఈ కమిటీ 16సిఫారసులు చేసింది. అందులో ముఖ్యంగా రైతు పండించే పంటకు కనీస మద్దతు ధర ఉత్పత్తి ఖర్చుకంటే 1.5 రెట్లు ఉండాలని సిఫారసు చేసింది. వ్యవసాయ మార్కెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ 2000 కోట్లతో 22వేల గ్రామాలలో గ్రామస్థాయి మార్కెట్లు ఏర్పాటు చేయాలని, 585 వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటీలను అప్‌గ్రేడ్ చేయాలని సూచించింది. ధర, డిమాండ్, అంచనాలు, భవిష్యత్తు,ఎంపికలు,వ్యవసాయ అభివృద్ధి చేయడానికి సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని లాంటి కొన్ని సిఫారసులు చేసింది. ప్రభుత్వాలకు వ్యవసాయరంగంపైన నిజమైన చిత్తశుద్ధి ఉంటే వ్యవసాయరంగంపైన ప్రభుత్వాలు వేసిన కమిటీల సిఫారసులను పార్లమెంట్లో చర్చించి తు.చ తప్పకుండా అమలు చేయాలి. రెట్టింపు ఆదాయం మాట అటుంచి కనీసం వ్యవసాయదారులు ఆత్మహత్య చేసుకోకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉంది. వ్యవసాయం చేసే రైతులు బతకాలంటే పండించిన ప్రతిపంటలకు చట్టబద్ధమైన లాభసాటి ధరను ప్రకటించాలి.రైతులకు ఆదాయ భద్రతకల్పించాలి. రైతులందరికీ బ్యాంకుల ద్వారా వడ్డీలేని రుణాలను అందించాలి. దేశవ్యాప్తంగా పంటల బీమాను రైతు యూనిట్‌గా తీసుకొని అమలుచేయాలి. దేశవ్యాప్తంగా వ్యవసాయ కుటుంబాన్నియూనిట్‌గా తీసుకొని రైతు బీమాను అమలు చేయాలి.అన్నిరకాల వ్యవసాయ పరికరాలు దేశవ్యాప్తంగా 90 శాతం సబ్సిడీ రూపంలో రైతులకు అందించాలి. ●

### పంజాబ్ నేషనల్ బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
# పేదలకు అన్నదానం

**అమరావతి, జనవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆల్ఇండియా పంజాబ్ నేషనల్ బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ విజయవాడ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.ప్రభావతి హాజరైన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఐపిఎన్బిఓఏ , విజయవాడ కమిటీ సభ్యులు, సర్కిల్ సెక్రటరీ పి.నారయ్య, సర్కిల్ ప్రెసిడెంట్ షేక్ గౌస్, ఇతర కమిటీ సభ్యులతోపాటు స్థానిక న్యూభారతి ఎక్స్ రే అండ్ లాబ్ అధినేత యు.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి సంబరాల బాడ్మింటన్ విన్నర్

**విజయవాడ, జనవరి 8, ప్రభాతవార్త :** గత మూడు రోజులుగా శ్రీనగర్ కాలనీ రెండవలైన్లో నిర్వహిస్తున్న బాడ్మింటన్ పోటీల్లో పాల్గొన్న 20 మందిలో నూతంగి నరసింహారావు, సుబ్బారావులు ఫస్ట్ విన్నర్స్ గా నిలిచారు. అలాగే కోట నారాయణ, బాబీ'లు సెకండ్ విన్నర్స్ గాను, పరశ శ్రీనివాస్, జయకృష్ణలు సెమీ ఫైనల్ విన్నర్స్ గాను నిలిచారు. శ్రీనగర్ కాలనీ ప్రెసిడెంట్ నూతంగి నారాయణ మరియు డిఎన్ఆర్'లు ఫస్ట్ మరియు సెకండ్ విజేతలకు బహుమతులు అందచేయడం జరిగింది. సెమీఫైనల్ విన్నర్ పరశ శ్రీనివాస్, జయకృష్ణ'లు విజేతలు ఉన్నత శిఖరాలు చేరుకోవాలని శుభాకాంక్షలు తెలియచేశారు.



## ది విజయవాడ గుంటూరు ప్యాకర్స్ అండ్ మూవర్స్ వార్షిక సమావేశం

**విజయవాడ, జనవరి 8, ప్రభాతవార్త :**ది విజయవాడ గుంటూరు ప్యాకర్స్ అండ్ మూవర్స్ 3వ వార్షిక సమావేశం ఏలూరు రోడ్డులోని ప్రముఖ హోటల్లో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిధులుగా కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గోపిశెట్టి వీర వెంకయ్య, వైస్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, వివి సాంబశివారావు, ప్రాజెక్టు మేనేజర్ కోడెల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ మాట్లాడుతూ 3వ వార్షికోత్సవ శుభాంకాంక్షలు తెలిపారు. పోలీసులు చలానా రూపంలో ఫైన్ వేస్తున్నందున మినీ లారీలు సిటీలో తిరగపోవడంతో ప్యాకర్స్ అండ్ మూవర్స్ చాలా ఇబ్బందులు పడుతున్నందున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సిపి'కి వినతి పత్రాలు సమర్పించామన్నారు.న్నారని విచారణ వ్యక్తం చేశారు. ప్రభుత్వము తక్షణమే తమ పరిస్థితిని అర్థం చేసుకొని మినీలారీలు తిరగడానికి అనుమతులివ్వవలసినదిగా కోరారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పివికె ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ జిల్లా సైదులు, శ్యాంబాబు, సెక్రటరీ మహేశ్వరరావు, ట్రెజరర్ సతీష్, మెంబర్స్ దుర్గాప్రసాద్, తిరుపతిరావు, శ్రీనివాస్, శివశంకర్, గోపి, కరుణాకరరావు తదితరులు పాల్గొన్నారు.



## రౌడీ సీటర్లు సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలి

**ఎ కొండూరు, జనవరి 8, ప్రభాతవార్త :** రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని విడిచిపెట్టాలని ఎన్టిఆర్ జిల్లా తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సిఐ) రుద్రరాజు భీమరాజు హెచ్చరికలు జారీ చేశారు. స్థానిక సర్కిల్ పరిధిలో రౌడీ షీటర్లకు కోడి పందాల నిర్వాహకులకు సిఐ భీమరాజు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజా జీవనానికి ఇబ్బందులు కలిగించకుండా రౌడీషీటర్లు సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని, కుటుంబం, పిల్లల భవిష్యత్ కోసం మంచిగా జీవించాలని, నిరంతరం రౌడీషీటర్లు సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని, కుటుంబం, పిల్లల భవిష్యత్ కోసం మంచిగా జీవించాలని, నిరంతరం రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంటుందని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూదందాలు, సెటిల్మెంట్ చట్ట వ్యతిరేక పనులకు పాల్పడే సంఘ వ్యతిరేక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని సిఐ ఆర్ భీమరాజు ఈ కౌన్సిలింగ్లో వార్నింగ్ ఇచ్చారు.



# విజయవాడ వార్త

## ఆర్ కృష్ణయ్యతో ఐలాపురం వెంకయ్య, రాజా'లు ఆత్మీయ కలయిక

విజయవాడ, జనవరి 8, ప్రభాతవార్త : బిసి సంఘ నాయకుడు లోక్సభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య విజయవాడలో ఐలాపురం హోటల్లో నిర్వహించిన బిసి సంఘాల సమన్వయ కమిటీ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఐలాపురం వెంకయ్య మాజీ ఎమ్మెల్సీ, ఆర్టిఐ కమీషనర్ ఐలాపురం రాజా'లు ఆదివారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలిచ్చి సన్మానించి, కృష్ణయ్యతోతో కాసేపు ముచ్చటించారు.



# సిఎం జగన్కు ఆర్యవైశ్యులు అండగా ఉండాలి

### -'అవోపా' గుంటూరు స్వర్ణోత్సవ వేడుక సభలో డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి

**గుంటూరు, జనవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆర్యవైశ్యులకు సామాజిక సేవాతత్పరత, మంచి నడవడికకు సూచనలు ఇస్తూ ఆర్యవైశ్య అఫీషియల్స్ మరియు ప్రొఫెషనల్స్ అసోసియేషన్ దిక్సూచిగా పనిచేస్తోందని రాష్ట్ర శాసన సభ డిప్యూటీస్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఆదివారం మంగళగిరి రోడ్డులోని ఏ5 కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఆర్యవైశ్య అఫీషియల్స్ మరియు ప్రొఫెషనల్స్ అసోసియేషన్ గుంటూరు స్వర్ణోత్స వేడుకల సభలో డిప్యూటీ స్పీకర్ కోలగొట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, ఆర్యవైశ్యులు వ్యాపార రంగంతోపాటు అన్నిరంగాల్లో ముఖ్యంగా విద్యారంగంలో రాష్ట్ర, దేశ, ప్రపంచ స్థాయిలో ఉన్నత స్థానాలను సాధించారన్నారు. సమాజంలో ఆర్యవైశ్యులు అగౌరవం, అవమానాలు, హాని కలగనంత వరకు మాత్రమే సౌమ్యంగా ఉంటారని, వారి మనస్సుకు ఇబ్బంది కలిగితే వారి సత్తా చూపించుతారన్నారు. రాజకీయ రంగంలోను దివంగత కొణిజేటి రోశయ్య అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సరిచేసే ఆర్థికశాఖమంత్రిగా, ముఖ్యమంత్రిగా పనిచేశారని, టిజీ వెంకటేష్ పార్లమెంట్ సభ్యులుగా, శిద్దా రాఘవరావు, వెల్లంపల్లి శ్రీనివాస్ మంత్రులుగా పనిచేశారన్నారు. రాజకీయ రంగంలోని ఆర్యవైశ్యులు చురుగ్గా పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆర్యవైశ్యుల సంక్షేమం, అభివృద్ధికి, గౌరవం పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆత్మార్పణ చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగానికి గుర్తుగా నవంబర్1న నూతన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా ప్రకటించారని అన్నారు.ఆర్యవైశ్యుల్లోని పేదల సంక్షేమం కోసం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుచేశారని అన్నారు. ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసే సన్నివేశాలు ఉన్న చింతామణి నాటకాన్ని రాష్ట్రంలో నిషేధించారని అన్నారు., ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవాలయాలు, సత్రాల నిర్వహణను సైతం ఎంతో నమ్మకంతో ఆర్యవైశ్యులకు అప్పగించారన్నారు. గత ప్రభుత్వాలు ఆర్యవైశ్యులను అనేక వేధింపులకు గురిచేశాయని, ఆర్యవైశ్యులకు మంచి చేస్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వానికి అందరూ మద్దతుగా ఉండాలన్నారు. మహాత్మాగాంధీ వారసులమైన ఆర్యవైశ్యులు తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తులతోపాటు గౌరవాన్ని పెంచాలన్నారు. ఈసందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామిని శివస్వామి ఆశీర్వదించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎంపి, ఏపీ అవోపా గౌరవాధ్యక్షుడు టీజీ వెంకటేష్, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్స్ డిఐజి శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, డిప్యూటీ కలెక్టర్ గ్రంధి వెంకటేష్, శ్రీశైలం వాసవీ సత్రాల సముదాయం చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు, అవోపా అధ్యక్షుడు రాంబాబు, మహిళా అధ్యక్షురాలు నిర్మల, జిల్లా అధ్యక్షుడు బ్రహ్మం, కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. తొలుత అర్అండ్బి అతిథి గృహం వద్ద రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామికి జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు , రెవెన్యూ డివిజన్ అధికారి ప్రభాకర్రెడ్డి పుష్పగుచ్చం అందించి సాదరంగా స్వాగతం పలికారు.




డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామిని సత్కరిస్తున్న శివస్వామి తదితరులు



డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికి బొకేఅందించిన జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు

## సుంకర,ముప్పాళ్ళల ఆధ్వర్యంలో జిఓ.1 రద్దు పోరాట ఐక్యవేదిక

### జిఓ రద్దుకు కార్యాచరణ కార్యక్రమాలు చేయాలని నిర్ణయం

**విజయవాడ,జనవరి 8,ప్రభాతవార్త** సభలు,సమావేశాలపై ఆంక్షలను విధిస్తూ జారీ చేసిన జిఓ-1ను రద్దు చేయాలని డిమాండుతో విజయవాడ,బాలోత్సవ భవన్లో రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సంఘ అధ్యక్షులు ముప్పాళ్ళ సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం అన్ని సంఘాల ప్రతినిధులతో ముప్పాళ్ళ సుబ్బారావు,రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు,సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్లను కన్వీనర్లుగా అప్రజాస్వామిక జిఓ.నెం.1 రద్దు పోరాట ఐక్యవేదికను ఏర్పాటు చేసారు. ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం అధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి న్యాయవాద సంఘాలు,పౌరహక్కుల సంఘథాలు,కార్మిక,కర్షక,యువజన విద్యార్థి మహిళా,ఉపాధ్యాయ,జర్నలిస్ట్,ఉద్యోగ సంఘాలు,రాజకీయ పార్టీల నుండి ప్రతినిధులు హాజరై ముక్త కంఠంతో జిఓ-1ను వ్యతిరేకించారు. ఈ సందర్భంగా జిఓ-1ను వ్యతిరేకిస్తూ కార్యాచరణ చేపట్టాలని తీర్మానించారు. ఈ ఐక్యవేదిక కమిటీ ప్రతి జిల్లాలోను రౌండ్ టేబుల్ సమావేశాలు జరిపి ప్రముఖులతో కమిటీలు ఏర్పాటు చేయాలని, భోగి పండుగ రోజు జిఓ-1 కాపీలను తగులబెట్టాలని, 26 జనవరి,రిపబ్లిక్ డే రోజున జాతీయ జెండాను ఎగురవేసి,జిఓకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయాలని,జనవరి 30న గాంధీ వర్ధంతి రోజు ప్రతిజా ్ఞదినంగా పాటించాలని, ఫిబ్రవరి మొదటి లేదా రెండవ వారంలో విస్తృత ప్రాతిపదికగా ప్రముఖ మేధావులు,రచయితలు,కళాకారులు,న్యాయవాద సంఘాలు,మానవ హక్కులు అన్ని ప్రజా సంఘాలు,పౌరహక్కుల సంఘాలతో రాష్ట్ర సదస్సును నిర్వహించి, విస్తృత కార్యాచరణను రూపొందించాలని నిర్ణయించింది. బార్ కౌన్సిల్ సభ్యులు,సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జిఓ-1 రద్దు అయ్యేవరకు పోరాటం ఆపేది లేదన్నారు. ఈ సమావేశంలో పౌరహక్కుల సంఘ రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి సురేష్ కుమార్,బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ,సిపిఎం కార్యదర్శి వి.శ్రీనివాసరావు,టిడిపి నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణరావు,జనసేన నాయకులు పోతిన మహేష్,జైభీం భారత్ పార్టీ నాయకులు జడ శ్రవణకుమార్,మాజీ మంత్రి రైతు నాయకులు వడ్డీ శోభనాద్రీశ్వరరావు,సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు కె.పొలారి,ఎంసిపి(ఎం) నాయకులు సయ్యద్ సలీం,ఏఐటియుసి రాష్ట్ర నాయకులు ఓబులేసు,సిఐటియు నాయకులు నాగేశ్వరరావు,యువజన విద్యార్థి దళిత సంఘాల నాయకులు కెపిఎస్ మాల్యాద్రి,జమైతీ ఇస్లాం నాయకులు,తదితరులు పాల్గొని ప్రసంగించారు. జిఓ-1 రద్దయ్యే వరకు పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు.




## ప్రశాంతంగా గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష

గుంటూరు విద్య, జనవరి 8, ప్రభాతవార్త : ఆదివారం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 సర్వీసెస్కు జరిగిన పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి తెలిపారు.12,242 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా ఉదయం జరిగిన పేపర్ 1 పరీక్షకు 8104 మంది,మధ్యాహ్నం జరిగిన పేపర్ 2 పరీక్షకు 8063 మంది హాజరైనట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి గుంటూరు పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీచేశారు.మొదటగా ఏసి న్యాయ కాలేజీ కేంద్రాన్ని తనిఖీచేశారు.అనంతరం గుంటూరు సాంబశివపేటలో ఉన్న గవర్నమెంట్ కాలేజ్ ఫర్ ఉమెన్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు.పరీక్షా కేంద్రాల పరిశీలనలో గుంటూరు పశ్చిమ మండల తహసీల్దార్ సాంబశివరావు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోంది

### మాజీ ఎం.పి. మాగంటి బాబు

**చాట్రాయి,జనవరి8,ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరాచక పాలన సాగుతోందని త్వరలోనే చరమగీతం పాడే రోజు దగ్గరపడుతోందని ఏలూరు మాజీ ఎం.పి. మాగంటి బాబు అన్నారు. ఏలూరుజిల్లా చాట్రాయి మండలం, నర్సింహారావుపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎం.పి.టి.సి. గృహంలో ఒక కార్యాక్రమానికి హజరైన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డి అన్ని రంగాలలో విఫలమయ్యారని దుష్టపాలనను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కేవలం ఒక 12 మాసాలలోనే రాష్ట్రానికి పట్టిన దరిద్రం వదలనుందని జోస్యం చెప్పారు. ప్రతిపక్షాలను గొంతు నొక్కి పాలన సాగించాలని పోలీస్ వ్యవస్థను వినియోగించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. తాటాకు చప్పుళ్లకు భయపడే పరిస్థితి తెలుగుదేశం పార్టీలో సామాన్య కార్యకర్తకు కూడా లేదని చెప్పారు. కార్యకర్తలంతా కొన్ని నెలలు మాత్రం వేచి చూడాలని రాబోయే రోజుల్లో జగన్రెడ్డి రాష్ట్రంనుండే బయటకు పారిపోలే పరిస్థితి ఉంటుందని చెప్పారు. ఇప్పటికే ప్రజలకు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అనే ఆలోచనలో ఉన్నారని అందువల్లే దొడ్డిదారిన అర్ధరాత్రి జి.ఓలు విడుదల చేసి ప్రతిపక్షాలను అణగదొక్కాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెదెపా నాయకులు మందపాటి బసవారెడ్డి,చీకటి చెన్నారావు, మండలపు జగదీష్, కందుల కృష్ణ, మరిడి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



# కలవరం కరిగిపోయింది

### - ప్రశాంతంగా మాచర్ల - పట్టణంలో 144, పోలీసు 30 యాక్టు - భారీ భద్రత నడుమ సంతకాలు పెట్టి వెళ్లిన టీడీపీ నేతలు

**మాచర్ల, జనవరి 8 ప్రభాతవార్త:** గతేడాది డిసెంబరు 16వ తేదీ నాటి ఘర్షణ సంఘటనలు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి మదిలో మెదులుతూనే ఉన్నాయి.. చాలా మందిలో ఆనాటి ఆందోళన ఘటనలు గుర్తుకొస్తూనే ఉన్నాయి.. ఈ క్రమంలో బెయిల్ పొందిన టీడీపీ నేతలు ఆదివారం పట్టణానికి వస్తున్నారనే సమాచారంతో ప్రతి ఒక్కరిలో టెన్షన్ మొదలైంది.. ఏం జరుగుతుందోనని గ్రామీణ ప్రాంతం మొదలు రాష్ట్రం వరకు ప్రజల్లో ఉత్కంఠ రేగింది.. భారీ భద్రత నడుమ టీడీపీ నేతలు పట్టణానికి చేరుకొని పోలీస్స్టేషన్లో సంతకాలు చేసి వెళ్లారు.. ఎటువంటి ఘర్షణలు, అలజడులు చెలరేగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.. ఒకానొక దశలో పట్టణమంతా నిశ్శబ్దం అలుముకుంది.. మాచర్లలో గతేడాది జరిగిన ఘర్షణకు సంబంధించి టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డితోపాటు 23 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అప్పటి నుంచి టీడీపీ నేతలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. హైకోర్టును ఆశ్రయించి బెయిల్ పొందారు. ఈ క్రమంలో ఆదివారం గుంటూరు నుంచి టీడీపీ నేతలు ప్రతే ్యక బస్సులో మాచర్లకు బయలుదేరారు. పట్టణంలో గురజాల డీఎస్పీ జయరాం ప్రసాద్ నేతృత్వంలో పోలీసులు భారీగా మోహరించారు. ఎటువంటి ఘర్షణలకు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. వందలాది మంది పోలీసులు అడుగడుగునా సంచరిస్తూ ప్రజలను గుంపులుగా ఉండకుండా చేశారు. పట్టణంలో 144 సెక్షన్, పోలీసు 30 యాక్టు అమలు చేస్తున్నామని వివరిస్తూ దుకాణాలను మూసి వేయించారు. జనాన్ని రోడ్లపైకి రానివ్వకుండా అప్రమత్తంగా వ్యవహరించారు. రాయవరం జంక్షన్ నుంచి భారీ పోలీసు బందోబస్తు నడుమ టీడీపీ నేతలున్న బస్సు పోలీస్స్టేషన్కు చేరింది. వారంతా పోలీస్స్టేషన్లో సంతకాలు చేశారు. మరలా భారీ పోలీసు బందోబస్తు మధ్య టీడీపీ నేతలున్న బస్సు గుంటూరుకు వెళ్లిపోయింది. బస్సులో నుంచే బ్రహ్మారెడ్డి అభివాదం చేశారు. తమ నేత మాచర్లకు రావడంతో టీడీపీ నేతల్లో ధైర్యం నెలకొంది. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం తొణికిసలాడింది. అయితే టీడీపీ నేతలను మీడియాతో మాట్లాడేందుకు పోలీసులు అనుమతించలేదు. ఎటువంటి ఘర్షణలు చోటుచేసుకోక పోవడంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు.



బస్సులో నుంచి అభివాదం చేస్తున్న బ్రహ్మారెడ్డి




టీడీపీ నేతలు వస్తున బస్సు

## చింతలపూడి ఎత్తిపోతల పథకం ఏమైందో చెప్పాలి

### మాజీ ఎమ్మెల్యే చింతమనేని సూటిప్రశ్న

**చాట్రాయి,జనవరి8,ప్రభాతవార్త** మెట్టప్రాంతరైతులకు ఎంతగానో మేలు చేసే చింతలపూడి ఎత్తిపోతకాన్ని నిర్వీర్యం చేసి రైతు పక్షపాత ప్రభుత్వమని ప్రగల్భాలు చెప్పుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం చాట్రాయిలో తెలుగుదేశం పార్టీ అధికారం ప్రతినిధి మందపాటి బసవారెడ్డి నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వేలాది ఏకరాల బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు నాటి ముఖ్యమంత్రి, తెదెపా అధినేత చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని రూపొందిస్తే గత మూడున్నర ఏళ్లుగా పైసా పనిచేయకుండా కాలయాపన చేస్తున్నారని దుయ్యపట్టారు. గోదావరి, నాగార్జునసాగర్ జలాలలను అనుసందానం చేసేందుకు ప్రభుత్వం రైతుల వద్దనుండి భూసేకరణ చేయటంతోపాటు పనులు 70శాతం పూర్తిచేస్తే పనులు నిలిపివేయటంపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక్కఛాన్స్ అంటూ అధికాంరంలోకి వచ్చిన జగన్రెడ్డి రాబోయే రోజుల్లో అంధకారంలోకి వెళ్లిపోతారని ఆయన పరిపాలనపై ప్రజలు విసుకెత్తిపోయారని ఆయన ఆరోపించారు. రైతులకు చేసిన మేలు పైసా కూడా లేదని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటమేకాని అలంకారప్రాయంగా తయారయ్యాయని కాటాలు వేసి నెలలు తరుబడి రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డుకు లోడ్ చేసిన ధాన్యానికి కూడా డబ్బులు పడటం లేదని రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ముద్రపడిందని త్వరలోనే చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు మరిడి చిట్టిబాబు,పుచ్చకాయల నోబుల్రెడ్డి, కందుల కృష్ణ.ఇజ్జిగాని వేంకటేశ్వరరావు.మాదాసు చంద్రకళ, పలగాని లక్ష్మీనారాయణ,కంచర్ల హనుమంతు,బొట్టు రామచంద్రరావు, మందలపు జగదీష , చీకటి చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.



## పశు ప్రదర్శన పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయం

### మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నలీమ్

**కొల్లిపర, జనవరి 8 ప్రభాతవార్త:** తెలుగువారి ఖ్యాతిని ఇనుమడించే విధంగా పశు ప్రదర్శన పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నలీమ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం కొల్లిపర చెంచల రామిరెడ్డి ఇటుక పరిశ్రమలో డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి, అన్నాబత్తుని సత్యన్నారాయణ, గుదిబండి వెంకటరెడ్డి మెమోరియల్ ఆద్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఒంగోలు జాతి వృషభరాజముల బండ లాగుడు బల ప్రదర్శన పోటీలు ఉత్సహంగా సాగుతున్నాయి. ఆదివారం సబ్ జూనియర్స్ విభాగంలో కంచనవల్లి, తాడేవల్లికి చెందిన పులగం తిషగ్నారెడ్డి అశ్వీతారెడ్డి ప్రధమ



స్థానం, వేగినాటి ఒసురారెడ్డి రెండవ, సోమిరెడ్డి ఆంజనేయులు మూడవ, భావినేని చార్మిక్‌రామ్ చౌదరి నాల్గవ, తాడికొండ వెంకట సుధీర్‌బాబు ఐదవ, ఆలా శిరీష ఆరవ, వెలగాల హైమావతి ఏడవ, మర్రి అచ్చిరెడ్డి ఎనిదవ, పావులూరి వీరాస్వామి తొమ్మిదవ, అత్తోట శిరీష చౌదరి పదోస్థానంలో నిలిచాయి. వీరికి తెనాలి మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నలీమ్, ఎంపిపి పద్మావతి, ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కుమారుడు సత్యన్నారాయణ, బామ్మారెడ్డి మురళీమోహనరెడ్డి, దొంతిరెడ్డి సత్యన్నారాయణరెడ్డి, గుదిబండి శివనాగిరెడ్డి, గుంటక సాయిరెడ్డి, లంకిరెడ్డి సుధాకరరెడ్డి, వైష్ణవి సాయి గ్రాండ్ తెనాలి, జొన్నల అమ్మిరెడ్డి, మర్రెడ్డి మాధవి, ఈదా నాగిరెడ్డి, అందజేసిన రూ. 3 లక్షల 55 వేల నగదును బహుమతులుగా అందజేసారు. వైసీపీ నేత ఈమని హరికోటిరెడ్డి, చెంచల రామిరెడ్డి, అల్లం బాపిరెడ్డి, అవుతు హర్షవర్ధనరెడ్డి ఆద్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పిల్లి రాధిక, బొంతు వేణుగోపాలరెడ్డి, ఎంపీటీసీలు చిలుమూరు ఝాన్సి, కేసన శ్రీలత, మర్రెడ్డి మాధవి, నాయకులు ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, అవుతు నగేష్‌రెడ్డి, నెర్ల కుటుంబరెడ్డి, భీమవరపు శివకోటిరెడ్డి, అడపా నారాయణరెడ్డి, ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి, జొన్నల శివారెడ్డి, ఈదా హర్షవర్ధనరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలుకల మందు సేవించి మహిళ మృతి

**తెనాలి, జనవరి 8, ప్రభాత వార్త :** ఎలుకల మందు సేవించి మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన నందివెలుగు గ్రామంలో చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ళ వెంకటేశ్వరరావు వివరాల ప్రకారం నందివెలుగు గ్రామానికి చెందిన పాలపర్తి నాగమల్లేశ్వరి (46)అనారోగ్యంతో బాధపడుతుంది. ఈనెల 4న ఆరోగ్యం క్షీణించడంతో బాధ భరించలేక ఆమె టీలో ఎలుకల మందు సేవించిందని, విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం గుంటూరు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మునిసిపాలిటీ పరిధిలోకి రెండు సచివాలయాలు

**పొన్నూరు, జనవరి 8, ప్రభాతవార్త:** పొన్నూరు రూరల్ మండలంలోని రెండు సచివాయాలు, ఐదు గ్రామాలు మునిసిపల్ పరిధిలోకి రానున్నాయి. అందుకు సంబంధించిన జీవోను ప్రభుత్వం విడుదల చేసినట్లు సమాచారం. రూరల్ మండలం పరిధిలోని సచివాలయాలను, గ్రామాలను స్వాధీనం చేసుకొనే విధంగా మునిసిపల్ అధికారులకు ఉత్తర్వులు అందినట్లు తెలిసింది. మునిసిపల్ పరిధిలోకి వడ్డిముక్కల, చింతలపూడి, ఆలూరు, పెద ఇటికంపాడు, కట్టెంపూడి గ్రామాలు వస్తున్నాయి. వీటిలో వడ్డిముక్కల, చింతలపూడి సచివాలయాలు కాగా, కొండముది సచివాయల పరిధిలోని ఆలూరు, సీతారామపురం సచివాలయం నుంచి పెద ఇటికంపాడు పురపాలక సంఘంలో కలవనున్నాయి. కసుకర్రు గ్రామానికి సంబందించి కోర్టులో కేసు నడుస్తున్న నేపథ్యంలో ఆ గ్రామాన్ని పురపాలక సంఘంలో కలపలేదు అని తెలుస్తుంది. పొన్నూరు రూరల్ మండలంలో 20 సచివాలయాలు ఉన్నాయి. వీటిలో నుంచి రెండు మునిసిపాలిటీలో కలవనుండడంతో రూరల్ మండలం 18 సచివాయాలకే పరిమితం కానుంది.

## రిటైర్డు ఉద్యోగులకు పెన్షన్ పెంచాలి

**పొన్నూరు, జనవరి 8, ప్రభాతవార్త:** ఎపిఎస్ఆర్టీసిలో 30సంవత్సరాలు సంస్థ అభివృద్ధికి సేవలందించిన రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్ పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం గుంటూరు రీజియన్ సలహాదారు రావిపాటి ఆంజనేయులు అన్నారు. స్థానిక ఆర్టీసి రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంజనేయులు



మాట్లాడుతూ సంస్థ విస్తరణకు, అభివృద్ధికి నిరంతరం పనిచేసి తమ శక్తినంతా ధారపోసి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు నేడు మూడు వేలు, రెండు వేలుతో జీవనం గడుపుతున్నారన్నారు. వారి శేషజీవితం సక్రమంగా జరగాలంటే కనీస పెన్షన్ రూ.10వేలు ఉండాలన్నారు. అసోసియేషన్ తెనాలి కార్యదర్శి బాబూరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చే పెన్షన్ కంటే తక్కువయిన పెన్షన్‌తో రిటైర్డు ఉద్యోగులు జీవనం గడుపుతున్నారన్నారు. సభలో నాయకులు మురళీ, ప్రసాద్, కెవి రావు, ఆరేటి రామారావు, యం. జగపతి, నాగమల్లేశ్వరరావు, కెవి రామణరావు, పి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## కంటి సంరక్షణ చాలా అవసరం

**పొన్నూరు, జనవరి 8, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ కంటి విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ వాసుదేవరావు సూచించారు. చేబ్రోలు మండలం, శేకూరు గ్రామంలో ఆదివారం హెల్ప్ ఫౌండేషన్, కామాక్షి ఐ కేర్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచి మాతంగి శ్యామల శ్యాంబాబు మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో చిన్న పెద్ద తేడా లేకుండా, వయసుతో సంబంధం లేకుండా కంటి సమస్యలు అందరిని



బాధిస్తున్నాయన్నారు. కంటి సమస్యల పరిష్కారానికి గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలు నిర్వహించడం శుభ పరిణామమన్నారు. డాక్టర్ వాసుదేవరావు మాట్లాడుతూ కళ్ళు చాలా సున్నితమైనవని, కళ్ళు పొడిబారడం, ఎరుపెక్కడం, దురదలు పెట్టడం, మండినట్లు అనిపించడం, ఇలాంటి సమస్యలు కంటిని బాధపెట్టినట్లయితే వెంటనే వైద్యుడి సలహా మేరకు మందులు వాడాలని సూచించారు. ఇలాంటి సమస్యలు ఉత్పన్నమయినప్పుడు ఆకు కూరలు, క్యారెట్, కోడిగుడ్డు, బొప్పాయి, ఆకుపచ్చని కూరలు దినచర్యలు భాగమయినట్లయితే కంటి సమస్య కొంత వరకు నయం చేసుకోవచ్చన్నారు. సుమారు 180మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 99మందికి శుక్లాల ఆపరేషన్ చేసేందుకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబు, సభ్యులు శ్యాము, రవి, మహిళలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సై వెంకటాద్రిని తక్షణమే సస్పెండ్ చేయాలి

**పొన్నూరు, జనవరి 8, ప్రభాతవార్త:** చేబ్రోలు ఎస్సై వెంకటాద్రిని వెంటనే సస్పెండ్ చేయాలని టిడిపి నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు చేబ్రోలు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల ఆరవ తేదీన మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని శేకూరు, వీరానాయకునిపాలెం గ్రామాల్లో జరుగుతున్న అక్రమ క్వారీలను అడ్డుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం వద్దకు వచ్చిన



పోలీసులు అక్రమంగా క్వారీని నిర్వహిస్తున్న వారిని అడ్డుకోకపోగా అక్రమ క్వారీయింగ్‌ను అడ్డుకొన్నవారిని అక్రమంగా అరెస్టు చేయడం, కార్యకర్తలపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడం ఎంత వరకు సబబని టిడిపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఎస్సై వెంకట్రాది కార్యకర్తలను దుర్భాషలాడడడం, పిడి గుద్దులు గుద్దడం వంటి కార్యకలాపాలకు పాల్పడ్డారన్నారు. ఇందుకు కారణమైన ఎస్సై వెంకటాద్రిని పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సైతో పాటు పలువురు పోలీసులు కూడా అక్రమంగా దౌర్జన్యానికి పాల్పడ్డారని, వారిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## వైకాపా పాలనలో శిధిలావస్థకు చేరిన రాష్ట్రాన్ని పున:నిర్మాణం చేయడం అందరి బాధ్యత

**బాపట్ల, జనవరి8, ప్రభాతవార్త :** వైసిపి పాలనలో శిధిలావస్థకు చేరిన రాష్ట్రాన్ని పున:నిర్మాణం చేయడం అందరి బాధ్యత అని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో అదివారం తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అఫిషియల్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ బాపట్ల పార్లమెంట్ పరిదిలో అన్ని నియోజకవర్గాల నుంచి ఈ మీటింగ్‌లో పాల్గొన్న తెలుగు ప్రొఫెషనల్ వింగ్ నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్ కార్యాచరణ తెలుగుదేశంపార్టీని



తిరిగి అధికారంలోకి రావడానికి చేయవల్సిన కార్యక్రమాల గురించి పలు సూచనలు చేశారు. తెలుగుదేశం పార్టీ మీద అభిమానంతో దూర భారాలను సైతం లేక్కచేయకుండా ఇంత మంది ఉన్న విద్యావంతులు ప్రొఫెషనల్స్ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం లో శిధిలావస్థకు చేరిన మనరాష్ట్రాన్ని తిరిగి పునంనిర్మాణం చేసుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అ పని కేవలం విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయడు వల్లలనే సాధ్యం, అందువలననే పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి మనమంతా కలిసికట్టుగా పని చేయాలన్నారు. లెట్స్ రీబుల్డ్ అంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజలు అందరికి చేరువ చేసి రాబోయే ఎన్నికల్లో టిడిపి కి ఓట్ వేసేలా వారిలో అవగాహన కల్పించాలన్నారు. చదువుకున్నయువతగా ప్రజలకు అర్ధమయ్యే రీతిలో టిడిపి అవశ్యకతను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనకమేడల వీర, త్రినాద్, కళ్యాణ్, ఏడు నియోజకవర్గాల వింగ్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపు

**బాపట్ల, జనవరి8, ప్రభాతవార్త :** బాపట్ల జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అద్వర్యంలో నిర్వహించిన ఉచిత సూపర్ స్పెషాలిటి మెడికల్ క్యాంపుకు విషేష స్పందన వచ్చిందని ఆసోసియేషన్ అద్యక్షులు బొమ్మిశెట్టి వెంకటకరత్నగుప్తా తెలిపారు, స్థానికి రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయం అవరణలో ప్రముఖ



కార్డియాలజిస్ట్, జనరల్ మెడిసన్ వైద్యులు యజ్ఞశ్రీకాంత్, ప్రముఖ రెడియాలజిస్ట్ బి. రమాదేవిలు పాల్గొని తమ వైద్యసేవలు అందించారు. ఈ ఉచిత వైద్యశిభిరంలో 150 మందికి వైద్య పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణిచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకుషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, కార్యదర్శి మానం నాగేశ్వరరావు, బాపట్ల తాలూకా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి శివరాంప్రసాద్, టీవి శ్రీలక్ష్మిశిరీషా, నారాయణరెడ్డి, తటవర్తి గురుబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి-సంక్షేమం ఆ కుటుంబానికే సాధ్యం

**పొన్నూరు, జనవరి 8, ప్రభాతవార్త:** అభివృద్ధి-సంక్షేమ ఫలాలను ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలకు సమపాళ్ళలో అందించిన ఘనత నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిది అయితే నేడు వైఎస్సార్ తనయుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే సాధ్యమని వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాడిశెట్టి మురళి అన్నారు. మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మురళీ మాట్లాడుతూ సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలందరికి చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికే చెల్లుతుం దన్నారు. రాష్ట్ర ప్రజలకు



ఏది అవసరమో గ్రహించి వారికి అందించిన ఘనత వైఎస్ కుటుంబానిదేనన్నారు. తండ్రీ కొడుకులు ఇద్దరూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చి మాట తప్పని, మడమ తిప్పని నాయకులుగా చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించారన్నారు. నాడు వైఎస్సార్, నేడు జగన్మోహనరెడ్డి పేదలకు అవసరమైన విద్య, వైద్యంపై దృష్టి పెట్టి అమలు చేశారన్నారు. వైఎస్ కుటుంబం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్, 108, 104సేవలను తెలుగు రాష్ట్రాల ప్రజలు మరువరన్నారు. ముస్లీం సామాజిక వర్గానికి కూడా పెద్ద ఎత్తున పథకాలు అమలు చేసిన ఘనత కూడా వైఎస్ కుటుంబానికే దక్కుతుందన్నారు. జగన్మోహనరెడ్డి మంత్రి వర్గ విస్తరణలో కానీ, నామినేటెడ్ పోస్టుల పందేరంలో కానీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సముచిత స్థానాన్ని కల్పించారన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా పదవుల పందేరంలో ఇలాంటి ప్రాధాన్యతను ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రజానీకం మొత్తం జగన్మోహనరెడ్డి నాయకత్వాన్నే కోరుకొంటుందన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రతిపక్ష పార్టీలను మరిచిపోయారన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారు. ఉప్పరపాలెం వచ్చిన తాడిశెట్టి మురళికి గ్రామ సర్పంచి ముద్రబోయిన తిరుపతయ్య, గ్రామస్తులు నందకుమార్, రాధాకృష్ణ, యతిరాజులు, సుధాకర్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

## అవ్వా....! బాగున్నావా...? పెన్షన్ వస్తుందా...?

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, జనవరి 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా?. లేదా?. అని అడిగి తెలుసుకొన్నారు. ఓ ఇంటి వద్ద ఓ వృద్ధురాలిని చూసి అవ్వా....!బాగున్నావా..? పెన్షన్ వస్తుందా...? అని పలకరించారు. మరో ఇంటి వద్ద అక్కా జగనన్న పథకాలు అందుతున్నాయా..? అని అడిగారు. మరో ఇంటి వద్ద అమ్మఒడి వస్తుందా...?అని అడిగి తెలుసుకొన్నారు. ఇంకో



ఇంటి వద్ద పెద్దాయనా రైతు భరోసా వస్తుందా..? కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యం కొంటున్నారా..? అని అడిగి తెలుసుకొన్నారు. ఈ విధంగా ఎమ్మెల్యే రోశయ్య పర్యటన ఆద్యంతం ఆసక్తిగా సాగింది. అనంతరం రోశయ్య మాట్లాడుతూ సమాజంలో 85శాతంపైగా ఉన్న పేదవారి బ్రతుకుల్లో ఆనందం నింపేందుకు జగన్మోహనరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. గత పాలకులు ఎన్నో ఏళ్ళు పరిపాలించినా పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి చేయలేదన్నారు. ఒక్క జగన్మోహనరెడ్డి పేదలు ఏ విధంగా అభివృద్ధి చెందుతారు..? వారికి ఏది అవసరమో ప్రజా సంకల్పయాత్రలో తెలుసుకొని నవరత్నాలు తెచ్చారన్నారు. నవరత్నాల ద్వారా పేదల బ్రతుకుల్లో మార్పు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, ఈఓపిఆర్డీ పూషడపు శివసుబ్రహ్మణ్యం, వ్యవసాయాదికారి దేగల వెంకట్రామయ్య, సర్పంచులు ముద్రబోయిన తిరుపతయ్య, భవనం వంశీరెడ్డి, ఇక్కుర్తి మల్లిఖార్జునరావు, జాలాది యానాదిరావు, కందుల వెంకటసుబ్బారావు, నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, యర్రంశెట్టి రామకృష్ణ, గ్రామస్తులు నందకుమార్, తాడిశెట్టి యతిరాజులు, రాధాకృష్ణ, సుధాకర్, గుర్రంకొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్‌సి హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందజేత

**అమృతలూరు, జనవరి 8, ప్రభాతవార్త:** స్వర్గీయ ఎన్‌టి రామారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న 100 సేవా కార్యక్రమాలను ఎన్‌టిఆర్ సేవా సమిత తరపున నిర్వహిస్తున్నామని మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ అన్నారు. ఆదివారం మండలంలోని మోపర్రు ఏఆర్‌సి హాస్టల్ విద్యార్థులకు నెల రోజులకు సరిపడా అటుకులు, శనగలు, బఠానీలు, బెల్లం వంటి



పోషకాహారం దాతల సహకారంతో పంపిణీ చేశారు. మోపర్రు ఏఆర్‌సి హాస్టల్‌లో జరిగిన కార్యక్రమంలో మల్లెపెద్ది కృష్ణమూర్తి జ్ఞాపకార్థం కుమారుడు ఎన్ఆర్ఐ వెంకటమురళీ ఆర్థిక సహాయంతో పోషకాహారాన్ని మల్లెపెద్ది సరివిజ్జి, కొండపల్లి వెంకటేశ్వర్లు చేతులమీదుగా హాస్టల్ నిర్వాహకులు పి రాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీముల్లా, వెనిగళ్ళ ప్రదీప్, వలి తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్యనగర్‌లో ఉత్సాహంగా ప్రారంభమైన సంక్రాంతి ఆటల పోటీలు

**తాడేపల్లి, జనవరి 8, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలకు, మహిళలకు ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమని వైసీపీ పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి అన్నారు. పట్టణంలోని సుందరయ్యనగర్, రామచంద్రయ్య కొట్టు సెంటర్‌లో ఐద్వా, సిఐటియు, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను వేణు ప్రారంభించి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ పండుగ సందర్భంగా యువతీ, యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో తాడేపల్లి ప్రాంతంలో ఈ ఆటల పోటీలు నిర్వహించటం జరుగుతోందన్నారు. క్రీడా స్ఫూర్తితో, ఐక్యంగా ఈ పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ప్రారంబోత్సవ కార్యక్రమంలో ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్. వెంకట్రావు, సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, నాయకులు సిహెచ్ బుజంగరావు, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు ఆర్. వి. రాఘవయ్య, పట్టణ కార్యదర్శి కొట్టె కరుణాకరరావు, వైసీపీ ఎస్టీసెల్ పట్టణ అధ్యక్షులు చిన్నపోతుల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. నిర్వహించిన 14రకాల ఆటల పోటీల్లో పిల్లలు, యువకులు, మహిళలు సుమారు 300మంది పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఆటల పోటీలను నాయకులు పి. గిరిజ, సుధ, కె. ఉషా, జ్యోతి, చిన్ని, భాగ్యలక్ష్మి, గోవిందమ్మ, సంఘవి శేఖర్, సాయి, ఫణి, గోవింద్, వినోద్ తదితరులు పర్యవేక్షించారు.

## సంక్రాంతి సంబరాల వేళ ముగ్గులే ప్రధానమైన కళ

**తెనాలి, జనవరి 8, ప్రభాత వార్త :** రైతన్నలు పండించిన పంటలు ఇంటికి చేరే ఈ సంక్రాంతి సమయంలో సంప్రదాయబద్ధంగా మహిళలు ఇళ్ళ ముందు ముగ్గులు వేసుకొని, సంతోషంగా ఉంటారని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. ఆదివారం శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భాస్కరుని శ్రీనివాసరావు,



మద్దాలి శేషాచలం, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు కొండవేటి లక్ష్మీపద్మావతి, కార్యదర్శి ఆలమూరు పూజ, కోశాధికారి ఆకి గోవర్ధన లక్ష్మీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ పోటీలలో 137మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు జరుపుకునేందుకు ముగ్గులే ప్రధానమైన కళ అని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళను, కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన నిర్వాహకులను అభినందిస్తున్నానన్నారు. సంప్రదాయ బద్దంగా ఇలాంటి పండగుల ప్రత్యేకంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే శివకుమార్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని ఇంత అనుభూతిగా నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్యే శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాజరుపేటలో అన్నదానం

**తెనాలి, జనవరి 8, ప్రభాత వార్త :** సత్యం, శివం, సుందరం, సామాజిక సేవా కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక నాజరుపేటలోని తిరుపతమ్మ గుడి వద్ద దుడ్డెంపూడి నాగేశ్వరరావు వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుడ్డెంపూడి నాగరాజు మాట్లాడుతూ



అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ఆడంబరాలు ఆర్భాటాలకు పోకుండా పేదవారికి పట్టెడన్నం పెట్టడంలో సంతోషం ఉంటుందని నాగేశ్వరరావు బ్రతికి ఉండగా తమతో ఇలాగే చెప్పేవాడని, తాను చనిపోయినా తన పేరు మీద పది మందికి పట్టెడన్నం పెట్టాలని చేప్పేవారని, ఆయన జ్ఞాపకార్ధం నేడు ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. షుమారు 300మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మైలా నాగరాజు, కె. శివన్నారాయణ, తన్నీరు శివశంకర్, నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## యువశక్తి కార్యక్రమానికి యువత తరలాలి

**తెనాలి, జనవరి 8, ప్రభాత వార్త :** రాష్ట్రంలో ఉన్న యువత భవితవ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేలా ఈనెల 12న శ్రీకాకుళం జిల్లా రణస్థల వద్ద జనసేన ఆధ్వర్యంలో జరుపుతున్న యువశక్తి బహిరంగ సభకు యువత పెద్ద ఎత్తున తరలి రావాలని జనసేన పార్టీ తెనాలి నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి మురళీకృష్ణ అన్నారు. జనసేన పిఎసి ఛైర్మన్



నాదెండ్ల మనోహర్ సూచనల మేకు యువశక్తి కార్యక్రమాలను అన్ని గ్రామాలకు చేరవేయాలని ఆయన కోరారు. సమావేశంలో జనసేన పార్టీ స్టేట్ జాయింట్ సెక్రటరీ బండారు రవికాంత్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ తోటకూర వెంకట రమణరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ బేగ్, మైనార్టీ నాయకులు షేక్ జాకీర్ హుస్సేన్, జిల్లా కార్యదర్శులు గుంటూరు కృష్ణమోహన్, పెరికల రాంబాబు, తెనాలి మండల అధ్యక్షుడు దివ్వెల మధుబాబు, కొల్లిపర మండల అధ్యక్షుడు యర్రు వెంకయ్యనాయుడు, నందివెలుగు ఎంపిటిసి తెన్నలూరి విజయలక్ష్మీ, సంగంజాగర్లమూడి ఎంపిటిసి పసుపులేటి వెంకట నరసమ్మ, బిసి నాయకులు యార్లగడ్డ రవికుమార్ గౌడ్, యశోదకృష్ణ, వాసుదేవమూర్తి, తన్నిలూరి శేషగిరి, పసుపులేటి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ మేరకు వారు ఆదివారం యువశక్తి గోడ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## నీలాంబరానికి ఘనసత్కారం

**తెనాలి, జనవరి 8, ప్రభాత వార్త :** ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో ప్రముఖ గాయకుడు దేవరపల్లి నీలాంబరంను తెలుగుదేశం పార్టీ నాయకులు సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వక్తలు కనంబూరి మారుతి, మాధవరాజు, దివి హేమంత్‌కుమార్, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, వెనిగళ్ళ ప్రసాద్, ధర్మారావు, కుటుంబరావు, దేవిశెట్టి కృష్ణారావు, ఇయల్‌వి అప్పారావు, బెన్‌హర్, కృష్ణమాస్టర్, శుభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు



పెదకూరపాడు, జనవరి 8 ప్రభాతవార్త : వైకాపా ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదని అంగన్‌వాడీ, డ్వాక్రా రాష్ట్ర సాధికార సమితి ప్రధాన కార్యదర్శి గంగినేనీ లీలావతి అన్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సూచనల మేరకు కన్నెగండ్లలో మహిళలతో వారు మాట్లాడారు. నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవడానికి ప్రతి మహిళ దీక్ష పూనాలన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆరుమళ్ళ సుజాత, మోదుగుల మల్లేశ్వరి, దండు లక్ష్మి, కోరంపల్లి కోటేశ్వరమ్మ, సిల్వేరు పార్వతీ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో భగవద్గీత గ్రంథ ప్రచారం



పెదకూరపాడు, జనవరి 8 ప్రభాతవార్త : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రబోధ సేవా సమితి – ఇందూ జ్ఞాన వేదిక నరసరావుపేట కమిటీ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో భగవద్గీత గ్రంథ ప్రచారాన్ని ఆదివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు ఘడియం పెద్దరెడ్డి మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగేశ్వర్లు రచించిన త్రైత సిద్ధాంత గ్రంథాల ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక జ్ఞానం పెంపొందించేందుకు మండలంలోని కాశిపాడు, 75 తాళ్ళూరు,పరస, అబ్బరాజుపాలెం గ్రామాల్లో భగవద్గీత గ్రంథ ప్రచారం నిర్వహించామన్నారు. ఈ ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని అందుకు సంతోషంగా ఉందని ఆయన వివరించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పెదకూరపాడు, జనవరి 8 ప్రభాతవార్త : పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1981-86 బ్యాచ్‌కు చెందిన పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఒకరికొకరు పలకరింపులతో మొదలై చిన్ననాటి అల్లరి చేష్టలు ఆనాటి జ్ఞాపకాలను, అలరించేలా గుర్తు చేసుకొని నవ్వుకుని ఆత్మీయతను పంచుకున్నారు.

# కోడి పందాలు ఆడుతున్న వారు అరెస్ట్

క్రోసూరు, జనవరి 8 ప్రభాతవార్త : క్రోసూరు మండలం యర్రబాలెం గ్రామంలో ఆదివారం కోడి పందాలు ఆడుతున్న వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. సయ్యద్ మస్తాన్, ఉప్పలపాటి గోపి, చింతా రాజు, గుంజా వెంకటసాయి, కొమెర శ్రీకాంత్ అనే కోడి పందాలు ఆడుతుండగా పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.6200లు నగదు, రెండు పందెపు కోడి పుంజులను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పెదకూరపాడు మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శి, మండల యూత్ అధ్యక్షుల నియామకం

పెదకూరపాడు, జనవరి 8 ప్రభాతవార్త :

పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం యూత్ అధ్యక్షులుగా సొంగా జయకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శిగా గుడిపూడి అశోక్, మండల అధ్యక్షులుగా సర్వేపల్లి జాన్‌ప్రసాద్ అధ్యక్షతన నియామకపత్రాలను రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్‌పాల్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గ ప్రాంతంలోని



మాలలను ఏకం చేసే దిశగా మండల కేంద్రంలో మాలల ఐక్యత కోసం మండల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు గలిగిన కులం ఏదైనా ఉందంటే అది మాల కులం మాత్రమేనని అటువంటి మాలలు రాజకీయ పార్టీల కబంధహస్తాలలో ఉన్నారని వారి అభివృద్ధి శూన్యమన్నారు. ఈ మండల ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ కమిటీలు గ్రామ గ్రామాన అంబేద్కర్ ఆలోచన విధానాన్ని తీసుకువెళుతూ ప్రతి మాల సోదరీ సోమరీమణుల సమస్యల పక్షాన పని చేయాలని భవిష్యత్తులో ఎస్సీ వర్గీకరణ విషయమై ఏ పార్టీ పావులు కదిపిన ఆ పార్టీ అంతం మాలల పంతం అనే నినాదంతో ముందుకెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు గుంటూరు ఆశీర్వాదం, నియోజకవర్గ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు మాలే మరియదాసు, సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులు కూచిపూడి జాన్‌బాబు, ప్రభుదాసు, జె.వెంకటరావు, సాంబ గోపయ్య, కారుమంచి కమలశేఖర్, సాగర్‌బాబు, రవితేజ, కె.మహేష్, రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రనల్లితెగులు నివారణకు వ్యవసాయఅధికారులు తగుచర్యలు తీసుకోవాలి



పెదకాకాని, జనవరి8, ప్రభాతవార్త: జిల్లాలో మిర్చిపంటకు ఎర్రనల్లి తెగులుసోకి పంటదిగుబండి తగ్గేప్రమాదముందని నివారణకు వ్యవసాయఅధికారులుతగు చర్యలు తీసుకోవాలని రైతుసంఘంజిల్లాఉపాధ్యాక్షుడు పాశంరామారావు అన్నారు. అదివారం పెదకాకానిలోని మిరపపంట పోలీలను పరిశీలా ంచారు. ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇప్పటికే రైతులు కౌలుకాక ఎకరాకు లక్షరూపాయలుపెట్టుబడి పెట్టారని. మిర్చికోతలకు వచ్చే సమయంలో ఎర్రనల్లి తెగులు వచ్చిందన్నారు. రెండురోజుల ఒకసారి తెగులు మందులు వాడుతున్నా ఫలితం లేదని రైతు వాపోయారన్నారు. వెంటనే వ్యవసాయఅధికారులు స్పందించి పోలాలలో పర్యటించి రైతులకు తగుసూచనలు ఇవ్వాలని, తెగుళ్ళ నివారణకు కృషిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సి.ఐ.టి.యుజిల్లా కార్యదర్శి ఎన్.శివాజి, నాయకులుబాబురావు, రైతులు పాలూరివెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# కౌండిన్య ఎడ్యుకేషనల్‌ట్రస్ట్ పర్యవేక్షించిన ఎస్పిఆరిఫ్‌హాఫిజ్

పెదకాకాని, జనవరి. 8ప్రభాతవార్త: మండల పరిధిలోని కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచంద్రన్ వస్తున్న సందర్భంగా పోలీసు సెక్యూరిటీ పరంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లను స్వయంగా గుంటూరుజిల్లా ఎస్పి ఆరిఫ్ హాఫిజ్ ఆదివారం వెనిగండ్ల పరిసరప్రాంతంలను పర్యవేక్షించారు, ఈసందర్భంగా ఎస్పి బందోబస్తు నిర్వహిస్తున్నపోలీసు ఆఫీసర్స్ మరియు సిబ్బందితో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు, పెదకాకాని సిఐ బండారు సురేష్‌బాబు మరియు ట్రస్ట్ నిర్వహకులు ఇ.వి.నారయణతో వారి బృందంతో చర్చించటంజరిగింది, ప్రోగ్రాం సజావుగా జరిగేలా చూసుకోవాలని పెదకాకాని పోలీసువారికి ఆదేశించారు.



# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# ప్రజాసమస్యలపై మరింత చైతన్యవంతమైన పోరాటం చేయాలి

**: పార్టీ శ్రేణులకు మాజీమంత్రి ప్రత్తిపాటి సూచన**

చిలకలూరిపేట, జనవరి8, ప్రభాతవార్త:

ప్రజాసమస్యలపై మరింత చైతన్యవంతమైన పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. టిడిపి సమీక్ష సమావేశాలలో భాగంగా ఆదివారం తన నివాసంలో పార్టీ శ్రేణులతో సమీక్ష సమావేశాన్ని ప్రత్తిపాటి నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులతోపాటు క్లస్టర్ ఇన్‌చార్జి పఠాన్ సమద్‌ఖాన్ పరిధిలో ఉన్న 6,7 వార్డుల అధ్యక్షులు, కార్యదర్శులు, బూత్‌లెవల్ కన్వీనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి వారితో మాట్లాడుతూ ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గురించి, ఓటర్ల జాబితా పరిశీలన తీరుపై చర్చించారు. నియోజకవర్గస్థాయిలో పార్టీని మరింత బలోపేతంగా తీసుకోవాలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. మూడున్నర సంవత్సరాల కాలంలో వైసిపి ప్రభుత్వం ఈ నియోజకవర్గంలో ఒక్కపని కూడా చేయలేదని, ప్రజల సమస్యలను జగన్ ప్రభుత ్వం పూర్తిగా గాలికి వదిలేసిందనే అంశాలను ప్రజలలోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, 6,7 వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు ఆరె మల్లిఖార్జునరావు, షేక్ బాజి, నాంపల్లి రమేష్, పూల పాపారావు, బూత్‌లెవల్ కన్వీనర్లు ఏలూరి తిరుపతయ్య, గుర్రం శ్రీనివాసరావు, షేక్ జహంగీర్, నల్లమోతు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కుండబద్దలు సుబ్బారావు కుటుంబసభ్యులకు పరామర్శ



నాదెండ్ల, జనవరి8, ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, కుండబద్దలు యూట్యూబ్ ఛానల్ విశ్లేషకులు కాటా సుబ్బారావు ఎలియాస్ కుండబద్దలు సుబ్బారావు మృతి చెందిన సంగతి విదితమే. కాగా ఆదివారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు గణపరవంలోని కుండబద్దలు సుబ్బారావు ఇంటికి వెళ్లి సుబ్బారావు ఆత్మకు శాంతికలగాలని కోరారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్య క్రమంలో ప్రత్తిపాటితోపాటు ఇంటిలిజెన్స్ మాజీ డిజి వెంకటేశ్వరరావు, చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# కష్టాలలో ఉన్నవారికి సహాయ సహకారాలు అందిస్తాం

**: జ్ఞానేశ్వర ఫౌండేషన్ అధినేత షేక్ జాన్‌సైదా అన్నారు.**



చిలకలూరిపేటటౌన్, జనవరి8, ప్రభాతవార్త: కష్టాలలో ఉన్నవారికి తమవంతు సహాయసహకారాలు అందిస్తామని జ్ఞానేశ్వర ఫౌండేషన్ అదినేత షేక్ జాన్‌సైదాఅన్నారు. ఆదివారం పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని50మంది ప్రైవేటు టీచర్స్‌కు ఒక్కొక్కరికి రూ2వేలు విలువచేసే నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఆర్దిక ఇబ్బందులతో బాధపడేవారికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ అద్యక్షుడు బొల్లాపల్లి మనోహర్, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, వైసిపి నాయకులు షేక్ అబ్దుల్ రవూఫ్, గొంటు శ్రీనివాసరెడ్డి, బివి రెడ్డి, షేక్ కరిముల్లా, మానుకొండ శేషిరెడ్డి, ఎన్ శ్రీకాంత్, మోహిద్దిన్, శ్రీకాంత్‌రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి హస్టల్‌లో వసతులు పరిశీలించిన బిజెపి నాయకులు



చిలకలూరిపేట, జనవరి8, ప్రభాతవార్త: పట్టణంలో రాష్ట్ర బిజెపి ఆదేశాలమేరకు రాష్ట్ర ప్రోగ్రాం కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు సూచనలతో ఆదివారం బిసి సంక్షేమ బాలుర హస్టల్‌ను బిజెపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా హస్టల్‌లో ఉన్న కిచెన్ రూంను పరిశీలించి అనంతరం అక్కడ విద్యార్థులను, హస్టల్ వార్డెన్‌ను కలసి స్దితిగతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఓబిసి అధ్యక్షుడు కుప్పం కళ్యాణ దుర్గారావు, ఓబిసి రాష్ట్ర నాయకలు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అన్నపురెడ్డి లక్ష్మణ్, బిజెపి నాయకులు అడుసుమల్లి వెంకటేశ్వరరావు, బాలకృష్ణ, రాయుడు, పొత్తూరి బ్రహ్మనందం, ఊటికొండ నాగేశ్వరరావు, యం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# జెవివి ఆధ్వర్యంలో ఖగోళ శాస్త్రవేత్త స్టీఫెన్ విలియం హకింగ్ జయంతి



చిలకలూరిపేట, జనవరి8, ప్రభాతవార్త:

పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ హస్టల్‌లో ఆదివారం జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఖగోళ శాస్త్రవేత్త స్టీఫెన్ విలియం హకింగ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధిగా సాహితి విమర్శకలు డాక్టర్ పివి సుబ్బారావు పాల్గొని జెవివి అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు రాసిన స్టీఫెన్ హకింగ్ జీవిత చరిత్ర కాలయోధుడు పుస్తకాన్ని ఆవిష ్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ దంతవైద్యులు పేర్ని కృష్ణమోహన్, విద్యార్దులకు దంత సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భామా ఫ్యాషన్స్ అధినేత కె వెంకటరత్నం దంపతులు హస్టల్ గ్రంధాలయానికి 40 రకాల జెవివి ప్రచురణలు పుస్తకాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు, కోశాధికారి గురులింగం, హస్టల్ వార్డెన్ కోట రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

విజయపురిసౌత్, జనవరి 8 ప్రభాతవార్త :

విజయపురిసౌత్‌లోని లంకమోడు మత్స్యకారుల కాలనీలో నూతనంగా నిర్మించనున్న శ్రీ సీతారామాలయం దేవాలయ నిర్మాణానికి మాచర్ల మండల అధ్యక్షులు బూడిద మంగమ్మ కుమారుడు బూడిద శ్రీనివాసరావు రూ.లక్ష విరాళం ఆదివారం అందజేశారు. తన సొంత నిధులను వెచ్చించి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన శ్రీనివాసరావుకు గ్రామ పెద్దలు, దేవాలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.



# మహిళా సమస్యల పరిష్కారానికి తెదేపా కృషి

**: డాక్టర్ అరవింద్‌బాబు**



నరసరావుపేట టౌన్, జనవరి 8 ప్రభాతవార్త : మహిళా సమస్యల పరిష్కారానికి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆదివారం మహిళా జాగృతి కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయన్నారు. సామాన్య ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారని వివరించారు. రాష్ట్రంలో ఖచ్చితంగా మార్పు రావాల్సిందేనన్నారు. మహిళల చైతన్యంతో మార్పు సాధ్యమవుతుందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని మహిళలు గద్దె దింపాలని డాక్టర్ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు విజేత, కృష్ణప్రియ, లక్ష్మి, ఉదయశ్రీ, నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మాజీమంత్రి కాసు పర్యటన



రొంపిచర్ల, జనవరి 8 ప్రభాతవార్త : మండలంలో మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలువురిని కలిసి క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. సుబ్బయ్యపాలెం గ్రామంలో మాజీ సర్పంచ్‌లతో పాటు ముఖ్య నాయకులను కలుసుకున్నారు. ఆత్మీయ సమావేశం సందర్భంగా తమ హయాంలో చేసిన అభివృద్ధిని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ గ్రామ ప్రజలకు అండగా ఉంటామని, ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గెల్లి సుబ్బారెడ్డి, అన్నెం పున్నారెడ్డి, పడాల చక్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాపుల సంక్షేమం, అభివృద్ధిని చేసింది సిఎం జగన్

నరసరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త : రాష్ట్రంలో కాపుల సంక్షేమం, అభివృద్ధి చేతల్లో చేసి చూపించింది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వలన కాపులకు ఒరిగింది ఏమి లేదన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకొని అభివృద్ధిలోనూ, సంక్షేమంలోనూ, రాష్ట్ర పాలనలోనూ, రాజకీయంగానూ కాపులకు పెద్దపీట వేసింది సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబునాయుడుతో పవన్‌కళ్యాణ్ భేటీ కావడంపై ఎమ్మెల్యే గోపిరెడ్డి స్పందించారు. కాపు సోదరులు ఒక్కసారి ఆలోచించాలని కోరారు. చంద్రబాబు పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా ఒప్పుకుంటారా అని ప్రశ్నించారు. కేవలం తన వ్యక్తిగత అవసరం కోసం కాపులను, జనసేన పార్టీని చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం కోసం అప్పగించడం వారి ఓట్లను తీసుకెళ్ళి తెలుగుదేశంపార్టీకి వేయించడం ఎంతవరకు సమంజసమన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో నలుగురు రెడ్డి సామాజిక వర్గం వారు ఉంటే నలుగురు కాపు సామాజిక వర్గం వారు ఉన్నారన్నారు. అన్ని రంగాలలో వారికి పెద్దపీట ముఖ్యమంత్రి జగన్ వేశారని తెలిపారు. కాపులు రిజర్వేషన్ల కోసం ముద్రగడ పద్మనాభం పోరాటం చేస్తే ఆయనపై చంద్రబాబునాయుడు పోలీసులతో అక్రమ కేసులు పెట్టించారని, వారి కుటుంబసభ్యులను నానా మాటలు అన్నారని తెలిపారు. 2014లో బిజెపి, జనసేన, చంద్రబాబు కలిసి పోటీ చేశారని, 2019లోనూ అదే పోటీ మూడు పార్టీలో చేయడం జరిగిందన్నారు. పవన్‌కళ్యాణ్ చంద్రబాబు దత్తపుత్రుడు అని మరోసారి రుజువైందన్నాని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలిపారు.

# బిజెపి నాయకుల సమావేశం



నరసరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త : బిజెపి పట్టణ అధ్యక్షులు రంగిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బిజెపి నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి పల్నాడు జిల్లా నూతన అధ్యక్షులు ఆలోకం సుధాకర్‌బాబును నాయకులు, కార్యకర్తలకు పరిచయం చేశారు. పల్నాడు జిల్లా ఇన్‌చార్జి టి.ఉమామహేశ్వరరాజు, పల్నాడు నాయకులు వల్లెపు కృపారావు, నలబోతు వెంకట్రావు, మేడికొండ కబిరెడ్డి, ఇత్తడి కిరణ్, కామినేని హనుమంతరావు, అమ్మ జిలానీ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొని మాట్లాడారు. పల్నాడు జిల్లాలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా పార్టీ శ్రేణులకు, నాయకులకు, ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు.

# ప్రశ్నించే గోంతును నొక్కేందుకే జీవో నంబర్ వన్

**రద్దుచేయాపోతే తగిన మూల్యం చెలించుకోవాల్సిందే ...!**

దాచేపల్లి, జనవరి 8, ప్రభాతవార్త: ప్రశ్నించే గొంతుకను నొక్కేందుకే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం జీవో నంబర్ వన్ తెరమీదకు తీసుకొచ్చిందని జీవో నంబర్ వన్ రద్దు చేయకపోతే తగిన మూల్యం చెల్లించుకోవసి వస్తుందని దాచేపల్లి జనసేన మండల అధ్యక్షులు మందపాటి దుర్గారావు అన్నారు. ఆదివారం మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కూడా ఈ జీవో అమల్లోకి తెచ్చి ఉంటే జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర చేసేవాడా..ముఖ్యమ ంత్రి అయ్యువాడా అని ప్రశ్నించారు. మ ంత్రి రోజా 9వ స్దానంలో వున్న పర్యాటకశాఖను 18వ స్దానంలోకి తీసుకెళ్ళిందని విమర్శించారు. రాష్ట్రంలోనూ దేశంలోనూ సేవా సంపన్నుడు ఎవరన్నా ఉన్నారంటే అది ఒక్క చిరంజీవి మాత్రమేనని అన్నారు. జగన్మోహన్‌రెడ్డిలాగా వేలకోట్లు, వేల ఎకరాలు దోజుకొని జైలుకు వెళ్ళోచ్చినవాడు కాదని ఘాటుగా విమర్శించారు. చిరంజీవి మీద పవన్ కళ్యాణ్ మీద నోటికి వచ్చినట్లు విమర్శలు చేస్తే మీ ఇంటికి వచ్చి వీరమహిళలతో కొట్టిస్తామని హెచ్చరించారు. చిరంజీవిని, పవన్ కళ్యాణ్‌ని విమర్శిచారో వారు 2024 ఎన్నికల్లో ఓడిపోయి వీధి నాటకాలు వేసుకునే దిక్కులేక, తింటానికి తిండిలేని పరిస్తితి ఎదురైతే ఆరోజు కూడా చిరంజీవి ఏమి మనసులో పెట్టుకోకుండా మీకు సహాయం అందించే గుణం మెగా కుటుంబానిదని అన్నారు. ఈ కార్యాక్రమంలో జనసేన కార్యకర్తలున్నారు.



# ఎస్ఎస్ఎన్ కళాశాల పూర్వ విద్యార్థుల భేటీ



నరసరావుపేట టౌన్, జనవరి 8 ప్రభాతవార్త : ఎస్ఎస్ఎన్ కళాశాలలో పూర్వ విద్యార్థుల భేటీ 36 ఏళ్ళ తర్వాత ఆదివారం జరిగింది. కళాశాలలో 1983-1986 బ్యాచ్ బిఏ విద్యార్థులు భేటీ అయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ మల్లయ్య, లైబ్రేరియన్ కె.వి.కె.రామారావు, అధ్యాపకులు హరిహరనాథశాస్త్రీ, శివధర్మశాస్త్రీ మాట్లాడారు. పూర్వ విద్యార్థులు సమాజంలో సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ సి.హెచ్.శ్రీనివాసరావు, కె.కృష్ణ, ఫైర్ ఆఫీసర్ హనుమంతరావు, ఫారెస్ట్ ఆఫీసర్ హుస్సేన్, ఎక్సైజ్ డిఎస్పీ శ్రీనివాసరావు, న్యాయవాది బేగం, రాయుడు, సాంబశివరావు పాల్గొని మాట్లాడారు.

# ఎదుటివాళ్ల కష్టాలకు సాయం..



యవ్వనం ఎంతో అందమైన సమయం. జాగ్రత్తగా కనిపెట్టాల్సిన వయసు కూడా. శరీరంలో, మానసికంగా వచ్చే మార్పులు ఎన్నో! పిల్లలు వాటిని పంచుకోలేరు. చెబుదామన్నా వినేవారుండరు. ఫలితమే మానసిక సమస్యలు. వారి సమస్యలను విని, సరైన మార్గంలో నడిపిస్తున్నారు ఉలగమ్మాల్.

ఆమెకు పదినెలల వయసులో పోలియో సోకింది. ఒక చేయి, కాలు పడిపోయాయి. చుట్టూ ఉన్నవారి జాలి చూపులు, తోటివారి హేళనల మధ్యే పెరిగారు. కానీ తల్లిదండ్రులు ఆవిడని ప్రోత్సహించారు. చికిత్స ఇప్పించడంతోపాటు పెద్ద చదువులు చదివేలా ప్రోత్సహించారు. నెమ్మదిగా నడవడం మొదలుపెట్టారు. పూర్తిగా చదువుపై దృష్టిపెట్టారు. వీళ్లది తమిళనాడులోని తిరునెల్‌వెలి. నాన్నకి ప్రైమరీ స్కూలుండేది. తనకు 20 ఏళ్లు వచ్చేనాటికే పేదపిల్లలకు ఉచితంగా చదువు చెప్పేవారు. ఆ సమయంలోనేఎదుటివాళ్ల కష్టాలు ఒప్పిగ్గా వినడం, ఆవిడకు తోచిన సాయం చేసేవారు. దీంతో స్నేహితుల్లో, చుట్టుపక్కల వారిలో మంచి పేరొచ్చింది.

ఎంకాం, ఎంఫిల్, కౌన్సెలింగ్ అండ్ సైకోథెరపీలో ఎంఎస్‌సి చేసి, చెన్నైలో ప్రముఖ ఐఎఎస్/ఎపిఎస్ అకాడమీలో బోధకురాలయ్యారు. 14 ఏళ్లు పనిచేశాక యువతరం ఇబ్బందుల్ని చూసి, వారికి సాయపడాలనుకున్నారు.

'టీనేజీలోకి రాగానే వాళ్లని పెద్ద పిల్లలుగా భావించేస్తాం. వాళ్లకి అన్నీ తెలుసన్న భావనలో ఉంటాం. కానీ వాళ్లేమో శరీరక, మానసిక పరంగా వచ్చే మార్పులతో గజిబిజిలో పడిపోతారు. ఎవరికి చెప్పుకోవాలో తెలియక తమలో తామే నలిగి పోతుంటారు. తమకంటూ ఎవరూ లేరన్న ధోరణిలోకి వెళ్లిపోయి ఒత్తిడికి గురవుతారు. మానసిక సమస్యల బారినా పడతారు. వాళ్ల సమస్యలు వింటూనే భావోద్వేగాలపై పట్టు, ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యాయామంతో పాటు సమస్యా పరిష్కారం, ఇతరులతో ప్రవర్తించే తీరువంటి వాటిపై శిక్షణ ఇస్తా. వాళ్లకి ఇది చేయమని చెప్పడం కాదు. వాళ్లకేం కావాలో తెలుసుకొని దాని ప్రకారం పరిష్కారం సూచిస్తా. మొత్తంగా స్వీయ బాధ్యతను తెలిసేలా చేస్తా'నంటారు 56 ఏళ్ల ఉలగమ్మాల్. ఇప్పటివరకూ 200 పాఠశాలల్లో 30 వేలకు పైగా మందికి శిక్షణించ్చారావిడ. యవ్వనంలోకి అడుగుపెట్టిన పిల్లలపై తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులకీ సమాన బాధ్యత ఉంటుంది. వాళ్లని కనిపెట్టుకొని ఉంటూనే అవసరమైన సాయం చేయగలిగితే వాళ్లని విజయపథాన నడిపించొచ్చు అంటారీవిడ. ❑

# 24వ పాశురం



అన్రి ఇవ్వులకమళన్దాయ్! అడిల్‌పోత్తి,
చ్చెన్రంగు తెన్రిలంగై శెత్తాయ్! తిఱల్ పోత్తి,
పొన్ర చ్చగడ ముత్తైతాయ్! పుకళ్‌పోత్తి
కన్రు కుణిలా వెఱిందాయ్! కళల్‌పోత్తి
కున్రు కుడైయా వెడుత్తాయ్! గుణమ్‌పోత్తి
వెన్రుపగై కెడుక్కుమ్ నిన్‌కైయిల్ వేల్‌పోత్తి,
ఎన్రెన్రున్ శేవగమే యేత్తిప్పఱై కొళ్వాన్,
ఇన్రు యామ్ వన్దోం ఇరంగేలో రెమ్బావాయ్!

ఇరవై నాల్గవ పాట
ఆనాడు ఈ భూమినంత కొల్చి

## తిరుప్పావై

అద్భుతంబునముంచె, ఆ దివ్యపాదమున శ్రీమంగళం
శౌర్య రూపము దాల్చి స్వర్ణలంకను చేరి,
రాక్షసాదులు తుంచె,
ఆ భుజ బలమునకు జయమంగళం
కపటి శకటాదుల కాలితో తన్ని
బంతులాడిన ఆ పైడి పాదములకు శుభమంగళం
గోవర్ధనంబెత్తి గోటిపై నిలిపి
గొడుగుగా పట్టిన గొప్పగుణదామునకు శ్రీమంగళం
నీ చేతిబల్లెమునకు శుభమంగళం
నీలిమేఘశ్యామ! నినుకోరి వచ్చితిమి
కరుణతో మము చూడు కమలనాభ
మేము నోచిన మా నోము పండునట్లు.

**భావం:** బలి చక్రవర్తి దగ్గర నుండి మూడడుగుల దానము స్వీకరించి కొలిచిన నీ పాదములకు మంగళం. రామావతారములో దక్షిణ దిశ యందు అందమైన లంకానగరమును ధ్వంసమొనర్చిన నీ బలమునకు మంగళము. కృష్ణావతారములో శకటరూపములో నున్న రాక్షసుని కాలితో తన్ని వాని ప్రాణములు తీసిన కీర్తికి మంగళము. అదే అవతారములో దూడరూపమున నున్న రాక్షసుణ్ణి కాళ్లతో పట్టుకుని వడిసెలలో రాయివలె విసిరి వెలగచెట్టు రూపమున నున్న మరొక రాక్షసుణ్ణి చంపిన నీ పాదములకు మంగళం. గోవర్ధన పర్వతమును ఎత్తి అందరిని రక్షించిన నీ గుణమునకు మంగళము. గోవర్ధన పర్వతమును ఎత్తి అందరిని రక్షించిన నీ గుణమునకు మంగళము. శత్రువులనందరిని చంపిన నీచేతిలోని వేలాయుధమునకు మంగళము. నీ వీరచరితమును స్తుతిస్తున్నాము. 'పఱ'యను సాధనమును పొందుటకు వచ్చినాము. అనుగ్రహింపుము. **ఫలం:** శుభప్రదమైన జీవితం.

# ఇంటికి 'అరోమా థెరపీ'!



ఇంట్లో గాలి సరిగ్గా ప్రసరించకపోవడం, కిచెన్‌లో పదార్థాల వ్యర్థాలు, దుస్తులు పరిశుభ్రంగా లేకపోవడం, పెంపుడు జంతువుల శుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహించడం.. ఇలా ఇంట్లో దుర్వాసనలకు కారణాలు చాలానే ఉంటాయి. అయితే వీటి నుంచి తాత్కాలిక ఉపశమనం కోసం చాలా మంది పరిమళాలు వెదజల్లే ఎయిర్ డిఫ్యూజర్లు, రూమ్ ఫ్రెష్‌నర్లు ఉపయోగిస్తుంటారు. వీటివల్ల సువాసనల మాటేమో గానీ.. వీటి నుంచి వెలువడే రసాయనాలు, ఘాటైన వాసనల వల్ల శ్వాస సంబంధిత సమస్యలే ఎక్కువా తలెత్తుతున్నాయని చెబుతున్నారు నిపుణులు. అందుకే ఇంట్లో సహజసిద్ధమైన పరిమళాలు వెదజల్లేలా పలు చిట్కాలు పాటించడం ఉత్తమం అంటున్నారు. మరి అదెలాగో తెలుసుకుందాం.




**ఆయిల్ బర్నర్స్.....** ఇంట్లోని దుర్వాసనలు దూరం చేసి పరిమళాలు నింపడానికి చాలామంది అత్యవసర నూనెల్ని ఉపయోగించడం మనకు తెలిసిందే! అయితే వీటి గాఢత ఎక్కువగా



ఉంటుంది కాబట్టి ఆవిరి రూపంలో ఉపయోగించడమే మంచిదంటున్నారు నాపుణులు. ఇందుకోసం వివిధ డిజైన్లలో రూపొందించిన ఆయిల్ బర్నర్స్ ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్నాయి. వీటికి కింది భాగంలో ఉండే చిన్న రంధ్రంలో క్యాండిల్/దీపం అమర్చుకోవడానికి వీలుగా ఉంటుంది. ఇక పైభాగంలో ఒక బౌల్ లాంటిది అమరి ఉంటుంది. అందులో నీళ్లు నింపి.. కొన్ని చుక్కల ఏదైనా అత్యవసర నూనె వేయాలి. ఇప్పుడు కింది నుంచి దీపం వెలుగుతున్న కొద్దీ ఆ వేడికి నూనె మిశ్రమం వేడెక్కి క్రమంగా ఆవిరవుతుంటుంది. తద్వారా పరిమళాలు వెదజల్లుతుంది. ఇలా బౌల్‌లో మిశ్రమం అడుగంటిన కొద్దీ తిరిగి నింపుతుండాలి. ఇలాంటి ఆయిల్ బర్నర్స్ లోకరెంట్‌తో పనిచేసేవి కూడా మార్కెట్లో దొరుకు తున్నాయి. వీటిని ప్రతి గదిలోనూ అమర్చుకొని ఇంటిని పరిమళభరితం చేసుకోవచ్చు.

**అత్యవసర నూనెలతో ఇలా!...** ఆయిల్ బర్నర్స్ తోనే కాకుండా.. ఇతర పద్ధతు ల్లోనూ అత్యవసర నూనెలతో ఇంట్లో పరిమళాలు నింపచ్చు. ఇందు కోసం.. బాటిల్ లో నీరు నింపి కొన్ని చుక్కల ఏదైనా అత్య వసర నూనెను వేయాలి. ఆపై షేక్‌చేసి. దాన్ని స్ప్రే బాటిల్‌లో నింపుకోవాలి. ఇంట్లో దుర్వాసనలు వెదజల్లే చోట లేదంటే ఇల్లంతా కూడా ఈ మిశ్రమాన్ని స్ప్రే చేసుకో వచ్చు. ఇక తేమ కారణంగా అల్మరాల్లో నుంచి దుర్వాసన వస్తుంటే.. కాటన్ బాల్స్‌పై కొన్ని చుక్కల అత్యవసర నూనె వేసి లేదంటే స్ప్రే బాటిల్‌తో స్ప్రే చేసి.. వాటిని అల్మరా/ కప్‌బోర్డ్ మూలల్లో ఉంచితే ఫలితం ఉంటుంది.

**అగర్‌బత్తీలకు బదులు .....** ఇంట్లో దుర్వాసనల వస్తుంటే చాలామంది ముందుగా చేసే పని.. అగర్‌బత్తీలు వెలిగించడం. నిజానికి వీటి నుంచి సువాస నలు వెదజల్లినా.. వాటి తయారీలో వాడిన కొన్ని



రసాయన పదా ర్థాలు వాతావరణంలోకి చేరి.. కళ్లలో మంట, చర్మంపై దురద.. వంటివి వస్తుంటాయి. కాబట్టి వీటికి ప్రత్యామ్నాయంగా, సహజసిద్ధంగా తయారైన డిఫ్యూజర్ స్టిక్స్ ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి. వెదురు, చార్‌కోల్, తాటిచెట్టు బెరడు.. వంటి సహజసిద్ధమైన పదార్థాలు ఉపయోగించి.. మూలికలు, పువ్వుల నుంచి తీసిన నూనెను జతచేసి వీటిని తయారు చేస్తారు. అగర్‌బత్తీ స్టిక్స్‌ని పోలి ఉండే వీటిని వెలిగించడం వల్ల గదిలో పరిమళాలు వెదజల్లుతాయి. అలాగే ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యా ఉండదు.



**సెంటెడ్ క్యాండిల్స్....** ఇంట్లో దుర్వాసనలు దూరం చేయడంతో పాటు ఒత్తిడిని తరిమికొట్టి మానసిక ప్రశాంతతను అందించడంలో సెంటెడ్ క్యాండిల్స్ ముందుంటాయి. అందుకే చాలామంది వీటిని వెలిగించుకొని సేదతీరు తుంటారు. అయితే వీటిలోనూ సహజసిద్ధమైనపదార్థాలతో తయారుచేసిన క్యాండిల్స్ మార్కెట్లో దొరుకు తున్నాయి. వీటిలోనూ విభిన్న డిజైన్లలో రూపొందించి నవి ఎంచుకుంటే.. ఇటు ఇంట్లో పరిమళాలు నింపచ్చు. అటు ఇంటిని ఆకర్షణీయంగానూ మార్చచ్చు. వీటన్నింటితో పాటు పరిమళాలు వెదజల్లే పూల మొక్కలు, ఇండోర్ ప్లాంట్స్‌ని కూడా ఇంట్లో అక్కడక్కడా ఏర్పాటుచేసు కోవచ్చు. ❑

# మేకప్ కిట్ శుభ్రం..

మేకప్ మీద ఎంత శ్రద్ధ పెడతామో, మేకప్ కిట్ పరిశుభ్రత మీద కూడా అంతే శ్రద్ధ పెట్టాలి. మేకప్ బ్రష్, లిప్‌స్టిక్ అప్లికేటర్ ఐ లైనర్.. ఇలా మేకప్ సామగ్రిని వీలు ఇక్కినప్పుడల్లా శుభ్రం చేసుకోవాలి. ప్రస్తుతం కరోనా వ్యాప్తి కొనసాగుతూనే ఉంది. కాబట్టి వాటిని శానిటైజ్ చేసి ఉపయోగించడం అన్ని విధాలా మంచిది.

**స్పాంజి, బ్రషెస్ :** ఆల్కహాల్ ఉన్న శానిటైజర్‌ను స్ప్రే చేసి స్పాంజి, బ్రషెస్‌ను శుభ్రం చేసేశాం అనుకోవద్దు. మేకప్



బ్రష్‌లను వారానికి ఒకసారి శుభ్రం చేయాలి. మీరు తరచుగా ఉపయోగించే షాంపూతోనే బ్రష్, స్పాంజిలను కడగాలి. పూర్తిగా ఆరిన తరువాత వాటిపై శానిటైజర్ చల్లి. వైప్స్‌తో తుడవాలి.

**లిపిస్టిక్ :** లిపిస్టిక్ రుద్దుకోవడం పూర్తయిన ప్రతిసారి పరిశుభ్రమైన వైప్స్‌తో లిపిస్టిక్ హోల్డర్‌ను తుడవాలి. లిప్ పెన్సిల్ వాడేటప్పుడు కూడా.

**మస్కారా వాండ్ :** మిగతా వాటికన్నా కాటుకను శానిటైజ్ చేసేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలి. మస్కారా వాండ్‌ను ఆల్కహాల్ ఉంటే ఆది కంటి ఇన్‌ఫెక్షన్లకు కారణముతుంది. దురద, మంట కూడా ఏర్పడుతుంది. ఒకే వేళ మస్కారా వాండ్‌తో కరోనా వస్తుందనే భయం ఉంటే దానిని పడేసి, కొత్తది తీసుకోవాలి.

**పౌడర్స్ :** ఇవి చాలా వరకు సురక్షితమే. పౌడర్ ఫౌండేషన్ లేదా బ్లషెస్ మీద ఆల్కహాల్ ఉన్న స్ప్రేను బాగా దగ్గర నుంచి స్ప్రే చేయకూడదు. పై పొరను తొలగించి, దూరం నుంచి స్ప్రే చల్లి, ఆరిన తరువాత మూత పెట్టాలి. ❑

# వింత సౌందర్య చికిత్సలు

పూర్వం చర్మ అందంగా కనిపించాలంటే ఒంటికి సగ్గుపిండి, పసుపు.. వంటివి రాసుని నలుగుపెట్టుకుని స్నానం చేసేవారు. కానీ నేడు పరిస్థితి అలా లేదు. బ్యూటీపార్లర్లు, స్పాలకు వెళ్తున్నారు. అక్కడ రకరకాల సౌందర్యం చికిత్సలు చేయంచుకుంటున్నారు. అయితే ఈ మధ్య ఈ సౌందర్య చికిత్సలు వింతగా తయారయాయి. ఎంతలా అంటే మన ఊహకు అందనంత.



జలగలు రక్తాన్ని పీల్చు తాయని తెలుసు. అలాంటిది శరీరంపై పాకించుకుంటే అమ్మో! అనకుండా ఉండ గలమా? కానీ వివిధ దేశాల్ల కొన్ని బ్యూటీ స్పాలలో ఈ తరహా థెరపీ ఉంది. దీనిని లీచ్ థెరపీ అంటారు. ఈ చికిత్సల పదుల సంఖ్యలో ముఖంపై జలగలిన వదులుతారట. జలగలు చర్మంపై పొరల్లో ఉండే చెడు రక్తాన్ని పీల్చేస్తాయట.

ఇవి కొన్ని మాత్రమే.. తేనెటీగలతో కుట్టించు కోవడం, మనిషి రక్తాన్ని ముఖానికి రాసుకోవ డం, పాములు తేళ్ల నుంచి తీసే విషంతో ఫేషియల్స్, బీరు వైనూ, కాఫీ, టీ.. స్నానాలు ఇలా ఎన్నో రకాల సౌందర్య చికిత్సలు పాశ్చా త్య దేశాల్లో అందుబాటులో ఉన్నాయి. జపాన్ నైటింగేట్ పక్షి వేసే రెట్టలు ఎండాక, ఆ పొడిని బియ్యం కడిగిన నీటిలో కలిపి ముఖానికి రాసుకుంటారు. చర్మ సమస్యలని దూరం చేసుకొనేందుకు ఈ రకం షేషియల్ వేసుకుంటారట.

జపాన్‌తో పాటు మరికొన్ని దేశాల్లో స్నెయిల్ ఫేషియల్స్ అనే కొత్త రకం చికిత్స చేస్తు న్నారు. అంటే నత్తను ముఖంపై పాకించ కోవడం. నత్త పాకేటప్పుడు జిగట పదార్థాన్ని విడుదల చేస్తుందన్న విషయంతెలసింద ఆ ద్రవంలో చర్మంపై ముడుతలు పడకుండా చెయ్యగల ఔషధ గుణాలు ఉన్నాయట. ఫిలిప్పీన్స్, ఇతర దేశాల్లో కోరలు పీకిన పాములు, కొండ చిలువల్ని శరీరంపై పాకించి మసాజ్ చేస్తున్నాయి కొన్న స్పాలు. దీనివల్ల ఒత్తిడి దూరమవుతుంది. శరీరానికి విశ్రాంతి కూడా అందుతుందట. ❑


## చెలి చిట్కా

దోశలు మెత్తగా దూదిలా ఉండాలంటే.. కప్పు బొంబాయి రవ్వను తీసుకుని జావకాచి చల్లార్చి దోశ పిండిలో కలిపితే చాలు. ❑



# అరటికాయ మసాలా కూర

**కావలసినవి :** అరటికాయలు–2, చింతపండు– నిమ్మకాయంత (పావు గ్లాసు నీళ్లల్లో నానబెట్టుకోవాలి), ఉల్లి తరుగు– పావు కప్పు, నూనె–4 టీస్పూన్లు, ఉప్పు–తగినంత, కొత్తిమీర–చిన్న కట్ట, మసాలా కోసం: ఎండుమిర్చి–5, ధనియాలు–2 టీస్పూన్లు, జీలకర్ర–అరటీ స్పూను, లవంగాలు–5, వీటన్నిటినీ కూర చేయటానికి గంట ముందు, పావు గ్లాసు నీళ్లలో నానబెట్టుకోవాలి.



**తయారీ :**
- అరటి కాయల పై చెక్కు తీసి, చిన్నచిన్న ముక్కలుగా తరిగి, ఆ ముక్కల్ని ఒక గిన్నెలో వేసకుని ముక్కలు మునిగే వరకు నీళ్లు పోసి, కొద్దగా ఉప్పువేసి మీద మెత్తగా ఉడికించి నీళ్లు వార్చు కోవాలి.
- ఉడికిన ముక్కలపై పావు స్పూను పసుపు వేసుకోవాలి.
- ముందుగా నానబెట్టిన ధనియాలు, జీలకర్ర, ఎండుమిర్చి, లవంగాలకు తగినంత ఉప్పు, చింతపండు జతచేసి మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి.
- ఉల్లి తరుగును కూడా మీక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి.
- మసాలా ముద్దను ఒక గిన్నెలోకి తీసుకోవాలి.
- స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, ఉడికించి సిద్ధంగా ఉంచుకున్న అరటకాయ ముక్కలను వేసి మూతపెట్టి ఐదు నిమిషాలు మగ్గనివ్వాలి సిద్ధంగా ఉంచుకున్న మసాలా జతచేసి, మరో ఐదు నిముషాలు మసాలా పచ్చి వాసన పోయేవరకు ఉంచాలి.
- కొత్తిమీరతో అలంకరించి, కూరను గిన్నెలోకి తీసుకోవాలి. ❑

# వారికో ఛాయిస్ ఇవ్వండి..

ప్రతి తల్లిదండ్రులకీ బిడ్డలపై ప్రేమ ఉంటుంది. కొందరు అసలు తమ పిల్లలకు కష్టమే తెలియకుండా పెంచాలను కుంటారు. ఇంకొం దరు వారు అడగకుండానే అన్ని అవసరాలూ తీర్చేస్తుంటారు. ఈ రెండూవారికి లోకజ్ఞానం తెలియ న్వివు. నిర్ణయాల్లోనూ ఇతరులపై ఆధారపడే పరిస్థితి తెచ్చుకుంటారు. అలాకాకూడదంటే..



- పెద్దలు ఎప్పుడూ.. చిన్నారుల భవిష్యత్తు బాగుండాలని కోరుకోవాలి. అంటే కష్టనష్టాలకు వెరవకుండా.. నిలబడగలిగే వ్యక్తిత్వాన్ని వారికి అలవాటు చేయాలి. భావోద్వేగాలను అదుపు చేసుకోవడం నేర్పాలి.
- పిల్లల ఇష్టాయిష్టాలను అర్థం చేసుకోవాలి. అలాగని వారు కోరిందల్లా సులువుగా అందుతుంటే.. శ్రమించే అలవాటుని తగ్గించుకుంటారు. క్రమంగా ఏది సంపాదించాలన్నా సులువైన దారులను వెతుక్కుంటారు. అది వారి జీవన శైలినీ, జీవితాన్నీ కూడా ప్రభావితం చేయొచ్చు. అందుకే అవసరానికి మించి పిల్లలు ఏది కోరుకున్నా.. చిన్న టాస్క్‌లు ఇచ్చి పూర్తిచేస్తేనే అని చెప్పండి. ఇది వారిలో స్వయంకృషిని అలవాటు చేస్తుంది.
- పెద్దల అలవాట్లు, ఆలోచనలే పిల్లల పైనా ప్రభావం చూపిస్తాయి. అందుకే మీరు ముందు క్రమశిక్షణ ను, నీతి నిజాయతీలను అలవరుచు కోండి. ఆడంబరంగా మాట్లాడటం, ఎదుటివారిని కించ పరచడం వంటివేవీ చేయొద్దు. మీ బిడ్డలు అలా చేస్తుంటే.. కచ్చితంగా ఆ తీరుకి అడ్డుకట్ట వేయండి. అప్పుడే నిరాడంబరత్వం వారికి అలవడు తుంది. ❑


# ముత్యాల ముగ్గు





సుమతి ఉన్నవ
విద్యానగర్
హైద్రాబాద్

17 చుక్కలు
5 వరుసలు
ఇటు అటు వదిలి
5 వరకు



పావని ఆర్
గుబ్బంగూడ
హైద్రాబాద్

15 చుక్కలు
5 వరుసలు
ఇటు అటు వదిలి 5 వరకు

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com

# జోషిమఠ్ ప్రకృతి వైపరీత్యంపై ఉన్నతస్థాయి సమీక్ష

**స్వయంగా పర్యవేక్షిస్తున్న ప్రధాని మోడీ**

**ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి పర్యటన**

**600 కుటుంబాలను ఖాళీ చేయించిన యంత్రాంగం**



**న్యూఢిల్లీ, జనవరి 8:** ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్‌లో ఇళ్లు కుంగిపోతుండటం, ప్రజలు నివాసాలను వీడి ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిపోతుండటంపై ప్రభుత్వం అత్యున్నతస్థాయి సమీక్షను నిర్వహించింది. ప్రధాని కార్యాలయంలోనూ ఉన్నతస్థాయి సమావేశంనిర్వహించారు. ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్‌ప్రాంతంలో భూమి కృంగిపోతుండటం, ఇళ్లకు పలుచోట్ల పగుళ్లు, బీటలు వారుతున్న సంఘటనలపై రాష్ట్రం వ్యాప్తంగా గుబులు రేగుతోంది. ప్రధాని ప్రిన్సిపల్ కార్యదర్శి పికె మిశ్రా ఈ సమీక్షనునిర్వహిస్తున్నారు. వీరితోపాటు కేబినెట్ కార్యదర్శి, ఇతర సీనియర్ అధికారులు, జాతీయ ఉపద్రవ నివారణసంస్థ అధికారులు కూడా ఈ సమీక్షలో పాల్గొన్నారు. జోషిమఠ్‌ప్రాంత జిల్లా అధికారులు, ఇతర ఉత్తరాఖండ్ సీనియర్ అధికారులు విడియోకాన్ఫెరెన్సింగ్ ద్వారా ఈ సమీక్షలో పాల్గొంటారు. ఇప్పటికే ప్రధాని మోదీ ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామితో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంఘటనలో బాధితులకు చేసిన పునరావాసం ఏర్పాట్లు, భద్రతా ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయసమాచారం ప్రకారం వెంటనే దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికలు అమలుచేయాలని, ఇలాంటి ఉపద్రవాల సమయంలో ప్రజలకు మరింతభద్రత కల్పించాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. జోషిమఠ్ సంఘటనపై కార్యాచరణ ప్రధాని స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ఇపుడు కొనసాగుతున్న పనులను కూడా ఆరాతీసినట్లు తెలిపారు. తాజాగా జోషిమఠ్‌ప్రాంతాన్ని కొండచరియలు విరిగిపడే ప్రాంతంగాప్రకటించారు. సుమారు 60 కుటుంబాలను ఈప్రాంతంలో నివాసయోగ్యంకాని ఇళ్లలో ఉంటున్నట్లు తేలింది. వీరందరిని ఖాళీచేయించి తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించారు. చమోలి జిల్లామేజిస్ట్రేట్ హిమాంశు ఖురానా ప్రభావిత ప్రాంతంలో ఇంటింటికీ తిరిగి జరిగిన నష్టాన్ని అంచనావేసారు. బీటలు వారి, పగుళ్లు బారుతున్న ఇళ్లను ఖాళీచేసి వెంటనే తాత్కాలిక కేంద్రాలకు తరలి వచ్చేయాలనికోరారు. ఇళ్లకు బీటలు వారడం, భూమి కుంగిన వైనం సుమారు 1.5 కిలోమీటర్ల దూరం వరకు విస్తరించింది. తాత్కాలిక పునరావాసకేంద్రాలను నాలుగైదు ప్రాంతాల్లో ఏర్పాటు చేసారు. కొన్ని భవనాలు, మరికొన్ని హోటళ్లు, గురుద్వారా, రెండు ఇంటర్మీడియట్ కళాశాలలుకూడా ఇందు కోసం స్వాధీనంచేసుకున్నారు. ఈ ప్రాంతంలోని బాధిత కుటుంబాలన్నింటినీ వీటిలో తరలిస్తారు. ఇక్కడ 1500 మందివరకూ నివసించే వెసులుబాటు ఉంది. జోషి మఠ్‌ప్రాంతంలో ఉన్న శంకరాచార్య మఠ్‌కూడా పగుళ్లు బారుతోంది. జ్యోయతిమఠ్ పాలన యంత్రాంగం ప్రకారం ఈ పగుళ్లు గడచిన 15రోజులనుంచి మరింతపెరిగాయని చెపుతున్నారు. మఠాధిపతి స్వామి విశ్వప్రియానంద మాట్లాడుతూ ఇదొక ప్రకృతి వైపరీత్యం అన్నారు. ఈపవిత్రప్రాంతంలో గడచిన కొన్నేళ్లుగా కొండ చరియలు విరిగిపడుతున్నాయని, ఇపుడు భూమి కుంగుతున్నదని, ఇళ్లన్నీ పగుళ్లుబారుతున్నట్లు ఆమె వెల్లడించారు. బదరీనాథ్, హేమ్‌కుండ్‌సాహిబ్, అంతర్జాతీయ స్కీయింగ్‌కేంద్రం ఔలి వంటి ప్రాంతాలకు వెళ్లేందుకు జోషిమఠ్ ముఖద్వారంగా ఉంటున్నది. ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ జోషిమఠ్‌ప్రాంతాన్ని సందర్శించి తొలి ప్రాధాన్యతగా ముందు పగుళ్లుబారిన ఇళ్లనుంచి నివాసితులను ఖాళీచేయించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితిని స్వయంగా ఆయన పరిశీలించారు. 600వరకూ కుటుంబాలను తక్షణమే ఖాళీచేయాల్సిన అవసరం ఉందన్నారు. భారీగా దెబ్బతిన్న ఇళ్లను వెంటనే కూల్చివేయాలని అధికారులుసైతంప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఎనిమిది మంది నిపుణుల ప్యానెల్ జోషిమఠ్‌లో ఉన్న ఇళ్లకు మరింతగా పగుళ్లు వచ్చాయని, వెంటనే వీటిని కూల్చివేయాల్సిన అవసరం ఉందని సూచించారు. జోషి మఠ్‌ప్రాంతంలో దెబ్బతిన్న ఇళ్లన్నింటినీ అంచనా వేసేందుకు రెండురోజులపాటు ఈ బృందం సర్వే చేసింది.



## చైనాలో జనంపైకి దూసుకెళ్లిన ట్రక్కు

### 19మంది మృతి, 20మందికి గాయాలు

**బీజింగ్, జనవరి 8:** చైనాలో ఓ ట్రక్కు జనంపైకి దూసుకువెళ్లిన ఘటనలో 19 మంది చనిపోగా, 20మంది గాయపడ్డారు. జియాంగ్జీ ప్రావిన్స్‌లోని నాన్‌చంగ్ కౌంటీలో ఆదివారం ఈ దుర్ఘటన జరిగింది. నాన్‌చంగ్ కౌంటీలో టౌలింగ్ గ్రామం వద్ద ఓ వ్యక్తి అంతిమ యాత్ర కోసం రోడ్డు పక్కన టెంట్ వేశారు. అంతిమయాత్రలో పాల్గొనేందుకు జనం గుమికూడిన సమయంలో ఓ ప్రమాదకరంగా ట్రక్కు వారిపైకి దూసుకువచ్చింది. ఈ ఘటనకు ఓవైపు పొగమంచు, మరోవైపు డ్రైవర్ నిర్లక్ష్యం కూడా కారణమని భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన చోట పొగమంచు దట్టంగా అలుముకొని ఉన్నట్టు సిసిటివి ఫుటేజీ ద్వారా తెలుస్తోంది. చైనాలో ఇటీవల రోడ్డు ప్రమాదాలు సర్వసాధారణమయ్యాయి. చైనాలో లూనార్ నూతన సంవత్సరం వేడుకలకు కొవిడ్ నిబంధనలు సడలించడంతో ప్రయాణాలు పెద్దసంఖ్యలో ప్రారంభమయ్యాయి. గత నెల జెంగ్‌ఝూలోని జాతీయ రహదారిపై పొగమంచు కారణంగా వందలాది వాహనాలు ఢీకొన్న ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందారు. గతేడాది సెప్టెంబర్‌లో గ్యూజో ప్రావిన్స్‌లో జరిగిన బస్సు ప్రమాదంలో 27మంది ప్రయాణికులు మరణించారు.



## పోలీసులు నాకు విషం ఇస్తారేమో: అఖిలేష్ యాదవ్

### పోలీసులిచ్చిన టీ తాగేందుకు నిరాకరించిన ఎస్‌పి అధినేత

**లక్నో, జనవరి 8:** సమాజ్‌వాదీ పార్టీ(ఎస్‌పి) అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ఉత్తర ప్రదేశ్ పోలీసులను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆదివారం లక్నోలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్లిన సందర్భంగా ఆయనకు అక్కడి పోలీసులు మర్యాదపూర్వకంగా తేనీరు(టీ) ఇచ్చేందుకు యత్నించారు. అయితే, వారిచ్చిన టీ తీసుకునేందుకు అఖిలేశ్ నిరాకరించారు. ఆ సందర్భంగా అఖిలేశ్ మాట్లాడుతూ 'నేను ఇక్కడి టీ తాగను. మాది మేం తెచ్చుకుంటాం లేదా బయటి నుంచి తెప్పించుకుంటాం. నాకు మీరు విషం కలిపి ఇస్తే పరిస్థితి ఏమిటి..? నేను మిమ్మల్ని నమ్మను' అన్నారు. ఈ వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఈ వ్యాఖ్యలు చేసిన అనంతరం ఆయన తన వెంట వచ్చిన పార్టీ కార్యకర్తల్లో ఒకరిని పిలిచి బయటి నుంచి టీ తేవాలని పురమాయించారు. ఎస్‌పి ట్విట్టర్ ఖాతాను నిర్వహిస్తున్న మనీశ్ జగన్ అగర్వాల్‌ను ఆదివారం హజ్రత్‌గంజ్‌లో పోలీసులు అరెస్ట్ చేసిన నేపథ్యంలో అఖిలేశ్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్లి నిరసన తెలిపారు. ఆ తర్వాత మనీశ్ అగర్వాల్‌ను కలిసేందుకు గోసాయిగంజ్‌జిల్లా జైలుకు వెళ్లారు. పార్టీ ట్విట్టర్ ఖాతాను నిర్వహిస్తున్న మనీశ్‌పై మూడు కేసులు నమోదయ్యాయి. అభ్యంతరకర వ్యాఖ్యల్ని ట్విట్టర్‌లో పోస్ట్‌చేశారని ఆరోపిస్తూ ఈ కేసులు నమోదయ్యాయి. మనీశ్‌ని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించిన ఎస్‌పి నేతలు, కార్యకర్తలు డిజిపి ఆఫీస్ ముందు నిరసన తెలిపారు. మనీశ్‌ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# హిమాచల్‌ప్రదేశ్‌లో కేబినెట్ విస్తరణ

**ఏడుగురు కేబినెట్ మంత్రులు, ఆరుగురు చీఫ్ పార్లమెంటరీ సెక్రటరీల నియామకం, రాజ్‌భవన్‌లో ప్రమాణం చేసిన మంత్రులు, సిపిఎస్‌లు**

**సిమ్లా, జనవరి 8:** హిమాచల్‌ప్రదేశ్‌ముఖ్యమంత్రి సుఖ్‌వీందర్‌సింగ్ సుఖు మంత్రివర్గాన్ని విస్తరించారు. ఏడుగురు ఎమ్మెల్యేలను మంత్రులుగాను, ఆరుగురు ఎమ్మెల్యేలను చీఫ్ పార్లమెంటరీ కార్యదర్శులుగాను నియమించారు. ఏడుగురు ఎమ్మెల్యేలు మంత్రులుగా రాజ్‌భవన్‌లో ప్రనమాణ స్వీకారం చేసారు. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ వీరందరిచేత ప్రమాణం చేయించారు. ఎమ్మెల్యేల మద్దతుదారులు చొచ్చుకుని రావడంతో రాజ్‌భవన్ క్రిక్కిరిసిపోయింది. మంత్రుల్లో ఐదుగురు రాజ్‌పుత్‌లు ఒకరు బ్రాహ్మణుడు కాగా మరొక సభ్యుడు ఎస్‌టి, ఒకరు ఎస్‌సి మరొకరు ఒబిసి కేటగిరీలనుంచి ఎంపికయ్యారు. దహనిరామ్‌శాండిల్, చందర్‌కుమార్, హర్షవర్ధన్ చౌహాన్, జగత్‌సింగ్ నేగి, రోహిత్‌ఠాకూర్, అనిరుద్ సింగ్, విక్రమాదిత్యసింగ్‌లున్నారు. వీరిలో విక్రమ్ గత ముఖ్యమంత్రి వీరభద్రసింగ్ కుమారుడు కావడం గమనార్హం. వీరి ప్రమాణాలుచేసిన వెనువెంటనే ముఖ్యమంత్రి ఆరుగురు ఎమ్మెల్యేలను చీఫ్‌పార్లమెంటరీ కార్యదర్శులు (సిపిఎస్)లుగా నియమించారు. వారుకూడా ముఖ్యమంత్రి సమక్షంలో ప్రమాణస్వీకారం చేసారు. సుందర్‌ఠాకూర్, రామ్‌కుమార్, ఆశిశ్‌భుటైల్, కిశోరిలాల్, మోహన్‌లాల్ బ్రాక్త, సంజయ్ అవస్తిలు ప్రమాణంచేసారు. మంత్రులుగా వీరిని చేర్చుకోవాలని ఒక జాబితాను సిఎం హైకమాండ్‌కు పంపించారు. అయితే ఏడుగురిని మాత్రమే కేబినెట్‌లోకి చేర్చుకున్నారు. అందరుపదిమందిపేర్లను ఒకేసారి ఇవ్వకుండా పార్టీ హైకమాండ్ కొంతపరిశీలనలో ఉంచిందన్నారు. మొట్టమొదటి కేబినెట్ విస్తరణ తర్వాత మరోసారి విస్తరణ ఉంటుందని పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ విస్తరణ ఉంటుందని తేలింది. డిసెంబరులో అధికారంలోకి వచ్చిన తర్వాత సుఖు 11వ తేదీన ప్రమాణంచేసారు. డిప్యూటిసిఎంగా ముఖేష్



అగ్నిహోత్రి ప్రనమాణంచేసారు. అప్పటినుంచి కేబినెట్ విస్తరణ జరగలేదు. గరిష్టంగా 12 మంది మంత్రులతో కేబినెట్ ఏర్పాటుకు వీలుంటుంది. తాను పదిమంది ఎమ్మెల్యేల జాబితాను అందచేసానని, పార్టీ హైకమాండ్ క్లియర్ చేసిన వెంటనే కేబినెట్ ప్రకటిస్తామని సిఎం సుఖు అంతకు ముందు చెప్పారు.

కాగా రాజ్‌భవన్‌లో మంత్రులుగా ప్రమాణంచేసిన ఎమ్మెల్యేల అనుచరుల రాకతో పోలీసులకు ఒకదశలో వారిని కట్టడిచేయడం కూడా కష్టం అయింది. రాజ్‌భవన్ దర్బార్‌హాల్‌మొత్తంక్రిక్కిరిసిపోయింది. అభిమానులు దూసుకుని రావడంతో రాజ్‌భవన్ దర్బార్‌హాలులోని రెండు అద్దాలు కూడా పగిలిపోయాయి. సిమ్లా జిల్లాకు ముగ్గురుమంత్రులు వచ్చారు. దీనితో భారీ సంఖ్యలో అభిమానులు మద్దతుదారులు నినాదాలు చేసుకుంటూ రాజ్‌భవన్‌వద్దకు చేరారు. వీరిని అదుపుచేయడం పోలీసులకు కూడా కష్టం అయింది.

**ఆర్థిక సంక్షోభంలో ఉన్న శ్రీలంకకు సాయంగా**

## 75 బస్సులు అందజేత

### భారత హైకమిషనర్ వెల్లడి

**కొలంబో, జనవరి 8:** ఆర్థిక లోటుతో విలవిల్లాడుతున్న శ్రీలంక దేశానికి ప్రజా రవాణా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో భాగంగా భారత్ ఆ దేశానికి తోడ్పాటునందిస్తున్నది. ఈ మేరకు శ్రీలంకకు భారత్ 75 ప్యాసింజర్ బస్సులను అందజేసింది. పొరుగుదేశానికి చేయూత విధానంలో భాగంగా శ్రీలంకకు భారత్ బహుముఖంగా సహాయం అందిస్తున్నది. 1948లో బ్రిటన్ నుంచి శ్రీలంక స్వాతంత్ర్యం పొందినప్పటి నుంచి ఆ దేశం తీవ్రమైన ఆర్థిక, మానవతా సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్నది. అయితే శ్రీలంకకు ప్రజా రవాణా సదుపాయాన్ని కల్పించడంతో భాగంగా ఆ దేశ ట్రాన్స్‌పోర్టు బోర్డుకు 75 బస్సులను భారత్ హైకమిషనర్ అప్పగించారని శ్రీలంకలోని భారత్ హైకమిషన్ ఒక ప్రకటనలో పేర్కొన్నది. ఆ దేశంలో ప్రజారవాణాలో మౌలిక సదుపాయాలను పటిష్టంచేయడానికి భారత్ సహాయంలో భాగంగా 500 ప్యాసింజర్ బస్సులను సరఫరా చేస్తున్నదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే రుణ రూపేణా శ్రీలంక పోలీసు విభాగానికి 125 ఎస్‌యువి వాహనాలను కూడా గత యేడాది డిసెంబరులో భారత్ అందజేసింది. శ్రీలంక పోలీసు విభాగానికి తీవ్రమైన వాహనాల కొరత ఏర్పడి ఎంతగానో ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. శ్రీలంక దేశ చరిత్రలో తొలిసారిగా 50 బిలియన్ డాలర్లకుపైగా విదేశీ రుణానికి సంబంధించి శ్రీలంక ప్రభుత్వం గత యేడాది మే నెలలో డెట్ డిఫాల్ట్‌గా ప్రకటించింది. గత యేడాదిలో మొత్తంగా ఆ దేశానికి దాదాపు నలుగు బిలియన్ డాలర్ల ఆర్థిక సాయాన్ని భారత్ అందజేసింది. అయితే గత యేడాది జనవరిలోనే శ్రీలంక తీవ్రమైన ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడటానికి క్షీణించిన విదేశీ నిల్వలను మళ్లీ గాడిలో పెట్టేందుకు భారత్ 900 మిలియన్ డాలర్ల రుణాన్ని ప్రకటించింది. ఆ తర్వాత ఆ దేశ ఇంధన కొనుగోలు నిమిత్తం కూడా 500 మిలియన్ డాలర్ల రుణపరపతిని కూడా అందజేసింది. ఆ తర్వాత దానికి 700 మిలియన్ డాలర్లకు పెంచి ఆ దేశానికి ఆర్థికంగా భారత్ చేయూత అందించింది.



## బిజెపిలో చేరితే పాపాలన్నీ పోతాయి!

### పార్టీని గంగానదితో పోల్చిన త్రిపుర సిఎం మాణిక్‌సాహా

**అగర్తలా, జనవరి 8:** త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్‌సాహా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీయైన బిజెపి గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బిజెపిని గంగానదితో పోల్చారు. గంగలో స్నానం చేస్తే పాపాలన్నీ పోయినట్లే, బిజెపిలో చేరితే గతంలో చేసిన పాపాలన్నీ పోతాయన్నారు. తమ పాపాల్ని కడిగేసుకునేందుకు బిజెపిలో చేరాలంటూ ప్రతిపక్ష పార్టీల నేతలకు సూచించారు. దక్షిణ త్రిపురలోని కాక్రాబన్‌లో ఆదివారం నిర్వహించిన జన్ విశ్వాస్ ర్యాలీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 5న త్రిపురలో జన్ విశ్వాస్ యాత్రను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ యేడాది త్రిపుర అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో తాము తిరిగి అధికారంలోకి వస్తామని మాణిక్‌సాహా ధీమా వ్యక్తం చేశారు. బిజెపిని గంగా నదితో పోలుస్తూ..లెనిన్, స్టాలిన్ సిద్ధాంతాలపై నమ్మకం ఉన్నవారు బిజెపిలో చేరాలంటూ కమ్యూనిస్టులకు పిలుపునిచ్చారు. రైలు బోగీల్లో ఇంకా ఖాళీలున్నాయి. ఖాళీ బోగీల్లో కూర్చోండి. ప్రధాని మోడీ మనం చేరాల్సిన గమ్యానికి చేరుస్తార్లు అని మాణిక్‌సాహా అన్నారు. కమ్యూనిస్టులు యేళ్లతరబడి త్రిపురను పాలించారని, వారి హయాంలో ప్రజాస్వామ్యం లేదని, హింస, టెర్రర్ ఎత్తుగడల్ని వారు అనుసరించారని మాణిక్‌సాహా విమర్శించారు. దక్షిణ త్రిపుర జిల్లాలో కమ్యూనిస్టుల హయాంలో ప్రతిపక్షాలకు చెందిన 69మందిని హత్యగావించారని మాణిక్‌సాహా ఆరోపించారు. కాక్రాబన్‌లోనూ పలువురిని హత్యగావించారని ఆయన అన్నారు.

# కతువాలో ప్రవేశిస్తున్న రాహుల్ భారత్ జోడోయాత్ర



**కతువా/జమ్ము,జనవరి8:** ఎఐసిసి మాజీ అద్యక్షుడు రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్ర ఈనెల 20వ తేదీ జమ్ములోని కతువా జిల్లాలోప్రవేశిస్తున్న సందర్భంగా సెక్యూరిటీ అధికారులు అక్కడిభద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. రాహుల్ భారత్‌జోడోయాత్ర హర్యానానుంచి పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో యాత్రను కొనసాగిస్తూ జమ్ము కాశ్మీర్‌లోని కతువాజిల్లాలోకి ప్రవేశి స్తోంది. ఆ తర్వాత అక్కడే పాద యాత్రనిర్వహించి ఈనెల 30వ తేదీ వేసవిరాజధాని శ్రీనగర్‌లో ముగుస్తుంది. రాజ్యసభ ఎంపి పార్టీ ఇన్‌ఛార్జి జమ్ముకాశ్మీర్ నేత కె.రజిని పాటిల్ మాట్లాడుతూ యాత్రను విజయవంతంచేసేందుకు పార్టీ కేడర్ మొత్తం సమాయత్తం అవుతున్నదని స్వతంత్ర భారతావనిలో కనీవినీ ఎరుగని రీతిలో భారీ ఎత్తున కార్యకర్తలను సమీకరించనున్నట్లు పాటిల్‌తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ తన మొత్తం సర్వశక్తులను జోడోయాత్రపైనే ఉంచిందన్నారు. పాటిల్ జమ్ముకాశ్మీర్ అధ్యఓఉడు వికార్ రసూల్ వాని, ఎఐసిసి జాయింట్ కార్యదర్శి మనోజ్‌యాదవ్, భారత్‌జోడో యాత్ర కోఆర్డినేటర్ జిఎ మీర్, పార్టీ సీనియర్‌నాయకుడు తారిఖ్ హామీద్‌కరర్రా లఖన్‌పూర్‌ను సందర్శించి యాత్రచేరుకునే సమయానికి అక్కడ చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షచేసారు. జోడోయాత్ర ఈనెల 30వ తేదీనే జమ్ముకాశ్మీర్‌లోనే ముగుస్తుందని కతు వాలో రజిని మీడియాకు తెలిపారు. సెక్యూ రిటీ టీమ్ ఈప్రాంతానికి వచ్చిన వేదిక, ఇతర ఏర్పాట్లను పరిశీలించి నిర్ణయి స్తుందని తెలిపారు. రాజౌరిలో ఉగ్రదాడులపరంగా రజిని మాట్లాడుతూ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని, భద్రతా పరంగా ఘోరవైఫల్యం ఉందని పేర్కొన్నారు. భారత్‌జోడోయాత్రకు లభి స్తున్న ఆదరణనుచూసి బిజెపి అర్థరహిత విమర్శలు చేస్తోందని, భయం పట్టుకుందని రజిని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా ప్రజలతో పార్టీ మమేకం అయ్యేందుకు వీలుగా నిర్వహిస్తున్న జోడోయాత్రతో విభజనశక్తులకు గుణపాఠం చెప్పాలన్న బలమైన భావన వ్యక్తం అయిందని ఆమె అన్నారు.



## రూ.2.26 కోట్లకు అమ్ముడుపోయిన టూనా చేప..!

**టోక్యో, జనవరి 8:** జపాన్‌లోని టోక్యో నగరంలో బ్లూఫిన్ రకం టూనా చేప రూ.2.26 కోట్లు(2,75,000 డాలర్లు) పలికింది. ఈ చేప 212 కిలోల బరువు తూగింది. నూతన సంవత్సరం సందర్భంగా టోక్యోలోని టయోసు చేపల మార్కెట్‌లో నిర్వహించిన వేలంపాటలో టూనా చేప ఆ ధరకు అమ్ముడుపోయింది. గతేడాది వేలంలో అత్యధిక ధర పలికిన టూనా చేపకన్నా ఈసారి రెట్టింపు ధర పలికింది. ఈ చేపను ఉత్తర అమెరికాలోని ఒమా వద్ద పట్టుకున్నారు. ఒమా వద్ద దొరికే బ్లూఫిన్ టూనాలను బ్లాక్ డైమండ్స్‌గా అభివర్ణిస్తారు. ఈసారి జరిగిన వేలంలో ఈ బ్లూఫిన్ టూనాను సూషీ చైన్ ఆపరేటర్ గ్రూప్ ఒనోడెరా దక్కించుకుంది. ఈ టూనా చేపను తమ రెస్టారెంట్‌లో వండి వడ్డిస్తామని ఒనోడెరా ప్రతినిధి తెలిపారు. ఈ టూనాకు భారీ ధర పలకడం పట్ల టయోసు మార్కెట్ నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కరోనా భయం తొలగిపోవడంతో జపాన్ ప్రజలు రెస్టారెంట్లకు వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారనేందుకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. జపాన్‌లో యేటా నూతన సంవత్సరం సందర్భంగా టూనా చేపలకు మంచి డిమాండ్ ఉంటుంది. ఈసారి అంచనాలకు మించిన ధర ఆ రకం చేపలకు లభిస్తోంది. ఈ రకం చేపల్లో అధిక పోషక విలువలు ఉంటాయని చెబుతారు. అందుకే వీటిని అధిక ధరకు కొనుగోలు చేసి ఖరీదైన రెస్టారెంట్లలో వడ్డిస్తారు.

## ఇండోబంగ్లా ఫ్రెండ్‌షిప్ పైప్‌లైన్‌ప్రాజెక్టుపూర్తి

### ఫిబ్రవరిలో ప్రారంభానికి సన్నాహాలు

**న్యూఢిల్లీ, జనవరి 8:** భారత్ బంగ్లాదేశ్ మైత్రీ ప్రాజెక్టుకింద చేపట్టిన పైపలైన్‌ప్రాజెక్టును వచ్చే ఫిబ్రవరిలోప్రారంభించేందుకు కేంద్రం నిర్ణయించింది. 377.08 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఇండోబంగ్లామైత్రీ పైపులైన్‌ప్రాజెక్టును 2018లో వర్చువల్‌గా మోడీ పనులు ప్రారంభించారు. ఈపైపులైన్ అస్సాం కేంద్రంగా ఉన్న నుమాలిఘర్ రిఫైనరల్‌మార్కెటింగ్ టెర్మినల్ కు అనుసంధానంగా బెంగాల్‌లోని సిలిగురినుంచి బంగ్లాదేశ్‌లోని బంగ్లాదేశ్‌పెట్రోలియం కార్పొరేషన్ పర్బతిపూర్ డిపోకు అనుసంధానం చేసారు. ద్వైపాక్షికప్రాజెక్టుగా ఈ ప్రాజెక్టుకు భారత్ నిధులు అందించింది. గత ఏడాది డిసెంబరు 12వ తేదీనే ఈపైపులైన్‌నిర్మాణం పూర్తి అయింది. ఎన్‌ఆర్‌ఎల్ సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ ఫిబ్రవరినాటికి పైపులైన్‌ప్రారంభించేందుకు సిద్ధంచేసుకోవాలని నిర్ణయించారు. 130 కిలోమీటర్ల పొడవున్న ఈపైపులైన్ 2018సెప్టెంబరులో ప్రధాని మోడీ, బంగ్లాప్రధాని షేక్‌హసీనాలు వర్చువల్‌గా ప్రారంభించారు. అనేక అడ్డంకులను కూడా ఎదు ర్కొంది. రెండుదేశాల పరస్పర సాంకేతిక సహకారంతో పైపులైన్‌పూర్తిచేసారు. రెండు ఆగ్నేయాసియా దేశాలమధ్య కొనసాగుతున్న



మైత్రీబంధానికి నిదర్శనంగా ఈ పైపులైన్ ప్రాజెక్టు నిలిచిందన్నారు. భారత ప్రధాని మోడీ హసీనాను 2017లో కలిసి చర్చలు జరిపారు. పైపులైన్‌గుండా సాలీనా మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న చమురు, సహజవాయువు పంపిణీచేయవచ్చు. ఈప్రాజెక్టు మొత్తం వ్యయం 377.08 కోట్లు. ఎన్‌ఆర్‌ఎల్ పెట్టుబడులు91.84కోట్లుగా ఉంది. మిగిలిన మొత్తం 285.24 కోట్లు బంగ్లాదేశ్ అందిస్తుంది. ఈమొత్తంకూడా భారతప్రభుత్వం గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా అందించింది. అస్సాం అసెంబ్లీ ఎమ్మెల్యేలు పొరుగు నన్ ఉన్న బంగ్లాదేశ్‌ను సందర్శించారు. ఆసమయంలోనే ఎన్‌ఆర్‌ఎల్‌నుంచి ఈ ఏడాదినుంచే గ్యాస్, చమురు దిగుమతిచేసుకుంటున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఎన్‌ఆర్‌ఎల్ బిపిసిలు 2017ఏప్రిల్‌లోనే దీర్ఘకాలిక ఒప్పం దంచేసుకుని హైస్పీడ్ డీజిల్‌ను ఇండియానుంచి బంగ్లాదేశ్‌కు ఎగుమతి చేసేందుకు నిర్ణయించారు. ఆ తర్వాత అక్టోబరులో ప్రభుత్వరంగంలోని ఎన్‌ఆర్‌ఎల్ మరో 15 ఏళ్లకాలానికి బిపిసికి గ్యాస్ ఆయిల్ డీజిల్‌సరఫరాకు ఒప్పందంచేసుకుంది. ఎన్‌ఆర్‌ఎల్‌ఆయిల్ ఇండియా సంస్థలు 69.63 శాతం వాటాతో ఉన్నాయి. అస్సాం ప్రభుత్వం, ఇంజనీర్స్ ఇండియాలకు 26శాతం, 4.37శాతం ఈ పైపులైన్ ప్రాజెక్టుల్లో వాటాలున్నాయి.

## ఒక్క రోజులో కరోనా కేసులు 161, మృతులు జీరో

### దేశంలో మొత్తం బాధితులు 4,46,79,924

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 161 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారినపడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,79,924కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,46,781మంది కోలుకోగా 2423మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,720కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగాఉంది.మహారాష్ట్రలో కరోనాపాజిటివ్ కేసుల సంఖ్య 81,36,791కి చేరగా,79,88,236 మంది వరకు కోలుకున్నారు. 1,48,418మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,28,851కి చేరింది.అందులో 67,55,913మంది కోలుకున్నారు. 71,567 మంది మరణించారు. కర్ణాటకలో కరోనాపాజిటివ్ కేసుల సంఖ్య 40,72,258 చేరింది.అందులో40,31,715మందికోలుకున్నారు.40,308మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,501కి చేరింది. అందులో 35,56.381మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ఇరాన్‌లో మరో ఇద్దరికి మరణశిక్ష అమలు

**దుబాయ్, జనవరి 8:** ఓ నిరసన ప్రదర్శనలో పారామిలిటరీకి చెందిన వాలంటీర్‌ను హత్యగావించారనే అభియోగంతో ఇద్దరు పురుషులకు మరణ శిక్ష అమలు చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. మరణదండనకు గురైనవారిని మహ్మద్ కరామీ, మహ్మద్ హొస్సైనీగా ఇరాన్ న్యాయవిభాగం వెల్లడించింది. గత సెప్టెంబర్‌లో మహ్‌సా అమీనీ అనే యువతి ఇరాన్ పోలీసుల హింసకు ప్రాణాలు కోల్పోయిన ఘటన అనంతరం మొదలైన ఆందోళనలను అణచివేసేందుకు ఇరాన్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. ఆందోళనలు మొదలైన దగ్గరి నుంచి ఇప్పటి వరకూ నలుగురికి మరణ దండన అమలు చేసింది. మరణశిక్షకు గురైన వారి సంఖ్య 16 వరకూ ఉంటుందని ఉద్యమకారులు చెబుతున్నారు. మత రాజ్యంగా వ్యవహరిస్తున్న ఇరాన్ ప్రభుత్వం.. తాము విధించే ఆంక్షల్ని పౌరులెవరూ ధిక్కరించకుండా బెదిరించేందుకే కఠిన శిక్షల్ని అమలు చేస్తున్నట్లుగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

ఆందోళనల్లో పాల్గొన్నవారిపై విచారణలను గుట్టుగా నిర్వహించి కఠిన శిక్షలు అమలు చేయడం పట్ల అంతర్జాతీయంగా ఇరాన్ ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విచారణను ఎదుర్కొంటున్నవారు తమ తరఫున న్యాయవాదుల్ని నియమించుకునేందుకుగానీ, తమపై ప్రభుత్వం ఎలాంటి అభియోగాల్ని మోపుతుందో తెలుసుకునేందుకుగానీ విచారణ ట్రిబ్యునళ్లు అనుమతించడంలేదు. ఇరాన్‌లో అమలవుతున్న న్యాయప్రక్రియ పట్ల ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. నిరసనల్ని



ఉక్కుపాదంతో అణచివేస్తాడన్న పేరున్న జనరల్ అహ్మద్ రెజారడాన్‌ను పోలీస్ విభాగ నూతన అధిపతిగా నియమిస్తూ ఇరాన్ సర్వోన్నత నేత అయతుల్లా అలీ ఖామేనీ శనివారం ఆదేశాలు జారీ చేశారు. మహిళల వస్త్రధారణ, యువకులు జుట్టు పెంచుకోకుండా ఆయన గతంలో ఆంక్షలు అమలు చేశారు. మానవ హక్కుల ఉల్లంఘన అభియోగాలతో ఆయన మీద అమెరికా, యూరప్ దేశాలు ఆంక్షలు విధించాయి.

## 66.85 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా కేసులు

### 67.13 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, జనవరి 8:** ప్రపంచదేశాలను కరోనా మహమ్మారి ఇప్పటికీ హడలెత్తిస్తోంది. రకరకాల కొత్త వేరియంట్లు, ఉపవేరియంట్లతో ప్రపంచదేశాలు మరింత ఆందోళనకు గురవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 66.85 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.13 లక్షలమంది చనిపోయారు. మరో 45,232 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.97 కోట్లకు పైగా నమోదుకాగా మరో 2.21కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.36 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 19.89 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 23.82 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.20 కోట్లమందికికరోనాసోకి 15.82 లక్షలమందిచనిపోయారు. మరో 10,260 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.66 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.60 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియాదేశాల్లో మొత్తం 20.93 కోట్ల మందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.16 లక్షలమంది చనిపోయారు. మరో 16,219 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.32కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తెలుస్తోంది.దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.72 కోట్లమందికికరోనాసోకి 13.43 లక్షలమంది చనిపోయారు. మరో 10330 మందిపరిస్థితి ఆందోళనకరంగాఉంది. రికవరీలు 6.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.71 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లమందికికరోనాసోకి వారిలో 2,58,374 మంది చనిపోయారు. రికవరీలు1.20 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 4,44,405 మంది పరిస్థితి ఆందోళనకరంగా మారింది. 19ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.37 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 23,701 మందిచని పోయారు. రికవరీలు 1.34కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,56,437మంది ఇప్పటీటకీ మృత్యువుతో పోరాటం చేస్తున్నట్లు తెలుస్తోంది.

### చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కలిసి పోటీచేయటం కాదు..

# సిఎం అభ్యర్థి ఎవరో ప్రకటించండి

### ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఎ సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, జనవరి 8, ప్రభాతవార్త :** వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వాన్ని రానివ్వకుండా చేస్తామంటూ 2024 అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ కలిసి పోటీచేయటం కాదని వారికి నిజంగా దమ్ముంటే ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో ప్రకటించాలని ఏపి ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఎ సామినేని ఉదయభాను సవాల్‌చేశారు. ఆదివారం ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చీకటి ఒప్పందాలు చేసుకునేందుకే ఆదివారం కలుసుకున్నారని ఆరోపించారు. జీవో నెం.1 కు వ్యతిరేకంగా కలుస్తున్నామని పైకి చెప్తున్నారని, ఈ జిఓ ప్రజల ప్రాణాలు కాపాడి శాంతి భద్రతల సమస్య రాకుండా చూసేందుకే ప్రభుత్వం ఇచ్చిందన్నారు. దత్తత తండ్రిని దత్తపుత్రుడు కలవటంలో ఆశ్చర్యం లేదని, జనసే కార్యకర్తలకు ఏమి సమాధానం చెప్తారని పవన్‌కళ్యాణ్‌ను ఉదయభాను ప్రశ్నించారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని ఎదుర్కొనే దమ్ములేక టిడిపి, జనసేనలు కలిసి ఎన్నికల్లో పోటీచేస్తామనటం వారి అభద్రతా భావాన్ని స్పష్టం చేస్తుందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 175 అసెంబ్లీ సీట్లకు గాను 175 సీట్లు గెలిసి వైఎస్ఆర్‌సిపి చరిత్ర సృష్టిస్తుందన్నారు.

# రాష్ట్రంలో ఎన్నికల కోలాహలం

### పొత్తు పొద్దు పొడిచినట్టేనని హర్షం
### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనందసాగర్

**అంబాజీపేట, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని, అప్పుడే ఎన్నికల కోలాహలం మొదలై, ఒక చీకటి అధ్యాయం ముగిసిపోయే కాలం ఆసన్నమయ్యిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్ అన్నారు. ఆనందసాగర్ ప్రభాతవార్త తో ఆదివారం చరవాణిలో మాట్లాడుతూ 2014 ఎన్నికలకు ముందు పవన్‌కళ్యాణ్, నారా చంద్రబాబు నాయుడులు సమావేశమై అప్పుడు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించారని, 2024లో జరగబోయే ఎన్నికలకు విజయ సంకేతంగా 2023లో పవన్‌కళ్యాణ్, చంద్రబాబులు సమావేశం కావడంతో ఈ సంక్రాంతికి సరికొత్త క్రాంతిగా అభివర్ణించి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆదివారం జరిగిన చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌ల భేటీతో పొత్తు పొద్దు పొడిచినట్టేనని రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆనందసాగర్ అన్నారు. ఇరుపార్టీల నాయకుల భేటీతో వైసీపీ నాయకుల గుండెల్లో దడ మొదలై పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని ఆనందసాగర్ విమర్శించారు. వారు కలుసుకునేందుకు కూడా మీ అనుమతి తీసుకోవాలా అని వైసీపీ నాయకులను ప్రశ్నించారు. వైసీపీ రక్కసిమూకల పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. టీడీపీ శ్రేణులు, జనసైనికులు రెట్టించిన ఉత్సాహంతో ఉరకలు వేసి వైసీపీని మట్టికరిపించి, జగన్‌రెడ్డి పాలనకు ముగింపు పలికేందుకు సిద్ధంగా ఉన్నారని ఆనందసాగర్ చెప్పారు.



మోకా ఆనందసాగర్



# తిరుపతిలో భక్తుల నిలువుదోపిడీ

### టిడిపి వినూత్న నిరసన

**తిరుపతి, జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుమలకు వచ్చేభక్తులను నిలువుదోపిడీ చేయడం మొదలుపెట్టారని టిడిపి నాయకులు భక్తులతో కలసి వినూత్నంగా నిరసన తెలిపారు.

భక్తులకు అం దిస్తున్న అన్నప్రసాదాలు నాణ్యత లేదని, ఏకంగా సామాన్యభక్తులు బసచేసే గదుల అద్దెను 150 రూపాయలు నుంచి 1,700 రూపాయలకు పెం చడం, 750రూపాయల గదులను1700 ,2,200 రూపాయలు అద్దెలు పెంచడంపై ఆదివారం మధ్యాహ్నం తిరుపతిలోని గోవిందరాజస్వామి సత్రాలవద్ద నిరసన చేపట్టారు. గదుల అద్దెను తగ్గించాలని, భక్తులు తమ మొర స్వామివారికి చెప్పి మొక్కులు తీర్చుకునేందుకు వస్తే జగన్ ప్రభుత్వం అరగుండు కొట్టిస్తోందని విమర్శిం చారు. భక్తులను కూడా వైసిపి ప్రభుత్వం వద లడం లేదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు సుగుణమ్మ, నరసింహయాదవ్, సూరా సుధాకర్‌రెడ్డి, వి.పుష్పావతియాదవ్, ఆర్‌సి మునికృష్ణ, శ్రీధర్‌వర్మ, దంపూరి భాస్కర్, వట్టికుంట చినబాబు, మహేష్‌యాదవ్, రవినాయుడు, ఊకా విజయకుమార్, ఊట్ల సురేంద్ర నాయుడు, బ్యాంకు శాంతమ్మ, పాల్గొన్నారు .

# టిటిడిలో ఐవైఆర్ ట్వీట్ దుమారం!

## గదుల అద్దె పెంపుపై అసహనం

**తిరుమల, జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల సౌకర్యాలు కల్పించడం టిటిడి బాధ్యత అని, సౌకర్యాలు పెంపుతో గదుల అద్దె పెంచడం సమంజసం కాదని మాజీ టిటిడి ఇఒ, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు మండిపడ్డారు. ట్విట్టర్ వేదికగా ఆయన ఆదివారం టిటిడిపై ట్వీట్ చేస్తూ వ్యాపార కోణంలో చూడకుండా భక్తుల సౌకర్యాలను పరిశీలిస్తే సమస్యలు రావన్నారు.

సౌకర్యాలు పెంచితే దానికి నిధులు టిటిడి వద్ద ఉన్నా యని ట్వీట్‌లో పేర్కొన్నారు. ఎన్‌జిజిహెచ్ గదుల అద్దె పెంపుపై కృష్ణారావు ట్వీట్ ఇప్పుడు టిటిడిలో దుమారం రేపేలా మారింది.



# శ్రీవారి సేవలో బ్రహ్మానందం

**తిరుమల, జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** సినీ హాస్యనటుడు బ్రహ్మానందం ఆదివారం ఉదయం శ్రీవేం కటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. ఆలయంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయం వెలుపల బ్రహ్మానందంను చూడటానికి అభిమానులు ఆసక్తిచూపారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం

**హైదరాబాద్ (కెపిహెచ్‌బికాలనీ), జనవరి 8, ప్రభాతవార్త:** జెఎన్‌టీయూ మెట్రోస్టేషన్ కింద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కాలిపోయింది. పోలీసులు స్థానికులు ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. కావేరి ట్రావెల్స్‌కు చెందిన ఏసీ స్లీపర్ బస్సు శనివారం రాత్రి 9 గంటలకు కూకట్‌పల్లి మెట్రో స్టేషన్ నుంచి గోవాకి బయలుదేరింది. 9:30కు జెఎన్‌టీయు మెట్రోస్టేషన్‌కు చేరుకుంది.

ఇంజన్‌లోంచి మంటలు రావడంతో డ్రైవర్ పక్కకు ఆపేశాడు. ప్రయాణికులు దిగిపోయారు. బస్సు ముందుభాగం లోపల కాలిపోయింది.

ప్రమాద సమయంలో బస్సులో 15మంది ఉన్నట్లు తెలుస్తోంది. విద్యుదాఘతం లేక ఏసీలో లోపాలు తలెత్తడం ఘటనకు కారణమని భావిస్తున్నారు. డ్రైవర్ అస్వస్థతకు గురికాగా ఆసుపత్రికి తరలించారు.

# లేని కుళాయిలకు పన్నులా?

## అధికారులు చేసిన తప్పిదాలు, ప్రజలకు తప్పని ఇబ్బందులు, మున్సిపాల్టీలో 350 పైగానే కుళాయిలు లేకుండా పన్నులు

**పిఠాపురం, జనవరి 8 ,ప్రభాతవార్త :** పిఠాపురం మున్సిపాల్టీ తీరే వేరు ఇక్కడ అధికారులు భర్తలు బ్రతికుండగానే భార్యలకు వితంతు ఫించన్లు ఇచ్చేస్తారు. కుళాయి కనెక్షన్ ఉన్న ఇళ్ళకు పన్ను డిమాండ్ నోటీసులు ఇవ్వరు. కుళాయి కనెక్షనే వేయని ఇళ్ళకు వేలకు వేలు బకాయిలున్నట్లుగా నోటీసులు ఇచ్చేస్తారు. వివరాలలోకి వెళితే పిఠాపురం పట్టణంలో డ్రైవర్స్ కోలనిలో నివాసం ఉంటున్న ఒక వృద్ధమహిళకు గత 10 సంవత్సరాలుగా ఆస్తి పన్ను డిమాండ్ నోటీసు వస్తుంది. పెద్దగా చదువుకోని ఆ ముసలావిడ తన ఆస్తి పన్ను బకాయి లేకుండా కట్టుకుంటూ వచ్చింది. అయితే వయస్సు పైబడిన రీత్యా చుట్టుప్రక్క ఇళ్ళకు వెళ్ళి మంచినీరు తెచ్చుకునే ఓపికలేక తన సొంత ఇంటిలోనే కుళాయి వేయించుకుందామనుకుంది. పిఠాపురం మున్సిపాల్టీ కార్యాలయం చుట్టూ పదే పదే కాళ్ళరిగేలా తిరుగుతున్న ఆవిడ కుళాయి కనెక్షన్ పని జరగలేదు సరికదా..ఇక్కడ మున్సిపల్ అధికారులు చెప్పిన సమాధానం విని ఆవిడ ఆశ్చర్యపోయింది. ఇంతకీ మున్సిపాల్టీ వారు చెప్పిన సంగతేమిటంటే 1063008617 ఎస్సెస్‌మెంటు నంబరుతో చింతా మంగ పేరున మీకు కుళాయి కనెక్షన్ గత 8 సంవత్సరాలుగా ఉందని దానికి ఇప్పటికే చాలా బిల్లు బకాయి రికార్డులలో ఉందని చెప్పారు. దాంతో ఖంగుతిన్న ఆ పెద్దావిడా లబోదిబోమంటూ మున్సిపల్ అధికారులను కాళ్ళ వేళ్ళాపడి వేడుకుంటూ అయ్యా నా ఇంటిలో ఎలాంటి కుళాయి లేదు మహాప్రభో అంది. తాగు నీటి అవసరాల నిమిత్తం వేరేచోట నుండి ఈరోజు వరకు నీళ్ళు తెచ్చుకుంటానని చెప్పినా ఫలితం లేదు. సొంత కుళాయి కనెక్షన్ కావాలని మీ వద్దకు వస్తే ఇదివరకే ఈ ఇంటికి కుళాయి మంజూరవ్వడమే కాకుండా రూ.16,905లు బిల్లు బాకాయి ఉందని అవి కట్టమని నన్ను వేధించడం ఎంతవరకూ సబబని అధికారులను నిలదీసింది. దాంతో వారు తమ రికార్డులలో ఉన్న సమాచారాన్ని తాము నమ్ముతామని రూ.16,000లు పైనే ఉన్న బకాయి చెల్లిస్తే గాని మీఇంటికి కుళాయి కనెక్షన్ తిరిగి మంజూరు చేయమని వారు ఖరాకండిగా తేల్చి చెప్పడంతో ఏమీ చేయాలో తెలియని ఆ పెద్దావిడా ఈ విషయాన్ని తనకు తెలిసినవారి ద్వారా ప్రభాతవార్తకు తెలియజేసింది. కుళాయి కనెక్షన్ ఉన్నట్లుగా రికార్డులో తొలగించి మరలా తనకు కొత్తగా కుళాయి కనెక్షన్ ఇవ్వాలని వృద్ధ మహిళ విన్నవించుకున్న గోడు వినపడలేదని బాధిత వృద్ధురాలు వాపోయింది. తనకు సంబంధం లేకుండా ఎలాంటా ధరఖాస్తు చేయకుండానే కుళాయి ఉన్నట్లుగా ఎలా రికార్డులలో చూపిస్తున్నారని ఆమె ఆవేధన వెళ్ళగక్కింది. ఎవరో చేసిన తప్పిదాల వలన మేమెందుకు ఇబ్బందులు పడాలని మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే తరహాలో పిఠాపురం మున్సిపాల్టీ పరిధి 30 వార్డులలోను కుళాయి కనెక్షన్‌లు లేకుండా మంజూరైనట్లుగా రికార్డులలో గత 10 సంవత్సరాలుగా పన్నులు వేస్తుండడం, అవి వేలకు వేలు బకాయిలుగా రికార్డులలో చూపిస్తుండడం ఇక్కడ మున్సిపల్ అధికారులు నిర్లక్షధోరణికి నిలువటద్దమనే చెప్పొచ్చునని, వారు ఏ ఏ వార్డులలో ఎంతమేర పరిశీలన చేస్తున్నారనేది సుస్పష్టంగా ప్రజలందరికీ ఇట్టే అర్థమౌతుంది. గతంలో మున్సిపల్ అధికారులు చేసిన తీవ్రమైన తప్పిదానికి వేసవిని దృష్టిలో ఉంచుకుని వృద్ధాప్యంలో ఉన్న ఈ మహిళ సొంత ఇంటికి కుళాయి కనెక్షన్ పొందడానికి వీలులేదంటూ కనెక్షన్ ఇవ్వను పొమ్మన్న అధికారులపై మున్సిపల్ ఉన్నతాధికారులు, ఆ శాఖా ఆర్.డి ఏమీ చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. అదే విధంగా ఈ కోలనీలో చాలా మంది కుళాయి కనెక్షన్‌లు లేకుండా పన్నులు వస్తున్న మున్సిపల్ అధికారుల భాదితులు గగ్గోలు పెడుతున్నారు. ఈ మున్సిపాల్టీలో ప్రతీ ఇంటికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కుళాయిలు ఉన్న పన్ను రసీదు పొందని వారికి పన్ను వేయాల్సి ఉండగా, కుళాయి కనెక్షన్ లేకుండా పన్నులు వస్తున్న వినియోగదారులకు కుళాయి కనెక్షన్‌లు పొందడానికి అనర్హత కాకుండా ఉండేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుస్తుంది.



PITHAPURAM MUNICIPALITY
KAKINADA DISTRICT
INTEGRATED DEMAND BILL FOR 2022-23
Remittance into the Account of the Commissioner

| | | | |
|---|---|---|---|
| | : I/106300090886 | Date | : 20/04/2022 |
| Assessment No | : 1063008617 | Old Assessment No | : |
| Name | : Chintha Manga | | |
| House No | : 8-2-46/aa | Revenue Ward | : Revenue Ward No 8 |
| Block | : Block No 2 | Locality | : DRIVERS COLONY |
| Water Consumer No | : 1063004324 | Sewerage Consumer No | : |

| Tax Head | Current Year 1st Half | Current Year 2nd Half | Current Year Total | Arrear Amount | Arrear Interest | Total Demand | Adjustments / Paid | Net Amount Payable |
|---|---|---|---|---|---|---|---|---|
| a | b | c | d | e | f | g = d+e+f | h | i = g - h |
| PT* / PT on Land | 201.00 | 201.00 | 402.00 | 1,152.00 | 471.00 | 2,025.00 | 0.00 | 2,025.00 |
| Water Charges | 600.00 | 600.00 | 1,200.00 | 13,680.00 | 0.00 | 14,880.00 | 0.00 | 14,880.00 |
| Sewerage Charges | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| Total | 801.00 | 801.00 | 1,602.00 | 14,832.00 | 471.00 | 16,905.00 | 0.00 | 16,905.00 |

*PT - Property Tax

NET AMOUNT PAYABLE WITH INTEREST

| If paid before | Property Tax / Property Tax (On Land) Amount(Rs.) | Interest(Rs.) | Total(Rs.) | Water Charges(Rs.) | Sewerage Charges(Rs.) | Total Dues(Rs.) |
|---|---|---|---|---|---|---|
| a | b | c | d = b+c | e | f | g = d+e+f |
| 30/04/2022 | 1,554.00 | 471.00 | 2,025.00 | 14,880.00 | 0.00 | 16,905.00 |
| 31/05/2022 | 1,554.00 | 495.00 | 2,049.00 | 14,880.00 | 0.00 | 16,929.00 |
| 30/06/2022 | 1,554.00 | 519.00 | 2,073.00 | 14,880.00 | 0.00 | 16,953.00 |
| 31/07/2022 | 1,554.00 | 547.00 | 2,101.00 | 14,880.00 | 0.00 | 16,981.00 |
| 31/08/2022 | 1,554.00 | 575.00 | 2,129.00 | 14,880.00 | 0.00 | 17,009.00 |
| 30/09/2022 | 1,554.00 | 603.00 | 2,157.00 | 14,880.00 | 0.00 | 17,037.00 |
| 31/10/2022 | 1,554.00 | 631.00 | 2,185.00 | 14,880.00 | 0.00 | 17,065.00 |
| 30/11/2022 | 1,554.00 | 659.00 | 2,213.00 | 14,880.00 | 0.00 | 17,093.00 |
| 31/12/2022 | 1,554.00 | 687.00 | 2,241.00 | 14,880.00 | [illegible] | 17,121.00 |
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | 17,153.00 |

చింతా మంగ ఇంటికి కుళాయి ఉన్నట్లుగా వచ్చిన డిమాండ్ నోటీసు

### కౌన్సిల్ సభ్యుల ఆమోదంతో రద్దు చేస్తాం: పిఠాపురం మున్సిపల్ కమిషనర్ మాగాపు రాం మోహన్

పిఠాపురం మున్సిపాల్టీ పరిధిలో కుళా యిలు లేకుండా పన్ను డిమాండ్ నోటీసులు వస్తున్నాయని, వేలకు వేలు పన్ను బకాయిలు మున్సిపల్ రికార్డులలో చూపిస్తున్నయని గృహా యజమానులు ఇబ్బందులు పడుతున్నారని, లేని కుళాయిలకు పన్నులు ఎందుకు చెల్లించాలంటున్నారని మున్సిపల్ కమిషనర్ మాగాపు రాంమోహన్ ప్రభాతవార్త వివరణ కోరగా దాదాపు 350కి పైగా కుళాయి కనెక్షన్‌లు లేకుండా పన్నులు వస్తున్నాయని, వాటన్నింటిని మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల ఆమోదంతో రద్దు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఎవరైనా కుళాయి కనెక్షన్ లేకుండా పన్ను బకాయిలు ఉన్నట్లుగా చూపిస్తే అలాంటి వారు తన దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే ఈ సమస్యపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి లేని కుళాయిల పన్నులను రద్దుకు కార్యచరణ సిద్ధం చేస్తున్నమని, సాధారణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశ:లో కౌన్సిల్ సభ్యులు నిర్ణయం మేరకు, వారి ఆమోదంతో వాటన్నింటిని రద్దు చేయడం జరుగుతుందన్నారు.

# రాయలసీమ చరిత్ర ఎంతో గొప్పది

### సాధన నవల ఆవిష్కరణలో సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి

**అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో :** రాయలసీమ చరిత్ర ఎంతో గొప్పదని ఎందరో కవులు, కళాకారులు, నాయకులను అందించిన ఘనత ఉందని ప్రముఖ సినీ నటుడు, దర్శకుడు, ఆర్.నారాయణమూర్తి పేర్కొన్నారు. ప్రముఖ కథా నవలారచయిత వైఎస్ఆర్ జీవిత సాఫల్య పురస్కార గ్రహీత డా.శాంతి నారాయణ రచించిన సాధన (గాయపడిన నేల) నవలా ఆవిష్కరణ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి విచ్చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఉప్ప లపాటి వెంకటేష్ అధ్యక్షత వహించగా ఆర్.నారాయణమూర్తితోపాటు ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.శాంతినారాయణ సాహిత్యం నిండా దళిత బహుజనులు కనిపిస్తారని సాధన నవలలో సీమ అస్థిత్వం లభిస్తుందని, సీమ అభివృద్ధి కోసం ఈ ప్రాంత వాసులు కృషి చేయాలని సూచించారు. ప్రధానంగా ఈ నవలలో కరువు సీమ గురించి రాయలసీమ వెనుకబాటు గురించి సాగునీటి సమస్య గురించి రాయలసీమ ప్రజల సంఘర్షణ జీవితాన్ని చిత్రీకరించిన రచయిత శాంతి నారాయణ కృషికి పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ రాగే హరిత, బండి నారాయణ స్వామి, బొజ్జ దశరథ రామిరెడ్డి, అశోక్‌వర్ధన్‌రెడ్డి, రాజారామ్, వేణుగోపాల్‌రెడ్డి, పిత్తిరెడ్డి నాగార్జునరెడ్డి, సీమ కృష్ణలతోపాటు తూముచర్ల రాజా రాం, చిదంబరరెడ్డి, నాగేంద్ర, ఈశ్వర్‌రెడ్డి, రియాజ్, షరీఫ్, సురేష్, తరిమెల అమర్ నాథ్‌రెడ్డి, ఏలూరి ఎంగన్న, జెన్నే ఆనంద్, కృష్ణవేణి, అప్పిరెడ్డి హరి నాథ్‌రెడ్డి, మధురశ్రీ, వెంకటరమణ, జప్పె శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. అంతకు మునుపు మాజీ సైనిక ఉద్యోగుల సంఘం నేతలు క్యాప్టెన్ షేకన్న ఆధ్వర్యంలో ఆర్. నారాయణమూర్తిని కలిసి అభినందించారు.



సాధన నవల ఆవిష్కరణ చేస్తున్న సినీ నటుడు ఆర్.నారాయణ మూర్తి

# శ్రీ మల్లిఖార్జున ఆలయ నూతన ద్వారబంధనం

## అమ్మవారి మహా నివేదనకు 350 రకాల గో ఆధారిత సేద్య ధాన్యం బహూకరణ





గో ఆధారిత సేద్యం 350 రకాల ధాన్యం దాతలతో ఆలయ ఇవో, వైదిక కమిటీ, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది, శివాలయ ద్వార బంధన పూజలు నిర్వహిస్తున్న అర్చకస్వాములతో ఆలయ ఈవో

**ఇంద్రకీలాద్రి, జనవరి 8, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయ పునః నిర్మాణ పనుల్లో భాగంగా వైదిక కమిటీ సూచనల మేరకు ముహూర్తం ప్రకారం ప్రాంగణము నిర్మించుటలో భాగంగా ఆదివారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి గ్రానైట్ ద్వారబంధ ప్రతిష్టాపన చేయడం జరిగింది. కార్యక్రమంలో వైదిక కమిటీ సభ్యులు ఆర్.శ్రీనివాస శాస్త్రి, ఆలయ ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, ఏఈవో'లు ఎన్ రమేష్, బి.వెంకటరెడ్డి, ఏఈ, సిబ్బంది పాల్గొన్నారు.

**అమ్మవారి మహా నివేదనకు 365 రోజులకు 365 రకాల గో ఆధారిత సేద్య ధాన్యం :** ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకమునకు హైదరాబాద్‌కు చెందిన ఎన్నారై (అమెరికా) కె.మౌనిక రెడ్డి, శిరీష రెడ్డి'లు అమ్మవారికి మహా నైవేద్యం నిమిత్తం గుంటూరు జిల్లా అత్తోట గ్రామానికి చెందిన రైతు యర్రు బాపారావు ఎటువంటి రసాయనములు కలుపకుండా గో ఆధారిత ప్రకృతి వ్యవసాయం ద్వారా దేశవాళీ వరి విత్తనములతో పండించిన వైవిధ్యమైన 365 రకాలైన బియ్యపు ధాన్యములు ఇచ్చుటకు సంకల్పించి ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబను కలసి 21 (బలరాం సాల్, హావలిగట్టి, కళావతి బ్లాక్ రైస్, జలక, ఉజల, మణిపాల్, నవారా, రూబాపుల్, సుడిధాన్యం, బైరలోడు, సురమటియ, దేవరాణి, బారాగలి, బడావోష్, ఘని, కామిని భోగ్, సికిబాలి, రమ్య గలి, అలసకీబా, కందసాగర్, లెండముగియ, దాసరబలి, కుసుమ, ఇంద్రాణి) రకముల ధాన్యమును అందచేశారు. 365 రోజుల పాటు రోజుకు ఒక రకం చొప్పున 365 రకముల బియ్యపు ధాన్యమును (ఒక్కో రకం 8 కేజీలు) అమ్మవారి మహా నైవేద్యం నిమిత్తం అందచేశారు. ఈ ధాన్యమును అమ్మవారి మహా నివేదనకు, భక్తులకు ప్రసాదముగాను వినియోగిస్తామని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేసి, ప్రసాదములు అందచేశారు.

# సెనెగల్‌లో రెండు బస్సులు ఢీ

### 38 మంది మృతి, 87 మందికి తీవ్రగాయాలు

**డాకర్ (సెనెగల్), జనవరి 8:** మధ్యసెనెగల్‌లోని కాఫ్రైన్‌నగరంలో రెండు బస్సులు ఢీకొన్న సంఘటనలో కనీసం 38 మంది చనిపోయారు. మరికొందరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘోరప్రమాదంపై దేశ అధ్యక్షుడు మాకీసాల్ మూడురోజులపాటు జాతీయ సంతాపదినాలను ప్రనకటించారు. ఈ బస్సులప్రమాదంలో సుమారు 40 మంది చనిపోయి ఉంటారని భావిస్తున్నామని, మరికొందరు తీవ్ర గాయాలపాలయ్యారని, ఈరోడ్డుప్రమాదం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. పబ్లిక్‌ప్రాసిక్యూటర్ చీక్ డీంగ్‌మాట్లాడుతూ ఈ ప్రమాదం ప్రభుత్వరవాణా బస్సు ప్రయాణీకులను తీసుకునివెళుతున్నదని, టైర్‌పేలిపోవడంతో ఈ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న మరో బస్సును ఢీకొన్నదన్నారు. పశ్చిమాఫ్రికాదేశం సెనెగల్ ఫైర్‌బ్రిగేడ్ కల్నల్ చీక్‌ఫాల్‌మాట్లాడుతూ 38 మంది చనిపోయారని, 87 మందికి తీవ్ర గాయాలయినట్లు వెల్లడించారు. స్థానిక కాలమానం ప్రకారం 3.15 గంటలకు ఈప్రమాదంజరిగింది. దెబ్బతిన్న బస్సులను అక్కడినుంచి తరలించి ట్రాఫిక్‌నుపునరుద్ధరించినట్లు తెలిపారు. సెనెగల్‌లో రోడ్డుప్రమాదాలు సర్వసాధారణం. డ్రైవర్ల క్రమశిక్షణారాహిత్యమే వీటికి ఎక్కువకారణం. మరికొన్ని చోట్ల రోడ్ల మరమ్మతులులేక అధ్వాన్నంగా ఉండటం కూడా వాహనాలను ప్రమాదాలకు గురిచేస్తోంది. ఇటీవలికాలంలోజరిగిన రోడ్డుప్రమాదాల్లో తొలిసారి ఎక్కువమంది చనిపోయారని ప్రభుత్వంప్రకటించింది. 2020 అక్టోబరులో ఒక బస్సు శీతల వాహనం లారీని పశ్చిమ సెనెగల్‌లో ఢీకొనడంతో 16 మంది చనిపోగా 15 మంది గాయపడ్డారు. ఈబస్సులో 60 సీట్ల సామర్థ్యంతో ఉంది. మౌరిటేనియాసరిహద్దుల్లో ఉన్న రోస్సో నగరానికి వెళుతున్న సమయంలో ఈప్రమాదంజరిగింది. ఈట్రక్కు చేపలను డాకర్ నగరానికి రవాణాచేస్తోందని బస్సుఢీకొనడంతో మృతులసంఖ్యపెరిగిందని అప్పట్లో సంచలన వార్తలు వెలువడ్డాయి.





# బాలాకోట్ సెక్టార్‌లో ఇద్దరు ఉగ్రవాదుల కాల్చివేత

**జమ్ము, డిసెంబరు 8:** పాకిస్థాన్ సరిహద్దువెంబడి జమ్ముకాశ్మీర్‌లోని బాలాకోట్ సెక్టార్‌లోభారత్‌లోకి చొరబడేందుకు యత్నిస్తున్న ఇద్దరు మిలిటెంట్లను భారత సైన్యం మట్టుబెట్టింది. బాలాకోట్ సెక్టార్‌లో ఈసంఘటన చోటుచేసుకుంది. దీనితో ఆప్రాంతం మొత్తం ముమ్మరంగా గాలింపుచర్యలుచేపట్టారు. 7.45 గంటలకు రాత్రివేళ భారత ఆర్మీ సరిహద్దు కంచెవద్ద బాలాకోట్‌సెక్టార్‌లో గస్తీ తిరుగుతున్న తరుణంలో అనుమానాస్పద కదలికలు ఉన్నట్లు గుర్తించారు. వెనువెంటనే హెచ్చరించి కాల్పులుజరపడంతో ఇద్దరు ఉగ్రవాదులుమరణించారు. ఈప్రాంతం మొత్తం ఇపుడు గాలింపుచర్యలను ముమ్మరంచేసినట్లు అదికారులు తెలిపారు. రెండు ఎకె అసాల్ట్ రైఫిల్స్, శక్తివంతమైన పేలుడు సామగ్రి, భారీ ఎత్తున ఆయుధసామగ్రిని కూడా ఈప్రాంతంలో వీరినుంచి స్వాధీనంచేసున్నట్లు తెలిపారు. మృతులు ఏప్రాంతానికి చెందినవారన్నది తెలియాల్సి ఉంది. రాజౌరి జిల్లాలోని ధాంగ్రి ప్రనాంతంలో ఉగ్రవాదులు దాడులుచేసి ఏడుగురు పౌరులు, 14 మంది ఇతరులను గాయపరిచిన సంఘటన జరిగిన తర్వాత ఈప్రాంతంలో గస్తీని ముమ్మరంచేసారు. ఇపుడు సమీపంలోనే పూంచ్‌సెక్టార్, బాలాకోట్‌సెక్టార్లలో కదలికలు గుర్తించడంతో అప్రమత్తం అయి ఉగ్రవాదులను మట్టుబెట్టారు.

## లాస్ ఏంజెల్స్ ఈవెంట్‌లో...



మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ సరికొత్త లుక్ అందరినీ సర్‌ప్రైజ్ చేస్తోంది. కాగా ఈనెల 11న కాలిఫోర్నియాలో జరగనున్న గోల్డెన్ గ్లోబ్ అవార్డ్సు వేడుకకు హాజరయ్యేం దుకు చరణ్ రెడీ అయ్యారు. కాగా శనివారం సాయంత్రం కాలిఫోర్నియాలో జరిగిన అంతర్జాతీయ బ్రాండ్ లూయిస్ విట్టన్ ఎక్స్ డబ్ల్యు మ్యాగజైన్ అవార్డు జీన్ కిక్ ఆఫ్ పార్టీకి ఆయన హాజరయ్యారు.. ఆయన పాల్గొన్న కాసేపటికే ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్ అయ్యాయి. ఆయన మాకో మ్యాన్ లుక్ వెనుక హెయిర్ స్టైలిష్ట్ మెగ్ లాహ్నార్ ఆ ఫొటోలను ఇన్‌స్టాలో పోస్ట్‌చేశారు. వీటికి లక్షలాదిగా లైక్‌లు,క్లిక్‌లతో హోరెత్తిస్తున్నారు. కాగా 'వండర్ వుమన్' నటి సమంతా విస్ వ్యాఖ్యా నిస్తూ అతను బాగున్నాడు. అతని కోసం వేళ్ల పడ్డాయి. (ఫొటోను తరచి చూస్తూ) అని పేర్కొన్నారు. దీంతో నెటిజన్లు ముఖ్యంగా చెర్రీ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. కెరీర్ పరంగా చూస్తే రామ్‌చరణ్ త్వరలో హైదరాబాద్‌కు రాగానే శంకర్ షణ్ముగం దర్శకత్వంలో తన తదుపరి చిత్రం ఆర్‌సి 15 (వర్కింగ్ టైటిల్) షూటింగ్‌ను పున:ప్రారంభించనున్నారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మిస్తున్న ఈచిత్రం పొలిటికల్ థ్రిల్లర్‌లో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది.. సునీల్ కీలకపాత్రలో నటిస్తున్నారు.

## నటనలో మరో కొత్త కోణం

నాతోనే క్యాట్ అండ్ మౌస్ గేమ్ అడతారా? అని సీరియస్‌గా అంటున్నారు. నందమూరి కళ్యాణ్‌రామ్.. అసలు ఆయనతో ఇంతకీ క్యాట్ అండ్ మౌస్ గేమ్ ఆడింది ఎవరు? అని అనుకుంటే అది మరో ఇద్దరు నందమూరి కళ్యాణ్‌రామ్‌లు ..అయ్యో. ఇదేంటి కళ్యాణ్‌రామ్‌తో ఆయనే మరో ఇద్దరు వ్యక్తులుగా మారి గేమ్ ఆడుతున్నారని తెగ ఆలోచిస్తున్నారా? ఇదొక పజిల్‌లాగా అన్పిస్తుందా? అయితే ఈ పజిల్‌కు సొల్యూషన్ దొరకాలంటే మాత్రం అమిగ్రోస్ సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్.. వైవిధ్యమైన సినిమాలు, పాత్రలు చేయటానికి ఆసక్తి చూపించే హీరోస్‌లో ముందుండే స్టార్ నందమూరి కళ్యాణ్‌రామ్.. ఆయన చేస్తున్న సినిమాలే అందుకు ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు.. గత ఏడాది బింబిసార వంటి డిఫరెంట్ బ్లాక్‌బస్టర్ అందుకున్న కళ్యాణ్‌రామ్ ఇపుడు అమిగోస్ అంటూ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అమిగోస్ టైటిల్ ఆసక్తికరంగా మారింది. కళ్యాణ్‌రామ్ మరోసారి రాజేంద్రరెడ్డి అనే



డెబ్యూడైరెక్టర్‌తో కలిసి చేసిన చిత్రమిది.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈచిత్రం ఫిబ్రవరి 10న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. మరోవైపు సినిమా ప్రమోషనల్ యాక్టివిటీస్ ఆడియెన్స్‌ను ఎట్రాక్ట్ చేస్తున్నాయి. అందులోభాగంగా ఆదివారం అమిగోస్ టీజర్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఈ టీజర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు నెక్ట్స్ లెవల్ కు చేరాయి.. ఇప్పటి వరకు చేసిన పాత్రలకు భిన్నంగా అమిగోస్ చిత్రంలో కళ్యాణ్‌రామ్ త్రిపాత్రాభినయం చేశారు. ఎంటర్‌ప్రెన్యూరర్‌గా, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా, కిల్లర్‌గా ఓ కళ్యాణ్ రామ్ పాత్రను మరో కళ్యాణ్‌రామ్ చంపాలనుకోవటం దానిచుట్టూ జరిగే ఆసక్తికరమైన కథ. మూడు పాత్రలు ఒక చోట కలుసుకోవటం. అసలు ఒకేలా ఉన్న ఆముగ్గురు ఎవరు? అన్న దమ్ములా? స్నేహితులా? అసలు ఒకరినొకరు ఎందుకు చంపుకోవాలనుకుంటున్నారు? ఇలాంటి ఎగ్జయిటింగ్ ప్రశ్నలెన్నో టీజర్ చూస్తుంటే మనసులో క్రియేట్ అయ్యాయి.. ఈ ఎగ్జయిట్ మెంట్‌ను పెంచేలా మేకర్స్ త్వరలోనే ట్రైలర్‌ను విడుదల చేస్తున్నారు. అయితే సమాధానం దొరకాలంటే మాత్రం ఫిబ్రవరి 10 వరకు ఆగాల్సిందే. కళ్యాణ్‌రామ్ సరసన ఆషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది. జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు.

## కళ్యాణం కమనీయం..సెన్సార్ కంప్లీట్

యువ హీరో సంతోష్ శోభన్ నటిస్తున్న కొత్త సినిమా కళ్యాణం కమనీయం... ఈ సినిమాలో కోలీవుడ్ తార ప్రియ భవానీ శంకర్ నాయికగా నటిస్తోంది. ఈచిత్రాన్ని యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తోంది. పెళ్లి నేపథ్యంలో సాగే ఆహ్లాదకరమైన కథతో నూతన దర్శకుడు అనిల్‌కుమార్ ఆళ్ల రూపొందిస్తున్నారు. ఈసినిమా సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది.. తాజాగా ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుని క్లీన్



యు సర్టిఫికెట్ అందుకుంది.. సకుటుంబంగా చూసే ఆహ్లాకర చిత్రమని సెన్సార్ సభ్యులు అభినందనలు తెలిపారు. ఇప్పటికే మోషన్ పోస్టర్, ఓ మనసా,, హో ఎగిరే లిరికల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. కంటెంట్ ఓరియెంటెడ్ మూవీ కావటం, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకట్టుకునే కాన్సెప్ట్‌తో రూపొందటంతో ఈ సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది.

# విశాఖలో సెటిల్ అవ్వాలనేది నా చిరకాల కోరిక




విశాఖలో సెటిల్ అవ్వాలనేది తన చిరకాల కోరిక అని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. విశాఖకు ఎపుడు వచ్చినా నేనొక ఉద్వేగానికి లోనవుతానని, ఇక్కడ స్థలం కొనుక్కొని ఇల్లు ఏర్పాటుచేసుకోవాలని , హాలిడే హోంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఇక్కడే సెటిల్ అవ్వాలని అన్పిస్తోందన్నారు. అపుడు నేనుకూడ విశాఖ వారసుడిని అవుతానంటూ ఆయన పేర్కొన్నారు. మెగాస్టార్ చిరంజీవి, మాస్‌మహారాజా రవితేజ కలిసి బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కిన మాస్ ఎంటర్‌టైనర్ 'వాల్తేరు వీరయ్య'.. ఈ మెగా సినిమాలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. కేథరిన్ థ్రెస్సా మరో కథానాయకిగా నటిస్తోంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈభారీ చిత్రాన్ని నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్‌కు ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించారు. ఈచిత్రం సంక్రాంతి కానుకగా ఈనెల 13న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ఆదివారం రాత్రి విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మెగాస్టార్ చిరంజీవి మాట్లాడారు. బాబీ స్టోరీ చెప్పగానే వాల్తేరు వీరయ్య అనగానే ఏదో కొత్త అనుభూతి ఉంటుందని భావించానని అన్నారు. కథ బాగుందని అపుడే అన్నానని అన్నారు. ప్రజలను మనం అలరించాలని

**దర్శకుడు బాబీకి నేను అభిమానినయ్యా 'వాల్తేరు వీరయ్య' ప్రీరిలీజ్ వేడుకలో మెగాస్టార్ చిరంజీవి**

అన్నారు. ఈసినిమా చేస్తున్నంతసేపు బాబీపై ప్రేమ పెరిగిందన్నారు. వాల్తేరు వీరయ్య ప్రతి ఒక్కరినీ అందరినీ అలరించే సినిమా అన్నారు. బాబీలో నలుగురు కన్పించారని, ఒకరు కథకుడు, రెండోవ్యక్తి రచయిత, మూడవ వ్యక్తి స్క్రీన్‌ప్లే రైటర్, నాలుగో వ్యక్తే డైరెక్టర్ అన్నారు. ఆ తర్వాతే అభిమానిగా చూస్తానన్నారు. నిత్యం ఏదో కొత్తదనం చూపించాలనే తపన అతనిలో కనపడుతుందన్నారు. ఈ కథలో చాలా అంశాలున్నాయని అన్నారు. పక్కా కమర్షియల్ సినిమాయే అన్నిఅంశాలుంటాయన్నారు. ఎక్కడా ఊపిరిసలపనివ్వదని అన్నారు. ఈసినిమా చూశాక 'ఇదిరా సినిమా అంటే ..' అనేలా ఉంటుందన్నారు. బాబీ అందించిన నిఖార్సైన కమర్షియల్ సినిమా అందరినీ అలరిస్తుందన్నారు. ఎవరైతే వర్క్‌ను ప్రేమిస్తారో,, ఎవరైతే కష్టాన్ని నమ్ముకుంటాడో అలాంటి వ్యక్తి నా అభిమాని అని, అతనికి నేను అభిమానిని అవుతానని అలా నేను బాబీకి నేను అభిమానిని అయ్యాను అని అన్నారు. ఈచిత్రం రిలీజ్ అయ్యాక బాబీ స్టార్ డైరెక్టర్ అవటం ఎంతో దూరం లేదని అన్నారు. మైత్రీ మూవీస్ గురించి చెప్పాలంటే ఇన్నిశతాబ్దాల చలన చిత్ర రంగ పరిశ్రమలో ఒక నిర్మాణ సంస్థ రెండు భారీ చిత్రాలను రిలీజ్ చేయటం గొప్ప విషయం అన్నా రు.. వారు బాగుండాలని తద్వారా ఇండస్ట్రీ బాగుంటుందన్నారు. వీరి రెండు సినిమాలు వీరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్యరెండు సినిమాలు మంచి హిట్ అవుతాయని అన్నారు. రవితేజ నా సోదరుడు అన్నారు. తనకంటూ ఇమేజ్‌ను ఏర్పరచుకున్న హీరో అన్నారు. మా ఇద్దరి మధ్య చాలా ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్లు ఉంటాయన్నారు. శ్రుతిహాసన్ స్వల్ప అనారోగ్యంతో రాలేకపోతున్నట్టు చెప్పిందని అన్నారు. శ్రుతి ప్రొఫెషనిజానికి హేట్సాఫ్ అన్నారు. కేథరిన్ థ్రెస్సా కూడ చాలా కీలకమైన పాత్ర చేసిందన్నారు. అ ఊర్వశీ రౌతేలా పార్టీ సాంగ్‌ను చాలా బాగా చేసిందన్నారు. దేవిశ్రీ ప్రసాద్ ఇవాళ ఆలిండియా స్థాయిలోమంచి సంగీత దర్శకుడిగా తెలుగువారు గర్వించే వ్యక్తిగా ఉండటం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు బాబీ కొల్లి, నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్, రైటర్ కోనా వెంకట్,మోహన్, కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ తదితరులు మాట్లాడారు.

## సూపర్‌స్టార్ లుక్ వైరల్

టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు.. త్వరలో త్రివిక్రమ్, రాజమౌళి తో కలిసి తదుపరి చిత్రాలు చేయబోతన్నారు.. కాగా తాజాగా ఆయన లుక్‌పై పలు కామెంట్లు వచ్చిపడుతున్నాయి. అభిమానులు ఇప్పటికే మహేష్‌ని చాక్లెట్ బోయ్, లవర్‌బోయ్ గా ఆరాధిస్తారనే సంగతి



తెలిసిందే.. ఏజ్ పెరుగుతున్నా ఇంకా కుర్రాడిగానే ఆయన్ని భావిస్తారు అభిమానులు.. లేటెస్ట్ గ్రూప్ ఫొటో ఒకటి బయటకు వచ్చింది. అందులో మహేష్ చాలా డిఫరెంట్‌గా కన్పిస్తున్నారనే కామెంట్లు వస్తున్నాయి..




## ..'వీరమల్లు' తాజా షెడ్యూల్

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ హరిహర వీరమల్లు సినిమాపై ఫ్యాన్స్‌లో రోజురోజుకీ భారీ అంచనాలు పెరిగిపోతున్నాయి. మేకింగ్‌లో ఎంత ఆలస్యమైనా పక్కా ప్రణాళికతో మేకర్స్ నిర్ణయించారు. ఈ మేరకు పాన్‌ఇండియా రేంజ్‌లో ఉండేలా దర్శకుడు తీర్చిదిద్దుతున్నారు. ఈసినిమా 16వ శతాబ్దానికి సంబంధించిన ఒక చారిత్రాత్మక అంశం నేపథ్యంలో తెరపైకి రాబోతోంది..మొఘల్ సామ్రాజ్యానికి సంబంధించిన ఎన్నో రకాల అంశాలు ఇందులో హైలెట్‌గా ఉంటాయని తెలిసిది.



అంతేకాకుండా పవన్‌కల్యాణ్ వీర యోధుడిగా వెండితెరపై కన్పించనున్నారు. ఇప్పటికే 50శాతం చిత్రీకరణ పూర్తిచేసుకుంది. ప్రముఖ బాలీవుడ్ నటుడు బాబీడియోల్ కీలక పాత్రలో నటిస్తున్నారు. కాగా హైదరాబాద్‌లో వేసిన ప్రత్యేక సెట్‌లో పవన్‌కల్యాణ్ బాబీకి సంబంధించిన కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరణ జరపటానికి సిద్ధమైనట్టు తెలుస్తోంది.. దాదాపు రెండు వారాలపాటు కొనసాగే షూటింగ్‌లో పవన్‌కల్యాణ్ పది రోజులపాటు బిజీ కానున్నారని సమాచారం. అలాగే ఈచిత్రంలో గ్లామరస్ భామ నోరా ఫతేహి కూడ ఒక ముఖ్యపాత్రలో కన్పించబోతోంది.. ఆమె మొగల్ సామ్రాజానికి సంబంధించిన ఒక ప్రిన్సెస్ పాత్రలో సర్‌ప్రైజ్ చేయనుంది.. త్వరలో ప్రారంభం కానున్న షెడ్యూల్‌లో ఆమె జాయిన్ అవ్వనున్నారు. కాగా పవన్‌కల్యాణ్‌కు అనుకూలం గా ఉండే డేట్స్ చిత్రీకరణకు దర్శకుడువర్క్‌చేస్తున్నారు. ఈ ఏడాది దసరాకు ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## రెట్టించిన ఉత్సాహంతో రెడీ!



సౌత్ స్టార్ భామ సమంత రూత్ ప్రభు.. త్వరలో కంబ్యాక్‌కు రెడీ అవుతోందనే తాజా సమాచారం.. అంతేకాదు ఆమె చేసిన ఒక వ్యాఖ్య ఆసక్తిగొలిపింది.. గత ఏడాది మైయో సైటిస్ (ఆరోగ్య సమస్య) నిర్ధారణ అయిన తర్వా సమంత ఆల్‌మోస్ట్ సోషల్‌మీడియాకు ఒకింత దూరమైంది. సినిమా షూటింగ్‌లకు గ్యాప్ ఇచ్చింది. ఇటీవలే చికిత్స తీసుకున్న కోలుకుని రెట్టించిన ఉత్సాహంతో సెట్స్‌పైకి వెళ్లేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని తెలుస్తోంది. అంతేకాదు మొన్న ముంబై ఎయిర్‌పోర్ట్‌లో స్టైలిష్‌గా ప్రత్యక్షమై తన కంబ్యాక్ ఘనంగా ఉంటుందని చెప్పింది.. చాలా రోజుల తర్వాత మళ్లీ సమంత ఇన్‌స్టాగ్రామ్‌లో చేసిన తాజా పోస్ట్ హాట్ టాపిక్‌గా మారిం ది.. ఇందులో శకుంతల (శాకుంతలం) మాదిరిగా ఒక అందమైన భంగిమలో కన్పించింది.. అంతేకాదు ఒక కథనాన్ని కూడ పోస్ట్‌చేశారామె.. ఈనెల మూడో వారం నుంచి విజయ్ దేవరకొండతో కలిసి ఖుషి చిత్రీకరణ కోసం ప్రిపరేషన్‌లో ఉన్న సామ్ ఇంతలోనే వరుస ఫొటో షూట్లతో సోషల్ మీడియాలో దుమారం రేపనుందని తెలిసింది. కాగా సమంత తాజా చిత్రం శాకుంతలం ట్రైలర్ ఈనెల 9న మధ్యాహ్నం 12 గంటలకు విడుదల కానుంది.. ఈ చిత్రం ట్రైలర్ కోసం అమె అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే.

# బ్లాక్‌బస్టర్ చేసిన ప్రేక్షకులకు బిగ్ థాంక్స్

మాస్ మహారాజా రవితేజ, డైరెక్టర్ త్రినాధరావునక్కిన మాస్ యాక్షన్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ 'ధమాకా'.. రవితేజ సరసన టాలీవుడ్ ఫేవరేట్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్‌గా నటించింది. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ గ్రాండ్‌గా నిర్మించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అండ్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై రూపొందించిన ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత. డిసెం

**-'ధమాకా' మాసివ్ ఫెస్టివల్‌లో యూనిట్**

బర్ 23న ఈచిత్రం విడుదలై సూపర్ హిట్ బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. ఈనేపథ్యంలో ధమాకా 101 సిఆర్ మాసివ్ సెలబ్రేషన్స్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ వేడుకలో మేకర్స్, మీడియా ప్రతినిధుల చేతులమీదుగా యూనిట్‌కు మెమోంటోలను ప్రదానం చేశారు.. రవితేజ మాట్లాడుతూ, చాలా ఆనందంగా ఉందని, దర్శకుడు త్రినాధరావు, రచయిత ప్రసన్నకు అభినందనలు అని అన్నారు. శ్రీలీలకు కంగ్రాట్స్ తెలిపారు ఇలాంటి కంగ్రాట్స్ ఇంక వింటూనే ఉండాలన్నారు. భీమ్స్ సంగీతం ఇరగ దీసేలా ఉందన్నారు. మేకర్స్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎక్కడా రాజీపడకుండా నిర్మించారని అన్నారు. మీడియాతో మెమోంటోలు ఇప్పించటం చాలా బాగుందన్నారు. దర్శకుడు



త్రినాధరావు మాట్లాడుతూ, ఈచిత్రం కథకు ఓంకారం చుట్టిన ప్రసన్నకు థాంక్స్ అన్నారు. ఆయన పక్కనే ఉన్న మరో రచయిత సాయికృష్ణకు కృతజ్ఞతలు అని అన్నారు. నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, వివేక్‌గారికి కృతజ్ఞతలు అన్నారు. పీపుల్స్ మీడియా స్టాఫ్‌కి కృతజ్ఞతలు అన్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, ధామాకా చిత్రాన్ని బ్లాక్‌బస్టర్ చేసిన ఆడియెన్స్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత వివేక్ మాట్లాడుతూ, ఈచిత్రం ఇంత పెద్ద విజయం సాధించినందుకు ఆనందంగా ఉందన్నారు. ప్రసన్న, బీమ్స్ సిసిరిలియో, ప్రవీణ్ పూడి, నాగేంద్ర, ప్రవీణ్, కాసర్ల శ్యామ్ తదితరులు మాట్లాడారు.

# భారత్ సిరీస్‌తోనే ఫామ్‌లోకి వచ్చా!

## మా ఓటమిని శాసించిన సూర్యకుమార్

### శ్రీలంక కెప్టెన్ దసున్ షనక

**రాజ్‌కోట్:** టి20 మూడో మ్యాచ్‌లో సూర్యకుమార్ అసాధారణ ఇన్నింగ్స్‌కు తల వంచాల్సి వచ్చిందని శ్రీలంక కెప్టెన్ దసున్ షనక అన్నాడు. శ్రీలంక మూడో మ్యాచ్‌లో 91 పరుగులతో చిత్తయింది. ఈమ్యాచ్ తర్వాత ఓటమిపై స్పందించిన షనక సూర్య ఒక్కడే తమ విజయావకాశాలను దెబ్బతీసా



దన్నాడు. ఈమ్యాచ్‌లో ఓడినా టీమ్‌గా ఎనోన్న సానుకూల అంశాలు లాభించాయ న్నాడు. భారత్‌కు రాకముందు ఫామ్‌లో లేనని, సిరీస్‌ప్రారంభమైన తర్వాతనే ఫామ్‌లోకి వచ్చానన్నాడు. తన వ్యక్తిగత ప్రదర్శన తనకు ఎంతో సంతోషంగా ఉం దన్నాడు. ఈసిరీస్‌లో మా ఆటగాళ్లుకూడా అద్భుతమైన పోరాటం చూపించారు. చాలా సానుకూల అంవాలున్నాయి. నాకు వేలికి గాయం ఉండటంతోనే ఈసిరీస్‌లో ఎక్కువ బౌలింగ్‌చేయలేదు.

వన్డేల్లో బౌలింగ్‌తోరాణిస్తా. ఈ సిరీస్‌లోభారత్ అద్భుతంగా ఆడింది. సూర్య ఆకాశమే హద్దుగా చెలరేగాడు. మైదానంలో మా క్రికెటర్లనుప్రశాంతంగా ఉంచాలనుకు న్నానని, పరిస్థితులకు తగ్గట్లు ఆడటం ఎలాగో నేర్చుకోవాలనుకున్నా అని షనక వెల్లడించాడు.




# నా ఆటవెనుక ఎంతోకష్టం ఉంది..

## సూర్యకుమార్ వెల్లడి

**రాజ్‌కోట్:** శ్రీలంకతోజరిగినమూడో వన్డేలో భారత్ జట్టును గెలిపించిన సూర్యకుమార్ తన కష్టానికి ఫలితం వచ్చిందని చెప్పాడు. ఈమ్యాచ్‌లో సూర్యకుమార్ ఇన్నింగ్స్ హైలైట్‌గా నిలిచింది. 200కిపైగా స్ట్రైక్‌రేటుతో లంకబౌలర్లపై విరుచుకుపడిన ఆతడు ఎడాపెడా బౌండరీలు బాదేశాడు. కేవలం 51 బంతుల్లోనే 112పరుగులతో అజేయంగానిలిచాడు. తొమ్మిదిఫోర్లు, ఏడు సిక్సులున్నాయి. ఆతడికే ప్లేయర్‌ఆఫ్‌దిమ్యాచ్ వరించింది. ఈక్రమంలో సూర్య మాట్లాడుతూ తన ఆటవెనుక చాలా కష్టం దాగుందని చెప్పాడు. మ్యాచ్‌కోసం ప్రిపేర్ అయ్యే సమయంలో మాపై ఒత్తిడి తెచ్చుకోడంకూడా ముఖ్యం. ప్రాక్టీస్‌లో ఆపనిచేస్తే మ్యాచ్ ఆడటంకొంచెం సువవవుతుంది. ఆటలో చాలా హార్డ్‌వర్క్ ఉంటుంది. క్వాలిటీ ప్రాక్టీస్ సెషన్స్‌కూడా ముఖ్యం. నీ ఆటేంటో అర్థంచేసుకుని దానికి తగ్గట్లే ప్రిపేర్‌కావాలని సూర్యకుమార్‌యాదవ్ వివరించాడు. బ్యాటర్‌కు వెనుకవైపు ఉండే బౌండరీలు 50నుంచి 60 మీటర్లుమాత్రమే ఉంటాయని వాటిని తాను టార్గెట్‌చేసానని సూర్య చెప్పాడు. తన ఆటవిషయంలో హెడ్‌కోచ్‌రాహుల్‌ద్రావిడ్ పెద్దగా జోక్యంచేసుకోడని చెప్పినసూర్యకుమార్ రాహుల్‌భాయ్ నా ఆటను నన్ను ఎంజాయ్‌చేయడానికి వదిలేస్తాడు. నీ ఆటతీరును నువ్వు బాగా ఎంజాయ్‌చెయ్యి.నువ్వు ఎలా ఫీలవుతున్నావో దాన్ని ఎక్స్‌ప్రెస్‌చెయ్యి అంతే ఇంకేం ఆలోచించవద్దు అని రాహుల్‌చెప్పాడని ఎస్కేవై అన్నాడు.

# పేరుప్రతిష్టలు కోరుకోవడం ఒక జబ్బు

## ఇర్ఫాన్ జయంతిరోజున కోహ్లీ పోస్ట్ వైరల్



**న్యూఢిల్లీ:** శ్రీలంకతో వన్డేసిరీస్‌ప్రారంబానికి ముందు టీమిండియా స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ సస్పెన్స్ ఇన్‌స్టాస్టోరీపోస్టు చేసాడు. దివంగత బాలివుడ్‌నటుడు ఇర్ఫాన్‌ఖాన్‌సూక్తిని విరాట్ ఇన్‌స్టాలోపోస్టుచేయడం చర్చలకు తావిచ్చింది. పేరుప్రఖ్యాతులు కావాలనుకోవడం ఓజబ్బు. ఏదో ఒకరోజు ఈజబ్బునుంచి ఈకోరికనుంచి బయటపడేందుకు నేను కోరుకుంటానని, పేరుప్రఖ్యాతులు పెద్ద సమస్యకానేకాదని, జీవితాన్ని అనుభవించడం, సాధారణంగా గడపడం సరిపోతుందని గతంలో ఇర్ఫాన్‌ఖాన్ పేర్కొన్న సూక్తిని కోహ్లీ ఇన్‌స్టాస్టోరీగాపోస్టుచేసాడు. జనవరి 7న ఇర్ఫాన్‌జయంతి. దేశంలోని ప్రతిభకలిగిన నటుల్లో ఒకడిగా గుర్తింపుపొందిన ఇర్ఫాన్ 2020 ఏప్రిల్‌లోకన్ను మూసాడు.

సుదీర్ఘకాలం కేన్సర్‌తోపోరాటంలో ఆయన చివరకు కన్నుమూసాడు. విరాట్‌సతీమణి అనుష్కశర్మకూడా అదే రోజురాత్రి అదేపోస్టుచేసింది. ఇర్ఫాన్ మాట్లాడిన ఫేమస్ క్లిప్‌ను కూడా జతచేసింది. శ్రీలంక సిరీస్‌కు దూరంగా ఉన్న కోహ్లీ జనవరి 10నుంచి ప్రారంభం అవుతున్న వన్డేసిరీస్‌కోసం సన్నద్ధం అవుతున్నాడు.

గువాహతి వేదికగా తొలివన్డే జరుగుతుండగా కోహ్లీ ఆదివారమేముంబైనుంచి బయలుదేరి అక్కడికిచేరాడు. ఈ ఏడాది వన్డే వరల్డ్‌కప్‌జరిగేక్రమంలో బిసిసిఐ మొత్తం ఫోకస్ వన్డేక్రికెట్‌పైనే ఉంచింది. బంగ్లాదేశ్‌పై సెంచరీచేసిన కోహ్లీ వన్డేల్లో మూడున్నరేళ్లసెంచరీల కరువును తీర్చుకున్నాడు.

# సెంచరీ చేసిన చేతులు ముద్దాడిన చాహల్



**రాజ్‌కోట్:** శ్రీలంకతో జరిగినమూడో టి20లో సూర్యకుమార్ యాదవ్ అద్భుత శతకంతో భారత్‌ను ఒంటిచేత్తో గెలిపించాడు. సూర్య ఆటతీరునుప్రత్యక్షంగా చూసిన రాజ్‌కోట్‌వాసులు పులకించిపోయారు. మిస్టర్ 360 ఆటకు మొత్తం ఫిదా అయ్యారు. సూర్య ఆటను సమీపంనుంచి చూసిన భారత స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ అయితే తనను తాను మైమరిచిపోయాడు. మ్యాచ్‌అనంతరం ఎవరూ ఊహించని విదంగాసెంచరీ బాదిన చేతులు ఇవేనా అన్నట్లు ఎస్కేవై చేతులు తనచేతుల్లోకి తీసుకుని కళ్లకు అద్దుకుని చాహల్ తర్వాత ముద్దాడాడు. ఇపుడు ఈ విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. మ్యాచ్‌తర్వాత డ్రెస్సింగ్‌రూమ్‌కు చేరిన సూర్య రిలాక్స్ అవుతుండగా అప్పటికే అక్కడ సోఫాలో ఉన్న చాహల్ సూర్యకు తానే బ్యాటింగ్‌శిక్షణ ఇచ్చానన్నట్లు సైగచేసాడు. వెంటనే స్పందించిన సూర్య ఈయనే నాబ్యాటింగ్‌కోచ్ అని చాహల్‌ను విడియోతీస్తున్న వ్యక్తికి పరిచయంచేసాడు. సూర్య నాటౌట్ శతకానికి ఫిదా అయిన కోహ్లీ ఫైర్‌సింబల్‌తో సూర్యను ట్యాగ్‌చేసి ఇన్‌స్టాపోస్టుచేస్తే థ్యాంక్స్ చెప్పిన సూర్య తర్వాత కేక్‌కట్‌చేసి అభిమానులను అలరించాడు. టి20ల్లో సత్తాచాటిన సూర్య శ్రీలంకతో వన్డేసిరీస్‌లోనూ బరిలోకి దిగనున్నాడు. కివీస్‌తో వన్డేసిరీస్‌లోను ఆడినా సూర్య ఆశించినట్లు రానించలేదు. ఈ ఏడాది వన్డేవరల్డ్‌కప్ క్రమంలో సూర్యవన్డేల్లోనూ రాణిస్తే భారతజట్టు బ్యాటింగ్ మరింత బలపడుతుందని అంచనా. సూర్యను టెస్టుల్లోకూడా ఆడించాలని గౌతమ్‌గంభీర్‌లాంటిమాజీలు డిమాండ్‌చేస్తున్నారు.

# డబ్ల్యుటిసి ఫైనల్‌లో శ్రీలంకనుంచే భారత్‌కు ముప్పు!



**సిడ్నీ:** దక్షిణాఫ్రికాతో సిడ్నీవేదికగాజరిగిన మూడోటెస్టుడ్రా గాముగిసింది. దీనితోమూడుమ్యాచ్‌లసిరీస్‌ను 2:0తో ఆస్ట్రేలియా సొంతంచేసుకంది.వరల్డ్ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్త్‌ను ఆస్ట్రేలియా దాదాపుగా ఖరారుచేసుకుంది. డబ్ల్యుటిసి పాయింట్లపట్టికలో ఆస్ట్రేలియా 75.56శాతంతో తమ అగ్రస్థానాన్ని మరింత సుస్థిరంచేసుకుంది.

అలాగే రెండోస్థానంకోసం పోటీపడుతున్న దక్షిణాఫ్రికా ఇపుడు 48.72 శాతంతో నాలుగోస్థానానికి పడిపోయింది. మూడోస్థానంలో శ్రీలంక 55.33శాతంతో ఉంది. బంగ్లాదేశ్‌పై సిరీస్‌విజయంతో టీమిండియా 99 పాయింట్లతో 58.93శాతంతో రెండోస్థానంలోకొనసాగుతోంది. మరోవైపుఐదోస్థానంలో 46.97 శాతంతో ఇంగ్లండ్ ఉంది. ఆసీస్‌చేతిలో 0:2 తేడాతోదక్షిణాఫ్రికా ఓడిపోవడంతో వరల్డ్‌టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌కు భారత్‌చేరడం సులువు అయింది. కానీ మూడోస్థానంలోఉన్నశ్రీలంకనుంచి టీమిండియాకు ముప్పు ఉంది. స్వదేశంలో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాను 4:1తో భారత్‌ఓడిస్తే ఎలాంటి సంబంధంలేకుండా రోహిత్‌సేన 61.92 పాయింట్లతో ఫైనల్‌కు చేరుతుంది. అలాగే శ్రీలంక ఈ ఏడాది మార్చిలో న్యూజిలాండ్‌పర్యటనకువెళ్లనుంది పర్యటనలోభాగంగారెండు మ్యాచ్‌ల టెస్టుసిరీస్ ఆడుతుంది. ఒకవేళ సిరీస్‌ను లంక క్లీన్‌స్వీప్‌చేస్తే శ్రీలంక ఖాతాలో 61.11 పర్సంటేజి పాయింట్లకు చేరుతుంది.

# ఆరేడునెలలు పంత్‌కు బిసిసిఐ పూర్తి జీతం

## పెద్దమనసు చాటుకున్న నియంత్రణ మండలి

**న్యూఢిల్లీ:** రోడ్డుప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీమిండియా స్టార్ వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్‌పంత్‌కు బిసిసిఐ మరోసారి పూర్తి అండగా నిలిచింది. ఇప్పటికే పంత్‌ఆరోగ్యాన్ని ప్రతి నిత్యం పర్యవేక్షిస్తున్న బిసిసిఐ మరో కీలకనిర్ణయం తీసుకుంది. రాబోయే ఆరేడునెలలు గాయంతో



పంత్‌క్రికెట్‌కు దూరం అయినా ఆతడి మొత్తం జీతాన్ని చెల్లించాలనినిర్ణయించింది. ప్రస్తుతం బిసిసిఐ సెంట్రల్‌కాంట్రాక్టు ఏ కేటగిరీలో ఉన్నాడు. అంటేప్రతి ఏటా 5కోట్లరూపాయలు జీతంరూపంలో పంత్‌కు అందుతుంది. ఇపుడు పంత్‌కొన్ని నెలలపాటుక్రికెట్‌కు దూరమైనా ఆతడికిపూర్తిజీతం అందుతుంది. అలాగే పంత్‌కు ఊపిఎల్‌లో ఢిల్లీ కేపిటల్స్ కాంట్రాక్టుకూడా ఉంది. ఇందుకుగాను రూ.16 కోట్ల వేతనం అందుతుంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పంత్ ఈ ఏడాద ఐపిఎల్‌కు దూరం అయినట్లే. ఈక్రమంలో ఐపిఎల్ 2023 ఆడకపోయినా మొత్తంచెల్లిం చాలని బిసిసిఐ ఆదేశాలు జారీచేసిందని వినికిడి. సెంట్రల్‌కాంట్రాక్టుపొందిన ఆటగాళ్లకు బీమాఉంటుంది. గాయపడితే బోర్డు మొత్తం చెల్లిస్తుంది. ఐపిఎల్‌లోకూడా ఇదేవిధానం అమలులోఉంది. ఐపిఎల్‌లోఫ్రాంచైజీకాకుండా బీమా సంస్థలు ఆటగాడికి మొత్తంచెల్లిస్తాయి. ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో పంత్ చికిత్సపొందుతున్నాడు. ఆతడికిమోకాలి సర్జరీ విజయవంతం అయింది.

# వాణిజ్యం

# ఐసిఐసిఐ మ్యూచువల్ ఫండ్స్‌లో టాప్ టెన్ ఇవే

**ముంబై, జనవరి 8:** రోజురోజుకు మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టేవారి సంఖ్య పెరుగు




తోంది. గత మూడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం చాలా మంది రాబడిని ఇస్తున్నాయి. ఐసిఐసిఐ కమోడిటీ మ్యూచువల్ ఫండ్ పథకం గత మూడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సగటున 40.48శాతం రాబడిని ఇస్తోంది. ఈ పథకం 3 సంవత్సరాలలో రూ.లక్ష పెట్టుబడిని రూ.3.30 లక్షలకు పెంచింది. ఐసిఐసిఐ టెక్నాలజీ మ్యూచువల్ ఫండ్ స్కీమ్ గత 3 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సగటున 32.44 శాతం రాబడిని ఇస్తోంది. ఈపథకం 3 సంవత్సరాలలో రూ.లక్ష పెట్టుబడిని రూ.2.61 లక్షలకు పెంచింది. అదేవిధంగా ఐసిఐసిఐ స్మాల్‌క్యాప్ మ్యూచువల్ ఫండ్ పథకం గత 3 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సగటున 29.09శాతం రాబడిని ఇస్తోంది. ఈ పథకం 3 సంవత్సరాలలో రూ.లక్ష పెట్టుబడిని రూ.2.36 లక్షలకు పెంచింది. ఐసిఐసిఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మ్యూచువల్ ఫండ్ స్కీమ్ గత 3 సంవత్స రాలుగా ప్రతి సంవత్సరం సగటున 26.21 శాతం రాబడిని ఇస్తోంది. ఈపథకం 3 సంవత్సరాలలో రూ.లక్ష పెట్టుబడిని రూ.2.17 లక్షలకు పెంచింది. ఐసిఐసిఐ ఇండియా ఆపర్చునిటీస్ మ్యూచువల్ ఫండ్ స్కీమ్ గత 3 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సగటున 25.63శాతం రాబడిని ఇస్తోంది. ఈ పథకం 3 సంవత్సరాలలో రూ.లక్ష పెట్టు బడిని రూ.2.14 లక్షలకు పెంచింది. ఐసిఐసిఐ వాల్యూ డిస్కవరి మ్యూచు వల్ ఫండ్ పథకం గత 3 సంవత్స రాలుగా ప్రతి సంవత్సరం సగటున 25.37 శాతం రాబడిని ఇస్తోంది. ఈ పథకం 3సంవత్స రాలలో రూ.లక్ష పెట్టు బడిని రూ.2.12 లక్షలకు పెంచింది. ఐసిఐసిఐ థీమాటిక్ అడ్వాంటేజ్ ఫండ్ మ్యూచు వల్ ఫండ్ పథకం గత 3 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సగటున 24.23శాతం రాబడిని ఇస్తోంది. ఈ పథకం 3 సంవత్సరాలలో రూ.లక్ష పెట్టు బడిని రూ.2.05 లక్షలకు పెంచింది. ఐసిఐసిఐ ఫార్మా హెల్త్‌కేర్ అండ్ డయాగ్నోస్టిక్స్ మ్యూచు వల్ ఫండ్ 3 పథకం గత మూడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సగటున 23.64 శాతం రాబడిని అందిస్తోంది. ఈ పథ కం 3 సంవత్సరాలలో రూ.లక్ష పెట్టుబడిని రూ.2.02 లక్షలకు పెంచింది. ఐసిఐసిఐ ఎంఎన్‌సి మ్యూచువల్ ఫండ్ పథకం గత మూడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సగటున 23.27శాతం రాబడిని ఇస్తోంది. ఈ పథకం సంవత్సరాలలో రూ.లక్ష పెట్టుబడిని రూ. 2.00 లక్షలకు పెంచింది. అదేవిధంగా ఐసిఐసిఐ డివిడెండ్ దిగుబడి ఈక్విటీ మ్యూచు వల్ ఫండ్ పథకం గత 3 సంవత్సరాలుగా ప్రతి సంవత్స రం సగటున 23.04శాతం రాబడిని ఇస్తోంది. ఈ పథకం 3 సంవత్సరాలలో రూ.లక్ష పెట్టుబడిని 1.98 లక్షల రూపాయలకు పెంచింది.

# ఐపిఓకు ముందే పెరుగుతున్న స్టాక్

**ముంబై, జనవరి 8:** టాటా టెక్నాలజీస్ స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ కాక ముందే భారీగా పెరుగుతోంది. అన్‌లిస్టెడ్ మార్కెట్లో టాటా టెక్నాలజీస్ స్టాక్ గత 3 వారాల్లో 30శాతం పెరిగింది. టాటా టెక్నాలజీస్ ఐపిఒకి టాటా మోటార్స్ ఆమోదం తెలిపినప్పటి నుంచి అన్‌లిస్టెడ్ మార్కెట్లో టాటా టెక్నాలజీస్ స్టాక్ పెరుగుతూనే ఉంది. ఈ షేరు ప్రస్తుతం అన్‌లిస్టెడ్ మార్కెట్లో దాదాపు రూ.7,300 ట్రేడ్ అవుతోంది. ఈ స్టాక్ అంతకుముందు రూ.5,500గా ఉంది. ఇటీవల కంపెనీ ప్రతి షేరుకు బదులుగా ఒక బోనస్ షేరును ఇవ్వాలని నిర్ణయించింది. దీని కోసం జనవరి 16, 2023 రికార్డ్ తేదీగా నిర్ణయించారు. అలాగే షేర్ స్ప్లిట్ చేయనున్నారు. ఒక షేర్‌ను 5 షేర్లుగా విభజించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. టాటా టెక్నాలజీస్‌లో పెట్టుబడుల ఉపసంహరణను కంపెనీ పరిశీలిస్తున్నట్లు టాటా మోటార్స్ స్టాక్ ఎక్స్ఛేంజీకి తెలియచేసింది. టాటా టెక్నాలజీస్ టాటా మోటార్స్ అనుబంధ సంస్థ. ఉత్పత్తి ఇంజినీరింగ్, డిజిటల్ సేవలతో అనుసంధానించిన టాటా టెక్నాలజీ ఐపిఒను తీసుకురావ డానికి అవసరమైన ప్రారంభ చర్యలను ప్రారంభించింది. టాటా మోటార్స్ ప్లాన్ విజయవంతమైతే, 2004లో టిసిఎస్ ఐపిఒ తర్వాత టాటా గ్రూప్ తీసుకొచ్చిన మొదటి ఐపిఒ ఇదే అవుతుంది. సుమారు 18 సంవత్సరాల క్రితం దేశంలోని అతిపెద్ద ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఐపిఒ వచ్చింది. అప్పట్లో రతన్ టాటా గ్రూప్ చైర్మన్‌గా ఉండేవారు. అయితే 2017లో ఎన్ చంద్రశేఖరన్ టాటా సన్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టాటా గ్రూప్ కంపెనీకి ఇదే తొలి ఐపిఒ అవుతుంది.




# భారత్‌లో ప్రతి పావు గంటకో లగ్జరీ కారు అమ్మకం

**న్యూఢిల్లీ, జనవరి 8:** అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలు, పొరుగున ఉన్న చైనా ఆర్థికంగా కష్టాలను చూస్తుంటే, భారతీయులు ప్రతి పావు గంటకో ఖరీదైన కారును, అంటే గంటకు నాలుగు కార్ల చొప్పున 2022లో కొనుగోలు చేశారు. దేశ ఆర్థిక రంగ కార్యకలాపాలు కరోనా లాక్‌డౌన్‌ల దశ నుంచి పూర్తిస్థాయిలో సాధారణంగా మారిపోవడంతో, వాహన అమ్మకాలు కరోనా ముందు నాటి గరిష్టస్థాయికి చేరుకున్నాయి. 2022లో మన దేశంలో సుమారు 38వేల లగ్జరీ కార్లు అమ్ముడుపోయాయి. అంటే రోజుకు 104 కార్ల చొప్పున కంపెనీలు విక్రయించాయి. 2021లో ఉన్న గణాంకాలతో పోలిస్తే 50శాతం ఎక్కువ. కానీ 2018లో నమోదైన లగ్జరీ కార్ల అమ్మకాల రికార్డు 40వేల మార్క్ ఇంకా అధిగమించలేదు. రూ.10లక్షల కు పైన ఖరీదైన కార్లు గతేడాది 37.9లక్షల యూనిట్లు అమ్ముడయ్యాయి. 2021తో పోలిస్తే 23 శాతం ఎక్కువ. రూ.కోటి అంతకు మించిన ధరతో కూడినవి లగ్జరీ కార్ల కిందకు వస్తాయి. లగ్జరీ కార్ల విక్రయాల్లో మెర్సెడెజ్ బెంజ్, బిఎండబ్ల్యూ, ఆడి మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. మెర్సెడెజ్ బెంజ్ వద్ద ప్రస్తుతం 6వేల కార్లకు బుకింగ్‌లు



ఉన్నాయి. వీటికి నాలుగు నుంచి తొమ్మిది నెలల వెయిటింగ్ ఉంది. వృత్తి నిపుణులు, అధిక వేతనాల్లోని యువ వర్గం కార్ల కొనుగోలుకు ప్రాధాన్యమిస్తున్నారు.

# ఆ పరిశ్రమలో ఉద్యోగులకు భారీ డిమాండ్



**ముంబై, జనవరి 8:** గడచిన యేడాది కాలంలో కార్మికులు, గ్రే కాలర్ ఉద్యోగాలు నాలుగు రెట్లు పెరిగాయి. డిజిటైజేషన్, ఆటోమేషన్, మారుతున్న పని విధానాలు తదితర అంశాలు ఇందుకు కారణం. క్వెస్ కార్ప్ అనుబంధ సంస్థ బిలియన్ కెరియన్స్ ప్లాట్‌ఫామ్‌లో నమోదైన పోస్టింగ్స్‌కు సంబంధించిన డేటాలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. 2021లో బ్లూ, గ్రే కాలర్ పరిశ్రమలో ఖాళీలు 26.26 లక్షలుగా ఉండగా, 2022లో 1.05 కోట్లకు పెరిగాయి. డేటా ప్రకారం కంపెనీ ఉత్పాదకతను, సమర్థతను పెంచుకునేందుకు నైపుణ్యాలున్న వారిని పెద్ద ఎత్తున తీసుకోవడంపై దృష్టిపెడుతున్నాయి. టెక్నాలజీ ద్వారా హైరింగ్ ప్రక్రియలను రిక్రూటర్లు గణనీయంగా మెరుగుపర్చుకుంటారని, ఉద్యోగులను అటే పెట్టుకోవడంపైనా దృష్టిపెట్టనున్నారని బిలియన్ కెరియర్స్ సీనియర్ విపి అజయ్ కుమార్ సింగ్ తెలిపారు.

# బోనస్ షేర్లను ప్రకటించిన 'రెహతాన్'

**ముంబై, జనవరి 8:** రెహతాన్ ఇన్వెస్టర్లకు ఉచితంగా బోనస్ షేర్లను అందిస్తోంది. దీని ద్వారా తన పెట్టుబడిదారులకు కనక వర్షం కురిపిస్తోంది. ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ తన ఇన్వెస్టర్లకు ఒకేసారి రెండు ప్రయోజనాలను అందిస్తోంది. అవేంటంటే, తన పెట్టుబడిదారులకు కంపెనీ బోనస్ షేర్లను అందించడంతో పాటు స్టాక్ స్ప్లిట్ కూడా చేయనున్నట్లు ప్రకటించింది రెహతాన్ టిఎంటి. కంపెనీ ప్రస్తుతం టిఎంటి బార్లు, రౌండ్ బార్లను తయారు చేసే వ్యాపారంలో ఉంది. 2022 సెప్టెంబరులో మార్కెట్లోకి వచ్చిన రెహతాన్ టిఎంటి ఎస్ఎంఇ ఐపిఒ భారీ లాభాలు పొందింది. అప్పట్లో ఒక్కో షేరుకు కంపెనీ రూ.70కి షేర్లను ఐపిఒ సమయంలో ఇష్యూ చేసింది. కానీ ఈ రోజు ఈ స్టాక్ రూ.440 వద్ద కొనసాగుతోంది. అంటే స్టాక్ ఈ కాలంలో ఇన్వెస్టర్లకు 528.57 శాతం రాబడిని అందించింది. ఐపిఒ సమయంలో షేర్లు పొందిన ఇన్వెస్టర్లు కేవలం నెలల కాలంలోనే మంచి రాబడిని పొందుతున్నారు. అలా లక్ష రూపాయలు ఇన్వెస్ట్ చేసిన వారికి మార్కెట్ విలువ ప్రకారం రూ.6.83 లక్షల రాబడి లభించింది. రెహతాన్ టిఎంటి కంపెనీ బోర్డు ఒక్కో ఈక్విటీ షేరును 10 షేర్లుగా విభజించాలని నిర్ణయించింది. దీని కోసం బోర్డు తన ఆమోదాన్ని తెలిపింది. ప్రస్తుతం ఒక్కో స్టాక్ ఫేస్ వాల్యూ రూ.10గా ఉంది. షేర్ల స్ప్లిట్ తర్వాత ఫేస్ వాల్యూ ఒక్కో షేరుకు తగ్గనుంది. మార్కెట్లో షేర్ల లిక్విడిటీని పెంచేందుకు కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా మరింత సరసమైన ధరకు షేర్లు అందుబాటులో ఉంటాయని, అది ఇన్వెస్టర్లకు గుడ్‌న్యూస్ అని



చెప్పుకోవాలి. రికార్డు తేదీ వరకు కంపెనీ ఈక్విటీ షేర్‌హోల్డర్లు కలిగి ఉన్న ప్రతి 4 షేర్లకు 11బోనస్ షేర్లను జారీచేయడానికి బోర్డు ఆమోదం తెలిపింది. రికార్డు తేదీని కంపెనీ త్వరలోనే ప్రకటించనుంది. కంపెనీ రెండు ప్రకటనల తర్వాత ఇన్వెస్టర్లలో కొత్త జోష్ మొదలైంది. 2023 ఫిబ్రవరిలో కంపెనీ వెల్లడించనున్న ఫలితాల కోసం వేచి ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. అప్పటి వరకు షేరుకు రూ.400 బలమైన మద్దతు స్థాయిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14